సాహితీ
గత వారం రోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 178 పేజీలు: 10+4 వెల: 6.50

సైన్యం బలోపేతానికే అగ్నిపథ్: ప్రధాని మోడీ 5లో

గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు 6లో



శుక్రవారం లడఖ్‌లో కార్గిల్ అమరవీరుల యుద్ధస్మారకం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# ఆ కుట్రలు తిప్పికొడతాం

## కార్గిల్ నుంచి పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక

## విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు నివాళులు

**లడఖ్, జులై 26:** గత చరిత్ర నుంచి పాకిస్థాన్ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ప్రధాన మంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని అణచివేసి శత్రువులకు ధీటైన బదులిస్తామని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలను పణంగాపెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కార్గిల్ 25వ విజయదివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లడఖ్‌వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించిన అమరజవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉగ్రవాదాన్ని సమూలంగా >>2

# 'స్థానిక' ఎన్నికలకు సర్కార్ సిద్ధం

## నిర్దిష్ట గడువులోగా రిజర్వేషన్లపై నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జులై26:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి ఉన్న ఆటంకాలు ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భారత ఎన్నికల సంఘం(ఇసిఐ) నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఇసి) నూతన ఓటర్ల జాబితా రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. అందుకు ఎంత సమయం పడుతుందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలకు ఇసిఐ జాబితా పంపిందని, మనతో పాటు మరో ఆరురాష్ట్రాలకు మరోవారంలో జాబితాలు పంపిస్తుందని అధికారులు సమాధానం >>2



శుక్రవారం అర్ధరాత్రి తర్వాత (భారత కాలమాన ప్రకారం) ప్యారిస్‌లో అట్టహాసంగా జరిగిన ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవ దృశ్యాలు

# అట్టహాసంగా ఒలింపిక్స్ ఆరంభం

## ప్యారిస్ వీధుల్లో ఒలింపిక్ క్రీడాభిమానుల సంబురాలు

PARIS 2024

**ప్యారిస్,జులై 26:** ప్రపంచవ్యాప్తంగా వచ్చిన దేశాల క్రీడాకారుల పతాక మార్చ్‌తో ఒలింపిక్స్ క్రీడలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఇతర క్రీడాభిమానులు, క్రీడాప్రముఖులతో ప్యారిస్‌లోని ఒలింపిక్స్ స్టేడియం నిండిపోయింది. ముందుగా ప్రపంచ దేశాలను చుట్టివచ్చిన ఒలింపిక్‌క్రీడాజ్యోతితో వేదికవద్ద ఉన్న ఒలింపిక్స్ టార్చ్‌ను వెలిగించారు. అనంతరం ఆయా దేశాలక్రీడాకారుల >>2



ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ

అఖిలపక్ష భేటీ తర్వాతే నూతన చట్టం 7లో

# యేడాదిలోగా 60వేల ఉద్యోగాలు

## జాబ్ కేలండర్‌తో గడువులోపు భర్తీ

## ఒకటవ తేదీనే వేతనాలు: ఫైర్ సర్వీస్‌మెన్ పాసింగవుట్ పెరేడ్‌లో సిఎం రేవంత్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది తిరుగకముందే దాదాపు 60వేల ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలకు నియామకపత్రాలను అందజేశామని, మరో 90 రోజుల్లో డిఎస్సీ నోటిఫికేషన్‌తో 11వేల ఉద్యోగాలతో సహా గ్రూప్ 1,2,3లతో మొత్తం 30వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తెలంగాణ ఫైర్ సర్వీసెస్‌లో శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరుతున్న ఫైర్‌మెన్, డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

వట్టినాగులపల్లిలోని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు పరేడ్ నిర్వహించి ముఖ్యమంత్రికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న 483మంది ఫైర్ సర్వీస్ మెన్‌లు, 155మంది డ్రైవర్ అపరేటర్లకు నియామకపత్రాలను అందజేయడంతో పాటు శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంశాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్‌తో ప్రతి సంవత్సరం నిర్దిష్టమైన గడువు లోపల ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగ యువతలో విశ్వాసాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, పోరాటంలో నిరుద్యోగ సమస్య అత్యంత కీలకమని, కానీ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల పాటు నాటి ప్రభుత్వంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూశారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 60వేల పైచీలుకు ఉద్యోగ నియామకాలు చేపట్టి యువతపై తమకు ఉన్న చిత్తశుద్ధిని చాటుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నెలవచ్చే జీతభత్యాల కోసం కాకుండా, రాష్ట్రంలో ఎక్కడ ప్రమాదం సంభవించినా ప్రాణాలకు తెగించి విధులు >>2



శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, భట్టి

# ఎల్ఆర్ఎస్ అమలుకు జిల్లాలవారీ బృందాలు

## రెవెన్యూ మంత్రి పొంగులేటితో కలిసి డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,జులై26:** లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) అమలుకోసం కొత్తజిల్లాలవారీగాబృందాలు ఏర్పాటు చేయాలని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌పై సచివాలయంలో శుక్రవారంనాడు రెవన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్ విధి విధానాల కసరత్తుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని వీలైనంత వేగంగా పరిష్కరించాలని నిర్దేశించారు.

జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్ తీసుకోవాలని సూచించారు.



అబద్ధాలు చెప్పి ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేశారు

లక్షా 47వేల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తేనే కాళేశ్వరం పూర్తి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# కమీషన్ల కోసమే కాళేశ్వరం!

**హైదరాబాద్, జూలై 26,ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడి హట్టివద్ద కట్టకుండా కేవలం కమీషన్‌ల కోసం బిఆర్ఎస్ పెద్దలు కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టునుకట్టారని, ఎల్లంపల్లినుంచి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ చేస్తామని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జలసౌధాలో విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును మొత్తం పూర్తి చేయాలంటే లక్షా 47వేల రూపాయలు అవుతుందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే 94వేల కోట్లు ఖర్చుచేసి 93 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చారని ఆయన అన్నారు.

30వేల కోట్ల నుంచి ప్రాజెక్టు వ్యయం 80వేల కోట్లకు పెంచి బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయింది. కాళేశ్వరం పంపులన్ని నడిపితే పదివేల కోట్ల కరెంటు బిల్లులు రాబోతుందని కాగ్ చెప్పిందని ఆయన అన్నారు. అత్యధిక వడ్డీలకు రుణాలు తీసుకోవడంతో కాళేశ్వరం లోన్లు 15వేల కోట్లు వడ్డీలకు పోతుందని అన్నారు. >>2

# నీతి ఆయోగ్ భేటీ నేడే

## బిజెపియేతర సిఎంలు డుమ్మా

**న్యూఢిల్లీ,జులై 26:** స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఉన్న మోడీ సర్కారు మూడోసారి పాలనచేపట్టిన తర్వాత మొదటిసారిగా జరగనున్న నీతి ఆయోగ్ పాలకవర్గ సమావేశానికి బిజెపియేతర ముఖ్యమంత్రులు డుమ్మా కొడుతున్నారు. ఎక్కువగా ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో ఉన్న రాష్ట్రాల సిఎంలే గైర్హాజరు అవుతున్నారు. ఒక్క బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రమే ఈ సమావేశంలో పాల్గొంటామని రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని చెపుతున్నారు. ఇప్పటికే ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఇక కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కర్ణాటక సిఎం సిద్దరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు,తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు కూడా తాము నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకావడంలేదని ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాలపట్ల పక్షపాతం చూపించారని >>2





# నీట్ (యుజి) రివైజ్డ్ ఫలితాలు

## 17 మందికే ఫస్ట్ ర్యాంక్

## 100 లోపు 4 ర్యాంకులు సాధించిన ఎపి విద్యార్థులు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్)- యూజీ-2024 రివైజ్డ్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శుక్రవారం ప్రకటించింది. ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను 17 మంది సొంతం చేసుకున్నారు. 17 మంది విద్యార్థిని, విద్యార్థులు 99.9992714 పర్సంటైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. నీట్-2024 పేపర్ లీకేజీ అయిందనే ఆరోపణల నేపథ్యంలో సుప్రీంకోర్టులో సుదీర్ఘంగా విచారణ జరిగిన తరువాత .. సుప్రీంకోర్టు తుది తీర్పు నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) రివైజ్డ్ ఫలితాలను శక్రవారం ప్రకటించింది. గత జూన్ 4న ప్రకటించిన ఫలితాల్లో 67 మందికి ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించగా.. రివైజ్డ్ ఫలితాల్లో కేవలం 17 మందికి మాత్రమే ఆలిడియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రివైజ్డ్ ఫలితాలను ఎన్‌టీఎ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

99.99 పర్సంటైల్‌సాధించి 100లోపు ర్యాంకులు సాధించిన వారిలో నలుగురు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన విద్యార్థులున్నారు. వారిలో కస్తూరి సందీప్ చౌదరి, గట్టు భానుతేజ సాయి, పోరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి, వడ్లపూడి ముకేష్ చౌదరి 99.99 పర్సంటైల్ సాధించారు. >>2

# బడ్జెట్‌పై కెసిఆర్‌కు ఆ మాటలు తగవు

## -మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జులై 26,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై చీల్చి చెండాడుతామని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పడం హాస్యాస్పదమని మీ నిర్వాకంచూసే ప్రజలు మిమ్మల్ని చెండాడి మాకు అధికారం ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యంగ్యోక్తితో విమర్శలు చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని, వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడాన్ని జీర్ణించుకోలేక కెసిఆర్ విమర్శిస్తున్నారని జూపల్లి ఆగ్రహం వ్యక్తంచేశారు. నా కంటే చిన్న వయసు వారైన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఎదుట నేను కూర్చోవాలా అనే దుగ్ధతోనే కెసిఆర్ సభకు రావడంలేదని ఫైర్ అయ్యారు. విలువలను కాలరాస్తూ ఇప్పటికీ బుద్ధి తెచ్చుకోకుండా ఇంకా పొడుస్తా, నరుకుతా అనే అనే మాటలు సరికావన్నారు ఏ అసెంబ్లీకి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయ్యావో అదే అసెంబ్లీకి రాకపోవడం తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కాదా మీకు అంత గర్వమా? మీది పొగరుబోతు తనం కాదా? అని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని చులకన భావంతో చూడటం సరికాదన్నారు. గడచిన పదేళ్ల >>2



శుక్రవారం మేడిగడ్డ బ్యారేజివద్ద గోదావరి వరద ఉధృతిని పరిశీలిస్తున్న కెటిఆర్, బిఆర్ఎస్ నేతల బృందం

**కాళేశ్వరం, జులై 26, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండంలలోని కాళేశకవరంలో శుక్రవారం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

# 18 లక్షల ఎకరాలకు మేడిగడ్డ నీరు ఇవ్వొచ్చు

## మీరు ఇవ్వకపోతే ఆగస్టు 2 తర్వాత మేమే వచ్చి మోటార్లు స్టార్ట్ చేస్తాం

## రాజకీయ కక్షతోనే కెసిఆర్‌పై నిందలు: కెటిఆర్

కన్నెపెల్లి లక్ష్మీ పంపుహౌజ్ సందర్శన కన్నెపల్లిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందంతో కెటిఆర్ సందర్శించారు. ఇంజనీర్లనీ మోటర్ పంపుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీపంప్‌హౌజ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మాట్లాడుతూ.. రాజకీయా కక్షసాధింపుతోనే కాంగ్రెస్ పార్టీ కెసిఆర్‌ను బద్నాం చేస్తుందన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేయాలని కెసిఆర్ కంకణం కట్టు >>2



శుక్రవారం సుల్తాన్‌పూర్‌లో జిల్లా కోర్టుకు హాజరవుతున్న కాంగ్రెస్ నేత రాహుల్

# 60వేల ఉద్యోగాలు

>> నిర్వహించే ఫైర్‌మెన్ ఉద్యోగాల్లో సామాజిక బాధ్యతగా చేరుతున్న వారిని ముఖ్యమంత్రి అభినందించారు. విపత్తులు, ప్రమాదాల సమయంలో ప్రజలకు అపన్నహస్తం అందించేది అగ్నిమాపక శాఖ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పుడు వేతనాలు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని, నేటి ప్రజా ప్రభుత్వంలో ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగ విరమణ చేసిన మాజీ ఉద్యోగులకు సైతం ప్రతినెల మొదటి తేదీన పెన్షన్ అందించే విధంగా చూస్తున్నామన్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పరిశ్రమలు, ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక శాఖ ముఖ్యపాత్ర పోషిస్తుందని, ప్రజల ప్రాణాలను రక్షించడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రాణాలకు తెగించి ఫైర్ సర్వీస్ మెన్‌లు విధులు నిర్వహిస్తుంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో నియామకాలు చేపట్టి యువతకు మేలు చేస్తున్నట్లు తెలిపారు.




శుక్రవారం న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# 'స్థానిక' ఎన్నికలకు సర్కార్ సిద్ధం

>> ఇవ్వారు. జాబితా రాగానే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని సిఎం ఆదేశించారు. కొత్త ఓటర్ల జాబితాను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వారంలోపే ఆయా స్థానిక సంస్థలకు తగినట్లు ఓటర్ల జాబితాలు రూపొందించాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఓటరు జాబితా పూర్తయిన వెంటనే రిజర్వేషన్లకు సంబంధించి బిసి కమిషన్ సైతం నిర్దిష్ట గడువు లోగా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని సిఎం ఆదేశించారు. బీసీ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, వేముల శ్రీనివాసులు, సంగీత సత్యనారాయణ, అజిత్‌రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఒలింపిక్స్ ఆరంభం

>> బృందాలు ఒకదాని వెంట ఒకటిరావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 16 రోజులపాటు జరిగే ఈక్రీడలను తిలకించేందుకు కూడా భారీ సంఖ్యలోనే క్రీడాభిమానులు వచ్చారు. మొత్తం 10,500 మందికిపైగాక్రీడాకారులు రాగా మిలియన్లకొద్దీ అభిమానులుక్రీడలను వీక్షించేందుకు ముందునుంచే ప్యారిస్‌కు చేరుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్ వివాదాలమధ్య భద్రత కొరవడుతుందని భావించారు. అందుకువిరుద్ధంగానే ఫ్రెంచ్ ఎలైట్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది మొత్తం ఆపరేషన్సును తమ అదుపులోకి తీసుకుని భద్రతను పర్యవేక్షిస్తున్నారు. మొత్తంగా 3.20 లక్షలమందికిపైగా టిక్కెట్లు తీసుకున్నారు. సీనీనది తీరంలో ఈఫిల్ టవర్‌వద్దనే వాలీబాల్‌ను ప్రారంభించనున్నారు. ఈసారి ఒలింపిక్స్‌లో రెఫ్యూజీ టీమ్‌కూడా పాల్గొంది. ఒలింపిక్‌క్రీడల్లో మూడోసారి రెఫ్యూజీటీమ్ వస్తుంది. రియో డిజనీరోలో జరిగిన ఒలింపిక్స్ గేమ్స్‌లో మొదటిసారి పాల్గొన్న రెఫ్యూజీ టీమ్ మళ్లీమూడోసారి ఈక్రీడల్లో పాల్గొంటున్నది. ఒక ఫ్లాగ్‌మార్చ్‌లో యధావిధిగా గ్రీస్ దేశమే ముందువరుసలో ఉంది. టీమ్‌గ్రీస్ క్రీడాకారులు ఒక పడవపై కొనసాగుతూ పెరేడ్‌లోపాల్గొన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్, ఐఓసి అంతర్జాతీయ అధ్యక్షుడు థామస్ బాచ్ తదితరప్రముఖులు పాల్గొన్నారు. మొత్తంగా 100 మందికిపైగా అంతర్జాతీయ ప్రముఖులు ఈ ప్రారంభవేడుకల్లో పాల్గొన్నారు. మొదటిసారిగా ఒలింపిక్ స్టేడియం కాకుండా బయట ఆరంభ వేడుకలు నిర్వహిస్తున్నారు. మూడు లక్షలమంది వీక్షించేందుకు వీలుంది. సీనేనది తీరంలో ఈ సారి క్రీడలుప్రారంభంఅయ్యాయి.

# ఆ మాటలు తగవు

>> మీ ప్రభుత్వంలో తుగ్లక్ పాలన కాకుండా బాధ్యతయుతంగా సాగినంత ఉంటే ఇవాళ తెలంగాణ అంతర్జాతీయస్థాయిలో ఎక్కడో ఉండేదని కృష్ణారావు అన్నారు. మీ హయాంలో ఇటువంటి పనులు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమానికి, సాగునీటికి నిధులు ఇవ్వలేదని విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవిక బడ్జెట్ అన్నారు. ఒక్క రూపాయికి కూడా అదనంగా ప్రజలపై పన్నుల భారం మోపలేదని చెప్పారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని, బడ్జెట్‌లో వ్యవసాయానికి 25శాతం కేటాయించామన్నారు. 17 శాతం నిధులు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కిందే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. కేవలం ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికే దళితబంధు తీసుకువచ్చిన మీరు దళిత బంధు గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేల ఆర్థిక సహాయం బడ్జెట్‌లో కేటాయించామన్నారు. రైతులు పండించిన ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. మీ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని గతంలో అనుకున్నారు. ఏ విషయంలో నిష్ణాతులని నీ కుటుంబ సభ్యులకు రాజ్యసభ అవకాశం కల్పించారు అని జూపల్లి ప్రశ్నించారు. బడ్జెట్‌లో వాస్తవాలు ఉంటే గాలి మాటలు మాట్లాడుతూ బడ్జెట్ అంతా ట్రాష్, గ్యాస్ అని విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా చాలా చేయాలని ఉన్నాట కెసిఆర్ నిర్వాకంవల్ల కుదరకుండాపోతుందని ఆయన అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు. కెసిఆర్, ఆయన కుమారుడు, అల్లుడు మాటలు చూస్తే దొంగే దొంగ అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఏడు నెలలకే 30వేల కోట్లు అప్పులు తెచ్చామని మాట్లాడుతున్నారు. మేము తెచ్చిన అప్పులలో మీరు గతంలో చేసిన అప్పుల వడ్డీలు కట్టేందుకే సుమారు 40వేల కోట్లు అయిందని జూపల్లి వివరించారు. ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలనకు శ్రీకారంచుట్టామని ఆయన తెలిపారు. కెసిఆర్ తల తోకలేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థులను రెచ్చగొడుతున్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రభుత్వంకు మంచి సూచనలు చేయాలని కోరారు.

# ఆ కుట్రలు తిప్పికొడతాం

>> పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. 'గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు. సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారు చేస్తున్న వారికి నేరుగా వినపడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి శత్రువులకు తగిన జవాబిస్తాయి, అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. 'కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్‌దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశంకోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్యన ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లడఖ్, జమ్ముకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఆర్టిక్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్ముకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరుగెడుతోంది' అని మోడీ తెలిపారు. అంతకుమందు, యుద్ధస్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబాలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలిబ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌కు 15, 800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు.

## అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాలు రద్దు, నేరుగా బడ్జెట్ పద్దుపైనే చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై26:** తెలంగాణ అసెంబ్లీ ఒక్క రోజు విరామం తర్వాత శనివారం తిరిగి సమావేశం కానుంది. గురువారం ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడంతో దానిపై సభ్యులు అధ్యయనం చేసి శనివారం నాటి సభలో చర్చలో పాల్గొనేందుకు శుక్రవారం సెలవు ఇచ్చారు. శనివారం ఉదయం 10 గంటలకు శాసనసభ, శాసనమండలి సమావేశం కానున్నాయి. ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలు రద్దు చేసి, నేరుగా బడ్జెట్ పద్దుపై చర్చకు అవకాశం కల్పించారు. దీంతో ఉదయం 10 గంటల నుంచి ఉభయ సభల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ జరుగుతుంది. ఆ తర్వాత డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సమాధానంఇస్తారు. మొదట శాసన సభలో సమాధానం ఇచ్చిన తర్వాత మండలిలోనూ డిప్యూటీ సిఎం సమాధానం ఇస్తారు.

## నీరు ఇవ్వొచ్చు

>> కొని మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించారని, మేడిగడ్డ ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌజ్‌లో ద్వారా తెలంగాణలోని 18లక్షల ఎకరాలకు రీరు అందించ వచ్చన్నారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీ సమయం ఇస్తుందని ఆగష్టు 2 తర్వాత పంపింగ్ ద్వారా రైతులకు సాగునీరు కాంగ్రెస్ పార్టీ అందించాలని లేనిపక్షంలో 50వేల రైతులతో కలిసి కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లను బిఆర్ఎస్ పార్టీ స్టార్ట్ చేసి తెలంగాణ రైతాంగానికి నీరు అందిస్తామని తెలిపారు.

## కవిత రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు మరోమారు పొడిగించింది. కవిత రిమాండు గడువు ముగియడంతో శుక్రవారం నాడు జైలు అధికారులు వర్చువల్ ద్వారా కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కవిత రిమాండును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించారు. అదే రోజున దీనిపై విచారణ జరుపుతామని తెలిపారు. వాస్తవానికి లిక్కర్ కేసులో కవిత పాత్రపై సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై శుక్రవారం నాడు సిబిఐ కోర్టులో విచారణ జరగాల్సి వుండగా న్యాయమూర్తి కావేరి బవేజ సెలవులోవుండడంతో వాయిదా పడింది. అయితే కవిత రిమాండును మరో కోర్టు న్యాయమూర్తి పొడిగించారు. సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పైనా జులై 31వ తేదీన విచారణ జరగనుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 287098
2nd Prize Rs.7000/- 64324
3rd Prize Rs.3500/-
12701 17580 33539 38410 45688
47664 76237 87101 95940 97158
4th Prize Rs.200/-
0371 0527 0642 1092 2009
5173 6139 6279 6300 8502
5th Prize Rs.100/-
0671 0941 0995 1491 1969
5885 8066 8746 8777 9430
6th Prize Rs.50/-
0016 1143 3306 5384 6793 8373
0165 1203 3451 5623 6819 8454
0171 1261 3502 5735 6970 8517
0291 1398 3749 5861 6986 8606
0333 1418 3823 5872 7071 8898
0348 1490 3840 5999 7305 8934
0494 1559 4075 6011 7534 8988
0535 1583 4078 6072 7646 9042
0617 1653 4138 6117 7770 9075
0730 2060 4234 6348 7786 9102
0743 2118 4556 6379 7797 9368
0760 2143 4732 6464 7812 9729
0921 2248 4819 6495 7872 9806
0965 2792 4889 6594 7921 9829
0978 3026 5206 6619 8057 9866
0988 3070 5228 6622 8121
1086 3120 5271 6639 8158

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 493577
2nd Prize Rs.7000/- 34365
3rd Prize Rs.3500/-
04026 08916 14984 23998 35576
36259 48803 51721 84689 94684
4th Prize Rs.200/-
1219 1601 2625 5239 5554
6220 6802 7529 8099 9410
5th Prize Rs.100/-
1244 1410 2866 2896 2906
3138 3421 4719 6760 6855
6th Prize Rs.50/-
0045 1521 3810 5831 7487 8837
0055 1703 4156 5836 7601 8869
0081 1914 4188 5854 7672 8878
0167 1990 4201 6294 7699 8923
0267 2011 4327 6482 7837 8946
0364 2161 4431 6504 8069 9000
0389 2216 4593 6852 8209 9004
0531 2639 4727 6877 8213 9106
0580 2840 4803 6972 8262 9137
0714 2961 4874 6984 8291 9347
0957 3330 4944 6990 8393 9495
1145 3388 5002 7006 8459 9646
1174 3423 5215 7012 8662 9702
1267 3478 5511 7064 8760 9718
1406 3666 5626 7333 8764 9982
1416 3682 5635 7383 8790
1479 3719 5739 7447 8829

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 136840
2nd Prize Rs.7000/- 20399
3rd Prize Rs.3500/-
00862 02910 06886 19512 20967
33542 40117 51498 64378 97446
4th Prize Rs.200/-
1941 2130 3534 5624 6173
6654 6958 7234 8098 9414
5th Prize Rs.100/-
0481 0510 1348 1608 4107
6749 7866 9170 9353 9704
6th Prize Rs.50/-
0013 1987 3329 5325 7087 8840
0222 2057 3563 5401 7094 9025
0224 2123 3720 5430 7152 9095
0509 2300 4243 5482 7399 9126
0747 2601 4299 5646 7463 9146
0778 2758 4449 5668 7483 9242
0981 2769 4592 6035 7521 9266
0998 2770 4599 6068 7527 9272
1016 2817 4661 6191 7743 9470
1136 2924 4672 6236 7774 9577
1168 3000 4881 6248 7926 9681
1224 3017 4900 6619 8235 9765
1370 3040 4947 6648 8371 9785
1485 3117 4997 6658 8553 9881
1596 3133 5031 6717 8690 9966
1788 3214 5068 6993 8734
1811 3322 5092 7076 8837

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 879235
2nd Prize Rs.7000/- 23970
3rd Prize Rs.3500/-
10440 17130 18361 30042 32636
34764 41205 59589 78322 95000
4th Prize Rs.200/-
0106 1470 2036 3554 4229
5478 6178 7651 7992 9119
5th Prize Rs.100/-
0785 1693 2246 2862 4698
4803 4991 7239 7773 9064
6th Prize Rs.50/-
0115 2207 3858 5325 6570 9289
0211 2287 4070 5348 6639 9328
0271 2383 4163 5583 6651 9398
0323 2505 4367 5593 6688 9426
0492 2666 4408 5661 6915 9442
0517 2792 4602 5670 7031 9452
0628 2885 4674 5705 7280 9457
0687 2886 4691 5855 7391 9590
0867 2893 4694 5889 7729 9625
0880 3025 4724 5903 7781 9676
1330 3112 4787 5914 8150 9717
1349 3176 4890 5945 8342 9725
1363 3214 4986 6034 8567 9790
1754 3311 5107 6145 9033 9848
1766 3438 5120 6252 9124 9880
1808 3645 5271 6409 9143
2073 3660 5287 6458 9246

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 265302
2nd Prize Rs.7000/- 11342
3rd Prize Rs.3500/-
00671 03324 16870 20200 31261
51156 73017 82312 92550 98863
4th Prize Rs.200/-
0884 1269 1843 2767 2831
3501 4392 4610 5983 8519
5th Prize Rs.100/-
0772 1407 2674 2788 3934
4479 5030 5201 6290 9294
6th Prize Rs.50/-
0071 1591 2226 4087 5778 8638
0115 1612 2249 4119 5797 8786
0167 1648 2262 4320 6016 8869
0259 1681 2291 4391 6018 8930
0420 1692 2383 4411 6070 8945
0471 1725 2513 4529 6121 9229
0493 1777 2623 4553 6246 9252
0507 1861 2687 4571 6559 9299
0665 1922 2699 4574 6786 9414
0684 1943 2832 4876 7156 9451
0843 1959 3060 4929 7632 9712
1019 1963 3732 4946 8014 9782
1354 1998 3759 5040 8218 9840
1388 2132 3773 5070 8279 9843
1405 2185 3775 5400 8337 9879
1446 2204 3821 5736 8409
1553 2214 3985 5745 8462

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 975586
2nd Prize Rs.7000/- 94097
3rd Prize Rs.3500/-
01128 13690 34870 39825 40156
48955 55101 70244 73298 76200
4th Prize Rs.200/-
0976 1697 1976 3034 5614
6302 6460 9006 9078 9552
5th Prize Rs.100/-
0118 1881 2415 3619 3781
3991 5224 5275 6681 7747
6th Prize Rs.50/-
0016 2112 3645 4536 6592 8431
0092 2113 3735 4718 6757 8452
0226 2255 3759 4856 6804 8544
0322 2295 3817 4889 6878 8572
0369 2573 3862 4899 6880 8624
0373 2832 3897 4994 6943 8687
0643 2856 3927 5210 6958 8747
0801 2935 4025 5214 6969 8756
0981 2977 4089 5238 7105 8805
1012 3111 4143 5264 7225 8979
1540 3122 4151 5686 7251 9002
1675 3128 4164 5700 7505 9051
1809 3305 4215 5998 7664 9433
1859 3399 4390 6194 7772 9638
1967 3461 4421 6239 7850 9808
2017 3517 4459 6317 8009
2084 3644 4465 6358 8374

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 124983
2nd Prize Rs.7000/- 43640
3rd Prize Rs.3500/-
21609 34761 40499 52923 60711
72074 74406 74529 75850 92113
4th Prize Rs.200/-
0420 1723 2174 2891 3250
4390 4895 7175 7732 9474
5th Prize Rs.100/-
0413 0710 4887 5498 5841
6334 6883 7135 7916 8179
6th Prize Rs.50/-
0046 2342 3907 5780 7347 8375
0112 2423 3930 6003 7578 8383
0198 2545 3937 6045 7618 8407
0301 2662 3938 6123 7724 8443
0653 2817 3995 6126 7810 8448
0731 2975 4007 6206 7870 8524
0885 3026 4115 6266 7902 8552
1023 3076 4183 6272 7950 8699
1177 3263 4427 6377 7952 8813
1249 3359 4446 6862 8145 8874
1616 3430 4952 6901 8159 9224
1675 3502 5038 6943 8206 9287
1701 3523 5141 6976 8234 9495
1711 3609 5148 7139 8242 9579
1772 3733 5180 7187 8282 9690
2165 3841 5473 7193 8287
2170 3845 5513 7325 8331

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 975529
2nd Prize Rs.7000/- 63749
3rd Prize Rs.3500/-
01761 25501 30591 59114 59604
59979 61788 73139 82048 83028
4th Prize Rs.200/-
0673 1429 2671 2973 3294
3540 4516 6327 8186 9141
5th Prize Rs.100/-
1457 1605 1965 2174 2652
2685 4677 9005 9225 9630
6th Prize Rs.50/-
0125 2119 3904 5095 6859 9060
0214 2120 3921 5325 7011 9075
0293 2182 4177 5396 7014 9089
0316 2237 4184 5505 7352 9147
0339 2512 4193 5737 7440 9186
0373 2521 4359 5742 7486 9529
0486 2607 4367 5833 7645 9584
0654 2672 4427 5914 7684 9739
1127 2702 4448 6113 7855 9785
1310 2766 4684 6230 7882 9823
1397 3072 4732 6248 7887 9833
1405 3075 4756 6503 8027 9899
1459 3230 4792 6505 8162 9922
1483 3288 4823 6572 8163 9926
1688 3350 4831 6638 8438 9944
1863 3768 4832 6672 8461
2006 3851 4862 6693 8507

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 347359
2nd Prize Rs.7000/- 71702
3rd Prize Rs.3500/-
14249 25175 25840 36799 58232
58535 58807 69736 82309 93487
4th Prize Rs.200/-
0114 0313 0680 0691 1424
2891 4472 4531 5698 7929
5th Prize Rs.100/-
1922 2646 3413 5045 5836
6784 7392 7879 9597 9723
6th Prize Rs.50/-
0175 1768 3023 4520 6200 7888
0228 1855 3034 4591 6340 8094
0358 1872 3143 4629 6348 8305
0459 1877 3325 4694 6381 8340
0649 1883 3343 5107 6385 8415
0848 1901 3788 5109 6445 8685
0941 1953 3814 5280 6514 8707
0999 2008 3863 5396 6632 8977
1029 2014 3901 5514 6777 9043
1086 2046 3923 5553 6795 9101
1251 2189 3950 5561 7085 9237
1320 2216 4131 5842 7435 9262
1397 2358 4137 5845 7525 9740
1430 2527 4142 5902 7605 9822
1439 2676 4195 6043 7647 9917
1556 2872 4202 6080 7689
1616 2934 4475 6092 7833

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 135110
2nd Prize Rs.7000/- 79292
3rd Prize Rs.3500/-
13495 24460 24660 35934 46294
57244 57999 68280 79631 92682
4th Prize Rs.200/-
0541 2619 2653 2798 6208
6404 6910 7676 8975 8994
5th Prize Rs.100/-
0658 1022 1909 2899 4816
5426 5729 6996 7544 9656
6th Prize Rs.50/-
0129 1639 2832 4263 5966 8151
0185 1683 3102 4270 6017 8329
0258 1817 3277 4320 6115 8495
0437 1923 3298 4458 6222 8621
0488 2063 3367 4475 6298 8733
0538 2125 3467 4487 6469 8828
0714 2211 3487 4701 6546 8884
0733 2223 3617 4919 6771 8954
0804 2233 3698 5109 6828 9047
0865 2341 3787 5230 7240 9112
0901 2458 3820 5250 7309 9225
0966 2477 4001 5448 7511 9455
0974 2544 4031 5532 7579 9673
1029 2614 4116 5665 7645 9704
1159 2693 4153 5704 7933 9713
1180 2702 4182 5777 8031
1466 2797 4198 5889 8084

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:26/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 612979
2nd Prize Rs.1000000/- 611623
3rd Prize Rs.7000/- 43505
4th Prize Rs.3500/-
01905 28541 30082 42278 54735
66778 71910 80998 89391 95725
5th Prize Rs.200/-
1336 1537 2519 3161 3332
3991 5068 5461 6600 9553
6th Prize Rs.100/-
0928 2225 2796 2842 3944
6101 6177 7053 9040 9628
7th Prize Rs.50/-
080 198 295 355 437
539 656 732 863 938
8st Prize Rs.100000/- 612979
9st Prize Rs. 50000/- 12979
10st Prize Rs. 30000/- 2979
11st Prize Rs. 1000/- 979
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 750833
2nd Prize Rs.1000000/- 795129
3rd Prize Rs.7000/- 41584
4th Prize Rs.3500/-
00370 15173 27257 41377 52758
56040 57578 58734 64034 81231
5th Prize Rs.200/-
0616 0861 1419 2560 2768
4147 7179 8457 8519 8697
6th Prize Rs.100/-
2410 2643 2838 3339 3526
3726 7067 7676 7681 9401
7th Prize Rs.50/-
014 109 273 342 488
523 627 769 899 962
8st Prize Rs.100000/- 750833
9st Prize Rs. 50000/- 50833
10st Prize Rs. 30000/- 0833
11st Prize Rs. 1000/- 833
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

# కమీషన్ల కోసమే కాళేశ్వరం!

>> మేడిగడ్డ నిర్మాణం సమయంలో ముఖ్యమంత్రి కెసిఆరే పియర్స్ కుంగినప్పుడు ఇరిగేషన్‌మంత్రి కెసిఆరే అని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో అన్ని అబద్ధాలే ప్రచారంచేశారని ఉత్తమ్‌కుమార్ దుయ్యబటారు. ఎన్‌డిఎస్‌ఎ అధికారులు కూడా డ్యామ్ భద్రత నివేదిక ఇవ్వడంతో వారిపై కూడా అడ్డగోలుగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని దుయ్యబ్టారు. కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడే ప్రాజెక్టు కుంగిపోయింది. కుంగిపోయినప్పుడు కెసిఆర్ ఎందుకు నోరు మెదపలేదు. బ్యారేజిలలో ఎవరు కూడా 16 టిఎంసిల నీరు నిల్వచేయరు. బ్యారేజిలో నీరునిల్వ చేయవద్దని ఎన్‌డిఎస్‌ఏ చెప్పింది. కాళేశ్వరం గేట్లు మూస్తే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దిగువన ఉన్న ప్రాజెక్టులతో పాటు భద్రాచలం మునుగుతుంది. ఎన్‌డిఎస్‌ఎ సూచనల మేరకు అన్నారం సందిళ్ల మేడిగడ్డ బ్యారేజిలను తెరిచే పెడతామని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ ప్రజలను తాకట్టపెట్టి కాళేశ్వరం కట్టారని ఆయన ఆవేదన చెందారు. కెసిఆర్ కెటిఆర్ తెలంగాణ సమాజంకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

స్వతంత్ర భారతదేశంలో ఇంత ఘోరమైన తప్పిదం ఎక్కడ ఎవరు చేయలేదని ఆయన అన్నారు. జాతీయ ఆనకట్ట భద్రత సంస్థ సూచనల మేరకు ఈ ప్రాజెక్టుపై నిర్ణయాలు తీసుకుంటామని ఉత్తమ్ వివరించారు. ఎల్లంపల్లిలో రేపటి నుంచి పంపింగ్ మొదలు పెడుతాం అసలు నీళ్లు వదలాలని బిఆర్ఎస్ నేతలు తమకు వార్నింగ్ ఇస్తుండటం చూస్తే నవ్వువస్తుంది అని ఉత్తమ్ అన్నారు.

# నీట్ (యుజి) రివైజ్డ్ ఫలితాలు

>>720 మార్కులకి గానూ 720 మార్కులను సాధించిన 17 మంది విద్యార్థులు ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. 715 మార్కులతో 99.9946856 పర్సంటైల్‌తో 44వ ర్యాంక్‌ను ఏపీకి చెందిన కస్తూరి సందీప్ చౌదరి దక్కించుకోగా.. 99.9946856 పర్సంటైల్‌తో 715 మార్కులతో గట్టు భానుతేజ సాయి 50వ ర్యాంక్‌ను, 99.9946856 పర్సంటైల్‌తో 715 మార్కులతో పోరెడ్డి పవన్ కుమార్ రెడ్డి 81 వ ర్యాంక్‌ను, అలాగే 99.9946856 పర్సంటైల్‌తో 715 మార్కులతో వడ్లపూడి ముకేష్ చౌదరి 85వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. తెలంగాణకి చెందిన అనురణ్ ఘోష్ 99.9939570 పర్సంటైల్‌తో తెలంగాణ మొదటి ర్యాంక్‌ను ఆలిండియా 137వ ర్యాంక్‌ను సాధించారు. నీట్-2024 యూజీ పరీక్షను మే 5న దేశ వ్యాప్తంగా 571 నగరాల్లో 13భాషల్లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 4750 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు దేశ వ్యాప్తంగా 24,06,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 10,29, 198 మంది బాలురు ఉండగా.. 13,34,940 మంది బాలికలు ఉంటే 17 మంది థర్డ్ జండర్ వారున్నారు. పరీక్షలకి 23,33,162మంది హాజరు కాగా..వారిలో 13,15,853 మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ రివైజ్డ్ ప్రకటనలో తెలిపింది. తెలంగాణనుంచి 79,813 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 77,848 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 47,356 మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 66,522 మంది దరఖాస్తు చేసుకోగా .. 64,929 మంది పరీక్షలకిహాజరయ్యారు. అందులో 43,788మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

# నీతి ఆయోగ్ భేటీ నేడే

>>వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, కేరళ సిఎం సిపిఎం నేత పినరయి విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్, ఢిల్లీప్రభుత్వ ప్రతినిధులు కూడా ఈ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. బిజుజనతాదళ్ నాయకుడు సంసిత్‌పాత్రా కూడా ప్రతిపక్ష కూటమి పార్టీల సిఎంలు తీసుకున్న నిర్ణయాలను స్వాగతించారు. ఇక జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎంపి మహువామాజీ మాట్లాడుతూ పార్టీ ఒక నిర్ణయం తీసుకుందని, రాష్ట్రప్రయోజనాలకు విఘాతం కలుగని విధంగా తమ నిర్ణయాలుంటాయని అన్నారు. జెఎంఎం కూడా ఇండియా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే శనివారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనువైన ప్రణాళికలపై సమగ్ర చర్చలు జరగనున్నాయి. నీతిఆయోగ్ పాలకవర్గ మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు పాల్గొంటారు. ప్రధానిమోడీ నీతిఆయోగ్ ఛైర్మన్‌గా కొనసాగుతారు. కేంద్రం రాష్ట్రాలు పరస్పరం కలిసి పనిచేసే లక్ష్యంతో భాగస్వామ్య వ్యవస్థతోకూడిన పాలన సాగితేనే సత్వర అభివృద్ధి సమోదవుతుందని కేంద్రం భావిస్తోంది.

అంతేకాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల జీవనశైలి మెరుగుపడేందుకు అవసరమైన ప్రణాళికలపైనా చర్చలుజరగనున్నాయి. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో రాష్ట్రాల పాత్రపైనా సమగ్రచర్చలు ఉంటాయని అధికారిక ప్రకటన వెలువరించారు. అలాగే ఇదే సమావేశంలో గత డిసెంబరులోజరిగిన ప్రధాన కార్యదర్శుల సమావేశంలో చేసిన సిఫారసులపైనా చర్చలు జరుగుతాయి. తాగునీటి సరఫరా, విద్యుత్, ఆరోగ్యం, విద్య, భూమి రికార్డుల డిజిటైజేషన్, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వంటివాటిపై చర్చలు జరగనున్నాయి. స్ఫూర్తిదాయక జిల్లాలు, బ్లాక్‌లపథకంపైనా చర్చలు జరుపుతారు. సైబర్‌సెక్యూరిటీపైనా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చలుంటాయని అధికారికంగా ప్రకటించారు. వికసిత్‌భారత్ లక్ష్యాల్లో ముఖ్యంగా ఆర్థికవృద్ధి, సామాజిక ప్రగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన వంటివి కీలకాంశాలుగా ఉన్న సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 27-07-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.9.20
రేవతి మ.12.59
వర్జ్యం ఉ.7.59-9.30
దు.ఉ.ఉ.5.53-7.33
శుభసమయం : ఉ.10.40-12.15
సా.5.30-6.10
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం:** సన్నిహితుల నుండి కొత్త విషయాలు తెలుసుకొంటారు. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**మిథునం:** నిరుద్యోగులకు శుభవార్తలు అందుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన కార్యక్రమాలలో సన్నిహితుల సాయం అందుకొంటారు.

**వృశ్చికం:** విద్య ఉద్యోగవకాశాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి. ఆకస్మిక ధనలాభం.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం. ఆస్తి వివాదాలను పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పరువునష్టం కేసులో కోర్టుకు హాజరైన రాహుల్



సుల్తాన్‌పూర్ (యుపి), జూలై 26: బిజెపి నాయకుడు విజయ్‌మిశ్రా దాఖలుచేసిన పరువు నష్టంకేసులో ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీ సుల్తాన్‌పూర్‌లోని ఎంపి ఎమ్మెల్యే కేసుల విచారణకోర్టుకు హాజరయ్యారు. రాహుల్‌గాంధీ తరపు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా కూడా ఆయన వెంట ఉన్నారు. తాను ఎవ్వరిపైనా పరువునష్టం కేసు దాఖలుచేసేంతగా వ్యాఖ్యలుచేయలేదని న్యాయమూర్తికి తెలిపారు. స్పెషల్ జడ్జి శుభమ్ వర్మ ఎదుట హాజరయిన రాహుల్ తనపై ఆరోపణలు కుట్రపూరితంగాచేసినవేనని, చౌకబారు ప్రచారంకోసం ఇలా కేసులు దాఖలుచేసారని అన్నారు. స్థానిక బిజెపినాయకుడు విజయ్‌మిశ్రా ఈ పిటిషన్ దాఖలుచేసారు. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని ఆరోపించారు. ఆరోజు జరిగిన సమావేశంలో రాహుల్ బిజెపి తాము ఎంతో నిజాయితీతో, స్వచ్ఛ రాజకీయాలు కొనసాగిస్తున్నామని చెప్పుకుంటున్నదని, అయితే ఆపార్టీ అధ్యక్షుడు మాత్రం ఒక హత్యకేసులో నిందితుడన్న అంశాన్ని విస్మరించారని వ్యాఖ్యలుచేసారని ఆరోపించారు. గాంధీ ఈ వ్యాఖ్యలుచేసే సమయానికి అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్నారు. అయితే గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలకు ముందే సిబిఐ ప్రత్యేక కోర్టు అమిత్‌షాను 2005 బోగస్ ఎన్‌కౌంటర్‌కేసులో ఆయన ప్రమేయం లేదని కొట్టివేసింది. ఆసమయంలోనే షా గుజరాత్ హోంమంత్రిగా కొనసాగు తున్నారు. అయితే సుల్తాన్‌పూర్‌లోని ఎంపిఎంఎల్‌ఎ కేసుల విచారణకోర్టు ఇపుడు పరువునష్టం దావాను ఆగస్టు 12వ తేదీకి వాయిదావేసింది. ఆతేదీన మళ్లీ రాహుల్ గాంధీ హాజరుకావనవసరం లేదని ఆయన న్యాయవాది తెలిపారు. పిటిషనర్ మిశ్రా తరపున సంతోష్‌కుమార్ పాండే హాజరవు తున్నారు. గాంధీ ఆయన వాంగ్మూలాన్ని ప్రత్యేక జడ్జిముందు ఇవ్వగా, సాక్ష్యం వచ్చేనెల 12వ తేదీ అందచేయడం జరుగుతుందని అన్నారు.

## ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌కు నాంపల్లి కోర్టు నోటీసులు

### దీపాదాస్ మున్షీ పరువునష్టం కేసులో ట్విస్ట్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 26: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ పరువు నష్టం దావా కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కోర్టుకు హాజరు కావాలంటూ బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌కు నాంపల్లి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 30వ తేదీన కోర్టుకు హాజరు కావాలని, ఈ మేరకు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌కు సమన్లు జారీ చేయాలని అధికారులను ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 30వ తేదీకి వాయిదా వేసింది. కాగా, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ బెంజ్ కారు గిఫ్ట్‌గా తీసుకుని ఒకరికి కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇప్పించారని, దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిజెపి,కాంగ్రెస్ నేతల మధ్య పరస్పర విమర్శల దాడి జరిగింది. ఈ క్రమంలోనే ప్రభాకర్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న దీపాదాస్ మున్షీ తనపై అసత్య ఆరోపణలు చేశారని నాంపల్లి కోర్టులో పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఆగస్టు 30వ తేదీన కోర్టుకు హాజరు కావాలంటూ ప్రభాకర్‌కు నోటీసులు జారీ చేసింది.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

### విచారణ 30కి వాయిదా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 26పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి,కేపి వివేకానంద్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. బిఆర్ఎస్ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు,కడియం శ్రీహరిలపై చర్యలు తీసుకో వాలంటూ పిటిషనర్లు కోరారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోపు అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టు తీర్పులో ఉన్నా అమలు చేయడం లేదని పిటిషనర్ల తరపు న్యాయవాది ఇదివరకే కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ విషయంలో హైకోర్టు జోక్యం చేసుకోరాదని ప్రతివాదుల తరపు న్యాయవాదులు వాదించారు. ఈ మేరకు పలు కోర్టులు ఇచ్చిన తీర్పులను వాళ్లు చదవి వినిపించారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను జూలై 30కి వాయిదా వేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురు నిందితుల బెయిల్ పిటిషన్ డిస్మిస్.. రిమాండ్ పొడిగింపు

## ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను భారత్‌కు రప్పించేందుకు కొనసాగుతున్న యత్నాలు

హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో అరెస్ట యిన మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు, అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులు దాఖలు చేసిన బెయిల్ పిటి షన్‌ను డిస్మిస్ చేశారు. ఇదే సమయంలో నలుగురు నిందితుల రిమాండును ఈ నె ల 31వ తేదీ వరకు పొడిగించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసులో ఓవైపు పోలీసుల విచారణ కొంతమేర పూర్తవగా దీనికి సంబంధించి మొదటి ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించడం జరిగింది. దీనిని కోర్టు పరిగణలోకి తీసుకోవడం కూడా పూర్తయ్యింది. ఈ కేసులో మొదటి నిందితుడు, సూత్రధారిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభా కర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావు ముందుగానే అమెరికాకు పారిపోవడంతో వారి అరెస్టు ఇంకా జరగలేదు. అయితే ఈ కేసులో కీలకంగా వున్న మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు, అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి కీలక సమా చారం సేకరించారు. వీరి విచారణ తరువాతే ఈ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులతో పాటు నాటి సిఎం కెసిఆర్, ఆయన తనయుడు కెటిఆర్ పాత్ర వున్నట్లు పో లీసులు తేల్చారు. ఈ వివరాలన్నీ కోర్టుకు సమర్పించారు. నలుగురు నిందితులు అరెస్టయి మూడున్నర నెలలు దాటగా తమ అరెస్టు అక్రమమని వారు కోర్టులో వేరు వేరుగా పిటిషన్లు దాఖలు చేసి బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే వీరికి బెయిల్ రాకుండా చూడడంలో పోలీసులు సఫలం అయ్యారు. ఈ కేసులో కీలకంగా వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను అమెరికా నుంచి రప్పించాలని కోర్టు ఆదేశించడంతో వారిని అరెస్టు చేసేందుకు ఇంటర్ పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసులు జా రీ చేయించడంలోనూ పోలీసులు విజయం సాధించారు. వీరిని అమెరికా నుంచి భారత్‌కు తెచ్చేందుకు సిబిఐతో పాటు సిటీ పోలీసుల బృందం అమెరికాలో మకాం వేసి ంది. అక్కడి అధికారులకు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు చర్చలు సాగుతున్నాయి. వారం రోజుల్లోనే వీరిద్దరిని అధికారికంగా అరెస్టు చేసి భారత్‌కు తేనున్న ట్లు సమాచారం. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టు కోసం చేస్తున్న ప్రయత్నాలను పోలీసులు నాంపల్లి కోర్టుకు వివరించగా ఇదే సమయంలో నలుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించారు. పోలీసుల వినతిని పరిగణలోకి తీసుకున్న కోర్టు నలుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడంతో పాటు వారి రిమాండు ను ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించింది. దీంతో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగుచూసిన వివరాల ఆధారంగా దీనిపై త్వరలో మెజిస్ట్రేట్ కోర్టులో ట్రయల్స్ జరగనుంది. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరి పాత్ర ఏమిటనేది తేలిపోనుంది. ఈలోపు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను కూడా పోలీసులు కోర్టులో హాజరుపరిస్తే విచారణ మరింత వేగం పుంజుకోనుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టు, విచారణ తరువాత వెలుగులోకి వచ్చే వివరాల ఆధారంగా పో లీసులు ఈ కేసులో అ దనపు ఛార్జిషీట్ దాఖలు చేసే వీలుంది. ఇదే సమయంలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశాలూ వున్నాయి.



# డయల్ 100, 112 పనితీరుపై డిజిపి జితేందర్ సమీక్ష

హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త: పోలీసు శాఖలో కీలకంగా వున్న డయల్ 100, 112 నంబర్ల పరితీరుపై డిజిపి జితేందర్ శుక్రవారం నాడు అన్ని జిల్లాల కమిషనర్లు, ఎస్‌పిలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడంలో, త్వరి తగతిన పోలీసు సిబ్బంది స్పందించడంల డయల్ 100, 112 హెల్ప్ లైన్ కీలకంగా వుందని అన్నారు. డయల్ 100, 112కు వచ్చే కాల్స్‌పై సత్వరంగా చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం ఆలస్యం కాకూడదని ఆయన వెల్లడించారు. డయల్ 100, 112కు వచ్చే ఫోన్ కాల్స్ విషయంలో ఆయా జిల్లాల కమిషనర్లు, ఎస్‌పిలు నిరంతరం పర్యవేక్షించాలని డిజిపి ఆదేశించారు. పోలీసు శాఖపై ప్రజలకున్న విశ్వాసాన్ని మరింత పెంచేలా చూడాలని డిజిపి కోరారు. పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల డిజి మహేష్ భగవత్, పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు, ఐజిలు సత్యనారాయణ, రమేష్‌నాయుడు, సిటీ జాయింట్ పోలీసు కమిషనర్ పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు తక్షణ మరమ్మతుకు రూ.3.5 కోట్లు

హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త: తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు పెద్దవాగు తక్షణ మరమ్మతు పనులు అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ కొబ్బరికాయ కొట్టి శుక్రవారం ప్రారంభించారు. బండ్ ఫార్మేషన్ అప్రోచ్‌కాలువ పనుల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 3.5కోట్లు మంజూరు చేసింది. ఈ యేడాది ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ఆంధ్రప్రదేవ్ పరిధిలో 16వేల ఎకరాల ఆయకట్టు ఉందని తక్షణమే ఈ ప్రాజెక్టును మరమ్మతు పూర్తిచేస్తామని రైతులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.పెద్దవాగు గండి కారణంగా 4 తెలంగాణ గ్రామాలు, 16 ఆంధ్రప్రదేశ్ గ్రామాలు మొత్తం 20గ్రామాలు ముంపు గురైనాయి. 2000 కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వందల సంఖ్యలో పశువులు చనిపోయాయి. ఇసుక పొలాలలో మేటవేసింది.


hmda

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ

స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038.

బహిరంగ ప్రకటన/ ప్రణాళికా విభాగం

నెం.001102/LO/HMDA/0243/GHT/2024

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా శ్రీ సి.అమరేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ (మం), కోహెడ (గ్రా) వద్ద సర్వే నం. 20/Aలోని 10970.81 చ.మీటర్ల విస్తీర్ణం, ఫైల్ నం.007327/LO/HMDA/1583/2023 ప్రకారం దేనికైతే డ్రాఫ్ట్ లే అవుట్ అనుమతి ఆమోదింపబడిందో దాని అదనపు/మార్పు కొరకు దరఖాస్తు ఫైల్ చేసారు. అందువలన ప్లాట్ల యజమానులు/ కొనుగోలుదారులు/ఒప్పందదారులు రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ (మం) కోహెడ (గ్రా) వద్ద వున్న సర్వే నం. 20/A విస్తీర్ణం 10970.81 చ.మీటర్ల డ్రాఫ్ట్ లే అవుట్ అనుమతి ఆమోదం గల దానికి సంబంధించి వారి అభ్యంతరాలు/సూచనలు రాత పూర్వకంగా ఏవైనా ముందుగా ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లే అవుట్ అనుమతి దానికి చేయబడిన మార్పుల సంబంధించి ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి (15) రోజుల లోపుగా ఫైల్ చేయవచ్చును. నిర్దేశిత కాలంలో ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు రాకపోయినట్లయితే రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ (మం) కోహెడ (గ్రా) వద్ద సర్వే నం. 20/Aలోని 10970.81 చ.మీటర్ల విస్తీర్ణం డ్రాఫ్ట్ లే అవుట్ ఆమోదం యొక్క సవరింపు ఆమోదం విషయమై దరఖాస్తుదారుని యొక్క అభ్యర్థన ఈ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పత్రాల మెటీరియల్ ప్రాతిపదికపై పరిగణింపబడుతుందని తెలియచేయడమైనది.

DIPR No. 2143-PP/CL/Advt/1/2024-25 తేది:26.07.2024 సం/-.మెట్రోపాలిటన్ కమిషనర్,డైరెక్టర్-I (ప్లానింగ్) HMDA తరపున


## రాజీవ్‌రహదారిపై ఘోర ప్రమాదం

# బస్సు, బైక్‌ను ఢీకొన్న ఇన్నోవా

### ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు



లాల్‌గడి మలక్‌పేట్ రెవెన్యూ పరిధిలోని రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన ఇన్నోవా కారు, ఘటనా స్థలాన్ని పరిశీలించిన మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి తదితరులు

శామీర్‌పేట, జులై 26, ప్రభాతవార్త: లాల్ గడిమలక్‌పేట్ రెవెన్యూ పరిధిలోని రాజీవ్ రహదారిపై (మజీద్‌పూర్-మురహరిపల్లి) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. శుక్రవారం ఉదయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం లోని లాల్‌గడిమలక్‌పేట్ రాజీవరహదారిన రోడ్డు ప్రమాదం జరిగింది.

ఈ రోడ్డు ప్రమాద సంఘటనలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగ, బైక్‌పై ఉన్న ఒకరికి తీవ్రగాయాలు, మరొకరికి స్వల్పగాయాలు, బిఇ కంపెనీకి చెందిన బస్సులో 44మంది వరకు ఉద్యోగులు ఉండగ వీరిలో డ్రైవర్‌తో పాటు సుమారు 8మంది వరకు గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. ఇనోవా కారు అతివేగంగ వస్తూ డీవైడర్‌ను ఢీకొని ఎదురుగ వస్తున్న బస్సును, బైక్‌ను ఢీకొనటంతో ఘోరప్రమాదం జరిగి కారు నుజ్జునుజ్జు అయింది. ప్రమాదంతో రాజీవ్‌రహదారిన బస్సు రోడ్డు పక్క చెట్ల పొదల్లోకి వెళ్లింది. ఆక్టివా బైక్ వాహనంను కూడ ఢీకొనటంతో బైక్ మీద ఉన్న ఒక వ్యక్తికి తీవ్రగాయాలు, మరొకరికి స్వల్పగాయాలు అయ్యాయి. ఈ సంఘటన స్థలాన్ని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి సందర్శించి పరిశీలించారు. అదే విధంగ పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, జీనోమ్‌వ్యాలీ పిఎస్ సిఐ పి.యాదయ్య, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హన్మంత్‌గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ పి.యాదయ్య కథనం ప్రకారం ఉదయం 8.50గంటల సమయంలో రాజీవ్‌రహదారిన సిద్దిపేట్ వైపున నుంచి ఇనోవా కారు నెంబరు ఎపిఒ2క్యు2268 హైదరాబాద్ వైపునకు వెళుతూ లాల్‌గడిమలక్‌పేట్ రెవెన్యూ ప్రాంతం రాజీవ్‌రహదారిన ఇనోవాకారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొడుతూ ఇరువైపు రోడ్డున ఎదురుగా హైదరాబాద్ వైపున నుంచి తుర్కపల్లి వైపునకు వస్తున్న బిఇ కంపెనీకి చెందిన బస్సు నెంబరు టిఎస్08యుడి7699ను, ఆక్టీవా బైక్‌ను ఆ కారు ఢీకొన్నట్లు దీనిలో కారు నుజ్జునుజ్జు అయినట్లు తెలిపారు. ఈ కారులో ఉన్న హకీంపేట్‌కు చెందిన మోహన్ (25), స్నేహితురాలు దీపిక (23)లు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆక్టీవా బైక్ వాహనం మీద లారస్ ల్యాబ్ కంపెనీకి వెళ్తున్న సిభుదాస్‌కు తీవ్రగాయాలు కాగా శశిదర్‌కు స్వల్పగాయాలు అయినట్లు తెలిపారు.

ఈ ప్రమాదంలో బిఇ కంపెనీ బస్సు డ్రైవర్‌తో పాటు మరో 8మందికి స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించినట్లు, తీవ్రగాయాలుకు, స్వల్ప గాయాలకు గురైన వారిని సమీప ఆర్‌విఎం హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ సిఐ పి.యాదయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

వినియోగ వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ

(వినియోగ వ్యవహారాల విభాగం), భారత ప్రభుత్వం

మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్, న్యూఢిల్లీ-110002

సూచనాప్రాయ ప్రకటన

సైంటిస్ట్-B ఉద్యోగానికి నియామకం

ప్రకటన నం. 02 (SCB)/2024/HRD

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) భారత ప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పరిపాలనా అధీనంలో చట్టబద్ధమైన సంస్థగా దేశంలోని ప్రమాణీకరణ, ఉత్పత్తి మరియు పద్ధతి ధృవీకరణ, బంగారం/వెండి ఆభరణాల అధికారయుత ప్రమాణ గుర్తింపు, ప్రయోగశాల పరీక్ష వంటి రంగాల కార్యకలాపాలకు భారతదేశం యొక్క జాతీయ స్థాయి స్టాండర్డ్స్ సంస్థగా బాధ్యత వహిస్తోంది. BIS, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రమాణీకరణ మరియు ధృవీకరణకు బాధ్యత వహించే సంస్థ అయి ఉంది.

BIS, నిర్దేశిత విభాగాలు మరియు కేటగిరీలలో సైంటిస్ట్-'B' ఉద్యోగానికి ప్రతిభగల యువ చురుకైన వ్యక్తులకు శ్రేష్ఠమైన వృత్తి సంబంధిత అవకాశాలను సమకూరుస్తోంది. ఈ ఉద్యోగాలు, ఏడవ కేంద్ర పే కమీషన్ ప్రకారం పే లెవెల్ 10లో ఉండి వర్తించే విధంగా ప్లస్ అలవెన్స్‌లు కలిగి ఉన్నాయి. ఉద్యోగంలో చేరే సమయంలో మొత్తం జీత భత్యాలు సుమారుగా రూ.1,11,780/- ఢిల్లీలో ప్రస్తుతం ఉన్నాయి.

1. ఉద్యోగాల సంఖ్య: ఈ క్రింద వివరణల ప్రకారం వివిధ విభాగాలలో మొత్తం ఖాళీల సంఖ్య 15.

| విద్యా విభాగం | ఖాళీల సంఖ్య (బ్యాక్‌లాగ్ ఖాళీలు కలుపుకొని) | | | | | | ప్రామాణిక వైకల్య బాధిత వ్యక్తులకు సమాంతర రిజర్వేషన్ (బ్యాక్‌లాగ్ ఖాళీలు కలుపుకొని) |
|---|---|---|---|---|---|---|---|
| | మొత్తం | UR | OBC | SC | ST | EWS | |
| కెమిస్ట్రీ | 02 | 01 | 01 | - | - | - | - |
| సివిల్ ఇంజనీరింగ్ | 06 | 02 | 02 | 01 | - | 01 | 01 ID & MI/MD* |
| ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ | 07 | 02 | 02 | 02 | - | 01 | 01 ID & MI/MD |
| మొత్తం | 15 | 05 | 05 | 03 | - | 02 | 02 |

*ID & MI/MD కేటగిరీ కొరకు సమాంతర రిజర్వేషన్ నిర్ణయింపబడింది. ఏది ఏమైనా ID & MI/MD కేటగిరీలో అర్హులైన అభ్యర్థులు లేనిపక్షంలో సీట్లు వికలాంగుల VI/HI కేటగిరీలలోని వారిలో ఇంటర్‌ఛేంజ్‌గా భర్తీ చేయబడతాయి.

సంక్షిప్త సంకేతాలు:

UR- రిజర్వేషన్ కానివి: OBC- ఇతర వెనుకబడిన తరగతులు: SC- షెడ్యూల్డ్ కులాలు: ST- షెడ్యూల్డ్ తెగలు: EWS- ఆర్థికంగా బలహీన వర్గాలు: PwBD- ప్రామాణిక వైకల్యం కలిగినవారు: ID & MI- ఆటిజం/బుద్ధి వైకల్యం/నిర్దేశిత అభ్యాస వైకల్యం/మానసిక అస్వస్థత, MD- బహుళ వైకల్యాలు: VI- దృష్టి లోపం: HI- వినికిడి లోపం.

2. ఆవశ్యకమైన అర్హతలు:

| విద్యా విభాగం | కావలసిన ఆవశ్యక విద్యార్హతలు | అనుగుణమైన GATE పేపర్ మరియు దాని కోడ్ |
|---|---|---|
| సివిల్ ఇంజనీరింగ్ | 1) ఇంజనీరింగ్ లేదా టెక్నాలజీలో బ్యాచిలర్ డిగ్రీ లేదా మొత్తం అరవై శాతం మార్కులు తక్కువ కాకుండా సమానంతో (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కొరకు యాభై శాతం). | సివిల్ ఇంజనీరింగ్ (CE) |
| ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ | 2) 2022/2023/2024 యొక్క చెల్లుబాటు కలిగి ఉన్న GATE* స్కోర్. GATE స్కోర్ 16.08.2024 నాటికి వేలిడ్ అయి ఉండవలెను. (దరఖాస్తు యొక్క ముగింపు తేది). | ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (EE) |
| కెమిస్ట్రీ | 1) నేచురల్ సైన్సెస్‌లో మాస్టర్స్ డిగ్రీ లేదా సమానం (కెమిస్ట్రీ విభాగంలో మాత్రమే) మొత్తం అరవై శాతం మార్కులు తగ్గకుండా (షెడ్యూల్డ్ కులాలకు మరియు షెడ్యూల్డ్ తెగలకు యాభై శాతం). | కెమిస్ట్రీ (CY) |
| | 2) 2022/2023/2024 యొక్క చెల్లుబాటు కలిగి ఉన్న GATE* స్కోర్. GATE స్కోర్ 16.08.2024 నాటికి వేలిడ్ అయి ఉండవలెను. (దరఖాస్తు యొక్క ముగింపు తేది). | |

*GATE- గ్రాడ్యుయేట్ ఎప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్

3. వయోపరిమితి: అభ్యర్థుల యొక్క గరిష్ట వయోపరిమితి అర్హత దరఖాస్తు ముగింపు తేదీ నాటికి 30 సంవత్సరాలు. వయసులో మినహాయింపు SC, ST, OBC, ప్రామాణిక వైకల్యాల వ్యక్తులు, మాజీ సైనికోద్యోగులు మరియు BIS యొక్క డిపార్ట్‌మెంట్ అభ్యర్థులకు వర్తించే నిబంధనల ప్రకారం.

4. BIS వెబ్‌సైట్ www.bis.gov.inపై సవిర ప్రకటన అందుబాటులో ఉంది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో 27.07.2024 నుండి ఆపై 16.08.2024 (చివరి తేదీ) వరకు BIS వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు పెట్టుకోవలసి ఉన్నది. దరఖాస్తు దాఖలుకు ఏ ఇతర విధానం/పద్ధతి ఎటువంటి పరిస్థితులలోను అంగీకరించబడదు.

3. దరఖాస్తు ఫీజు : నిల్

BIS కు ఏ కారణాలు చెప్పనక్కర్లేకుండానే ప్రోసెస్‌ను సవరణ/రీషెడ్యూల్/రద్దు/వాయిదాకు హక్కు రిజర్వ్ అయి ఉన్నది. BIS యొక్క నిర్ణయం ఫైనల్ మరియు ఈ విషయమై ఎటువంటి అప్పీలు పరిగణించబడదు.

తేది: 27.07.2024 సం/- హెడ్ (HRD)

ప్రదేశం: న్యూ ఢిల్లీ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

CBC 08103/12/0007/2425


## స్థానిక ఎన్నికలు కులగణన తర్వాతే నిర్వహించాలి

### మంత్రి పొన్నంతో విహెచ్ భేటీ

హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త : పంచాయతీ రాజ్ ఎన్నికల నిర్వహణ కుల గణన ప్రక్రియను పూర్తి చేసిన తరువాతనే నిర్వహించాలని సీనియర్ కాంగ్రెస్ నేత విహెచ్ అభిప్రాయ పడ్డారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో పంచాయితీరాజ్ ఎన్నికల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నేపథ్యంలో మంత్రి పొన్నంతో విహెచ్ భేటీ అయ్యారు. ఈమేరకు కుల గణన తరువాతనే పంచాయతీ రాజ్ ఎన్నికలకు వెళ్తే బీసీలకు న్యాయం జరుగుతుందని ఈ మేరకు సీఎంతో చర్చించాలని పొన్నంకు వినతిపత్రం సమర్పించారు.

## దిల్‌సుఖ్‌నగర్ బాంబుపేలుళ్ల సూత్రధారి ఐఎం ఉగ్రవాది సయ్యద్ మఖ్బూల్ మృతి



హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్‌సుక్‌నగర్ జంట పేల్ల కేసులో సూత్రధారి, మాస్టర్ మైండ్‌గా వున్న ఇండియన్ ముజహిదీన్ (ఐఎం) సయ్యద్ మఖ్బూల్ (52) చర్లపల్లిలో జీవిత ఖైదు అనుభవిస్తూ అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో మరణించాడు. మహా రాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మక్బూల్ ఇండియన్ ముజహిదీన్ ఉగ్రవాద సంస్థలో కీలక సభ్యుడు. పాకిస్థాన్ నిఘా విభాగం ఐఎస్ఐ సహకారంతో పనిచేసే ఐఎంలో ఇతను మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నాడు. దేశ వ్యాప్తంగా ఇండియన్ ముజహిదీన్ జరిపిన అనేక పేలుళ్లలోనూ మక్బూల్ నిందితుడు కావడం గమనార్హం. ఇందులో 2006లో వారణాసి, 2007లో ముంబాయి, 2008లో జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్, బెంగళూరు, హైద రాబాద్‌లలో జరి గిన బాంబు పేలుళ్లలో ఇతను నిందితుడుగా వు న్నాడు. ఇందులో కొన్ని కేసుల్లో ఇతనికి శిక్షలు పడగా మరికొన్ని ఆయా ప్రాంతాల కోర్టుల్లో విచారణలో వున్నాయి. 2013 ఫిబ్రవరి 21వ తేదీన సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో సంభవించిన జంట పేలుళ్లకు మక్బూల్ సూత్రధారి. ఈ పేలుళ్లలో 18 మంది చనిపోగా 132 మంది గాయపడ్డారు. ఇందులో 40 మంది వరకు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ చికిత్స పొందు తున్నారు. దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్ల తరువాత దేశంలోని మరికొన్ని చోట్ల పేలుళ్లకు మక్బూల్ కుట్రలు పన్నగా దీనిపై రంగంలో దిగిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) మక్బూల్‌ను అరెస్టుచేసి తీహార్ జైలుకు తరలిం చింది. తీహార్‌జైల్లో వుండగానే పలు కేసుల్లో ఇతనికి శిక్షలు పడ్డాయి. అయితే దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్ల కేసులో విచారణ నిమిత్తం మక్బూల్‌ను ట్రాన్సిట్ వారంట్‌పై తీహార్‌జైలు నుంచి హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలుకు తరలిం చారు. దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్ల కేసులో మక్బూల్‌కు జీవిత ఖైదు శిక్ష పడగా అతన్ని చర్లపల్లి జైలులోనే ఉంచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మక్బూల్‌కు గాంధీ ఆసుపత్రిలో నెల రోజుల క్రితం గుండె ఆపరేషన్ జరిగింది. దీని తరువాత కోలుకున్న మక్బూల్‌కు వున్న ట్లుగా మూత్రపిండాలు విఫలమయ్యాయి. దీంతో గాంధీఆసుపత్రి వైద్యులు డయా లసిస్ నిర్వహించినప్పటికీ కోలుకోలేకపోయాడు. రెండు రోజులుగా నాడి వ్యవస్థ కూడా సరిగ్గా పనిచేయక పోవడంతో వైద్యులు ఐసియులో ఉంచి చికిత్స అందించారు. గురువారం ఆసుపత్రిలోనే మక్బూల్ మరణించాడు.

# సాయినగర్ షిరిడీ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దొంగతనం

## బ్యాగుల్లో నుంచి బంగారం, నగదు, మొబైల్ ఫోన్ల అపహరణ

### జిఆర్‌పి పోలీసులకు ప్రయాణికుల ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

హైదరాబాద్ (తార్నాక), జులై 26, ప్రభాతవార్త : షిరిడీ నుండి వస్తున్న సాయినగర్ షిరిడి ఎక్స్‌ప్రెస్ రైలులో బీదర్‌లో తెల్లవారురూమున భారీ చోరీ జరిగింది. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు బాధితులు చేసారు. షిరిడి నుంచి కాకినాడ వైపు వెళుతున్న సాయినగర్ షిరిడి ఎక్స్‌ప్రెస్ రైలు తెల్లవారురూమున 3.05 గంటల సమయంలో బీదర్ - ఖర్బనీ మార్గమధ్యలో కొందరు దుండగులు రైలులోకి ప్రవేశించి చైన్ లాగారు. క్షణాల్లోనే ఎస్-3,4,5,6 బోగిలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల వద్ద ఉన్న లగేజీలను పదుల సంఖ్యలో ఎత్తుకెళ్లారు. రైలు బోగిలో దుండగులు చొరబడ్డ విషయం ప్రయాణికులకు తెలియ కుండానే జాగ్రత్త పడుతూ క్షణాల్లో ప్రయాణికుల వద్ద ఉన్న లగేజీలను ఎత్తుకెళ్లారు. రైలు కదిలిన తరువాత విషయాన్ని గమనించిన ప్రయాణికుల బాధితులు వెంటనే రైల్వే టీటీకి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకుంటే రైలులో ఉన్న దుండగలు చైన్ లాగి బీదర్ రైల్వే స్టేషన్ మధ్యలో చోరీ చేసి ఉండవచ్చని ప్రాథమిక విచారణ చేసిన రైల్వే టీటీ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. ఈ రైలులో ఏలూరు జంగారెడ్డిగూడెంకు చెందిన ఒకే కుటుంబం బంధువులు ఇరవై మంది ప్రయాణం చేస్తున్నారు. వీళ్ల ప్రయాణం చేస్తున్న బోగిలోనే చోరీ జరిగింది. ఒక ప్రయాణికురాలి బ్యాగులో ఉన్న ఇరవై తులాల బంగారు ఆభరణాలు చోరికి గురయ్యాయని సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఓ బాధితుడు విశ్వసనీయ సమాచారం ఇచ్చాడు. హైద్రాబాద్‌కు చెందిన భార్గవి ఇదే రైలులో ప్రయాణం చేస్తుండగా తన బ్యాగు చోరికి గురైంది. ఈ బ్యాగులో పది వేలు విలువ చేసే డాలర్లు, ఖరీదైన వాచి, కొంత నగదు, బంగారు ఆభరణాలు ఉన్నట్లు బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్‌పి పోలీసులకు పిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు ఈ కేసును జీఆర్‌పి పోలీస్ స్టేషన్‌కు బదిలి చేస్తున్నారు.

వార్త

మనసును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి, అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# మాటల్లోనే యువజన సంక్షేమం?


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారిసంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఈసారి మొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు కొంత ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. గతంలో ఇచ్చిన హామీల మేరకు ఉపాధి అవకాశాలు కల్పించలేదన్న కోపంతో మొన్నటి ఎన్నికల్లో యువత బిజెపికి దూరమైందన్న విషయాన్ని గ్రహించిన కేంద్ర పెద్దలు ఆ లోటును భర్తీ చేసేందుకు ఈ బడ్జెట్‌లో ప్రయత్నం చేశారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేశారు. ఇక రాబోయే ఐదేళ్లలో ఐదు పథకాల ద్వారా దేశంలో నాలుగు కోట్ల పదిలక్షల మంది యువతీయువకులకు లబ్ధి చేకూర్చేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర విత్తమంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా వివరించారు. అంతేకాదు ప్రైవేట్ సంస్థలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వారికి తొలి నెల జీతం తామే చెల్లిస్తామంటూ కొత్త విధానానికి తెరలేపారు. అయితే ఈ హామీలు అన్నీ అమలు చేయగలుగుతారా? గతంలో చేసిన వాగ్దానాల లాగానే ఇవికూడా కాగితాలకే మిగిలిపోతాయా అనే అనుమానాలు యువతలో వ్యక్తమవుతున్నాయి. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపుకాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగినట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ ఏళ్ల తరబడి పోటీ పరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లితమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరంలేదు. మొన్నటి కేంద్ర బడ్జెట్ యువతకు కొంత చేయూతనిచ్చే విధంగా కన్పిస్తున్నది. ఇప్పుడే కాదు గతంలో కూడా వారికోసం చేస్తున్న కార్యక్రమాలు, ప్రకటిస్తున్న నిధులు పరిశీలిస్తే దేశంలో యువజన సంక్షేమం అచ్చెరువు గొలిపేలా పయనిస్తుందనిపిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతికే పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువజనుల్లో నిరుత్సాహం, నిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయని అనుమానాలు రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువతే కాదు, ఇటు నగరాల్లోని యువత కుల,మత, వర్గబేధాలు లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి.రికార్డుల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవంటే నమ్మశక్యం కాదు. యువజన సంక్షేమంకోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు చేరడంలేదు.డబ్బు పలుకుబడి ఉన్నవారికే దక్కుతాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీకావు.రాజకీయ నాయకుల సిఫార్సుల లేఖలు,దళారుల దక్షిణలేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏపథకాలైనా తీసుకోండి అందులో ఏమేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హుల పాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు,లీకులు, కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి. యువజనసంక్షేమ కార్యక్రమాల అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

> ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం, అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.



ఖలీల్ జిబ్రాన్

> ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



జార్జ్ ఎలియెట్

# ఇంకెన్నాళ్లీ కప్పదాట్లు!

**ఇదేదో విమర్శల కోసమో, మరేవరినో కించపరిచేందుకు రాయడం లేదు. జరిగినా, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే. ఇప్పటికైనా నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. ఈ కప్పదాట్ల కట్టడికి శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. రాజకీయాలకు అతీతంగా, అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తేతప్ప కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం. ఈ కప్పదాట్లు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.**

దామెర్ల సాయిబాబ

'ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్ తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ' ఏనాడో అన్నాడో సుమతీ శతకకారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉందేమోకానీ దాన్ని దృష్టిలో పెట్టుకుని సుమతీ శతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు.కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అద్దంపడుతున్నది. అదేమి దురదృష్టమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలను మార్చగలుగుతున్నారు. రాను రాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. దాదాపు అన్ని పార్టీలు ఈ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి.పార్టీల ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్నిచట్టాలు చేసినా,మరెన్ని నిబంధనలు పెట్టుకున్నా వీటన్నిటికంటే మించి పార్టీలపరంగా పసుపుబియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వారూ వీరు అనికాదు. పేర్లు పెట్టివారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ, ప్రత్యర్థి పార్టీనేతలను హద్దు అదుపులేకుండా వ్యక్తిగత విమర్శలకు తెగబడ్డ నేతలు కొందరు తెల్లవారేసరికి తాము తూలనాడిన పార్టీలోకిచేరి వారిసేవలో తరించేందుకుచేస్తున్న విన్యాసాలు, పడుతున్న ఆరాటం చూసేవారికి కొన్ని సందర్భాల్లో జుగుప్సాకరంగా కన్పిస్తున్నాయి. ఒకనాడు ఉత్తర భారతంలోనే ఉన్న ఆయారాం, గాయారాంల సంప్రదాయం ఇప్పుడు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో పరాకాష్ఠకు చేరిందనే చెప్పొచ్చు. ఏదోఒకటి, రెండు సందర్భాల్లో అర్థంచేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపులవల్ల ఊహించని అధికారం వెలగబెట్టడమో,లేక ఏకంగా అధికారపీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని అది న్యాయమని, ధర్మంగా, నైతికంగా సరైందని చెప్పడం లేదు. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాటతప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికము లందు ప్రాణ విత్త మాన భంగమందు, జకిత గోకులాగ్ర జన్మ రక్షణమందు, బొంకవచ్చు, నఘముపొంద దధిప' అన్నారు. అలాంటి ఆపద సమయంలో గీతదాటవచ్చునని రాక్షసగురువుఆనాడు బలిచక్రవర్తికి ఉద్బోధించారు.ఇప్పుడా రాక్షస నీతినే మన రాజకీయ నాయకులు కొందరు అనుసరిస్తున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో జరిగిన, జరుగుతున్న కప్పదాట్లను చూస్తే ప్రజాస్వామ్యం ఎంతటి పతనావస్థకు చేరుకుంటున్నదో అర్థం చేసుకోవచ్చు. గతంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించినవారే ఇప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవంగా ఈ ఫిరాయింపులు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవికాదు. ఏనాటి నుంచో ఉన్నాయనే విషయం అందరికి తెలిసిందే. అయితే గతంలో పార్టీ అంతసులభంగా మార్చేవారుకాదు. ముందు, వెనుక ఎంతో ఆలోచించేవారు. ముఖ్యంగా తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకుఎలా జవాబు చెప్పుకోవాలనే జంకుబొంకు ఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీమారేనేతలు సిద్ధాంతాల పరంగా విభేదాలతో పార్టీని వదిలివెళ్లి మరోపార్టీలో చేరేవారు. గతంలో ఉన్న పార్టీద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలోచేరి ఆ పార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకివెళ్లి తీర్పు కోరేవారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత పార్టీ ఫిరాయింపులు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు.ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్

## ఒక్క మాట

అధికారానికి వస్తుందని ఎవరూ అంచనా వేయలేక పోయారు. అందరి ఊహలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా అధికారంలోకి రావడంతో అందులోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత తెలుగుదేశం ఆవిర్భావం పిదప అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.ఆనాటి ఎన్నికల ముందు తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీ అని, తీవ్ర పదజాలంతో విమర్శించిన పెద్దలెందరో తెలుగు దేశం గూటిలోకి చేరారు. తలదూర్చే సందు దొరికితే గుఢారమంతా ఆక్రమించుకునే ఒంటెలా పార్టీలో ఆదిలో ఉన్నవారికంటే ఫిరాయింపుదారులదే పార్టీ అన్నట్లుగా తయారైంది. తెలుగుదేశం మొదటిసారిగా ఆగస్టులో ఎదుర్కొన్న సంక్షోభం తర్వాత ఈ ఫిరాయింపులు జోరందుకున్నాయి. ఆ తర్వాత తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్లడం, మళ్లీ తెలుగుదేశంలోకి రావడం,మళ్లీ కాంగ్రెస్‌లోకి ఇలా అధికారం ఎక్కడుంటే అక్కడికి ఈ కప్పదాట్లకు పాల్పడిన పెద్దలెందరో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇటు తెలంగాణలో టిఆర్ఎస్ అవశేష ఆంధ్రప్రదేశ్‌లో టిడిపికి స్పష్టమైన ఆధిక్యతను ప్రజలు కట్టబెట్టారు. మరే ఇతర పార్టీలపై ఆధారపడాల్సిన పనిలేదు. ఐదేళ్లవరకు ఎన్నికలు లేవు. కానీ దురదృష్టవశాత్తు అటు తెలంగాణలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. వాస్తవంగా చూస్తే తెలుగు దేశం పార్టీలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు తెలంగాణ ఉద్యమంలోకి వెళ్తున్నప్పుడుటిడిపి ద్వారా వచ్చిన ఎమ్మెల్యే, డిప్యూటీస్పీకర్ పదవులను తృణ ప్రాయంగా త్యజించి మళ్లీ అక్కడి నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రజాతీర్పుతో ఆనాడు ఆయన చేపట్టబోయే ఉద్యమానికి బలం చేకూర్చడమేకాక వ్యక్తిగతంగా కూడా ఆయన ఇమేజ్ బాగా పెరిగింది.అలాంటి కెసిఆర్ ఆ తర్వాత పార్టీఫిరాయింపులను ప్రోత్సహించారు.ఇతర పార్టీలనుండి గెలిచిన శాసన సభ్యులను తన పార్టీలోకి చేర్చుకొని పదవులు ఇచ్చారు. ఇక తెలుగుదేశాధీశుడు చంద్రబాబునాయుడు కూడా ఫిరాయింపులను ప్రోత్సహించడంలో ఏమాత్రం వెనుకంజవేయలేదు. ప్రధానంగా కర్నూల్ జిల్లాకుచెందిన ఒక ఎంపిని నెల రోజులు తిరగకముందే తన పార్టీ కండువ కప్పారు. ఇక 2019 లో జరిగిన ఎన్నికల్లో టిడిపి పరాజయంపాలై వైఎస్సార్ సిపి అధికారంలోకి రాగానే టిడిపి శాసనసభ్యులకు తమ పార్టీ కండువాకప్పి ఫిరాయింపులనుప్రోత్సహించారు. ఇప్పుడు తెలంగాణాలోనూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి తమపార్టీ కండువా కప్పే ప్రయత్నాలు చేస్తున్నది. ఇప్పటికే బిఆర్ఎస్ పదిమంది ఎమ్మెల్యేలు, మరో అరడజన్ మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరికొందరుశ్రావణమాసం మంచి రోజుల కోసం చూస్తున్నారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వంనుండి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుంటే నీవునేర్పిన విద్యే నీరజాక్ష అంటూ కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తున్నది. ఇలా వారూవీరు అనికాదు.ఎవరికి అవకాశం దొరికితే వారు ఫిరాయింపులకు అగ్రపీఠమే వేశారు, వేస్తున్నారు.ఇక రాత్రికి రాత్రి కప్పదాట్లకు పాల్పడి పార్టీలుమార్చిన కొందరు నేతలు తాము నియోజకవర్గ అభివృద్ధికి, తద్వారా ప్రజలకుమరింత సేవలు చేసేందుకు పార్టీలు మార్చాల్సి వస్తుందని పదేపదే చెప్తున్నా,వారు ఎందుకు పార్టీలు మారారో,లక్ష్యాలు ఏమిటో తెలియని అమాయకులు కారు ప్రజలు.ప్రజా అవసరాలను, సమస్యలను గుర్తించి అవి పరిష్కరించి వారి హృదయాల్లో చోటు సంపాదించుకునే ప్రయత్నం చేయాలే తప్ప ఈపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న నాయకులు చేయదగిన పనికాదు. కేవలం అధికారం కోసమో, లేక గతంలో తాము చేసిన పాపాలు,కుంభకోణాలు, కేసులరూపంలో పాశుపతాస్త్రాలుగా మారి తమను శాశ్వతంగా భూస్థాపితం చేస్తాయేమోననే భయందోళనతోనే అధికశాతం నేతలు పార్టీ మారుతున్నారనేది కాదనలేని వాస్తవం. రేపు పార్టీకి అధికారంపోతే దుర్భిణిపెట్టి వెతికినా ఇలాంటి వారు కన్పించ కుండాపోతారు.కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని వదలకుండా సేవలందిస్తున్న కార్యకర్తలను,రెండు, మూడు శ్రేణి నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదేదో విమర్శలకోసమో, మరేవరినో కించపరిచేందుకు రాయడం లేదు. జరిగినా, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే. ఇప్పటికైనా నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. ఈకప్పదాట్ల కట్టడికి శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. రాజకీయాలకు అతీతంగా,అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తే తప్ప కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం.ఈకప్పదాట్లు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు. ●

# కొత్త కోర్సుల రూపకల్పన జరగాలి

ఎన్.సీతారామయ్య

ప్రాథమిక దశలో అక్షర దీపం వెలిగించి అనంతర కాలంలో ఆ కాంతుల్ని వెదజల్లుతుంది. విజ్ఞానంకోసం పెట్టే పెట్టుబడి ఎప్పటికీ సత్ఫలితాలు అందిస్తుందనేది అక్షరసత్యం. నేడు మనదేశంలో పిల్లల చదువులు ధనార్జన యంత్రాలుగా మారిపోయాయి. కొందరికి తప్ప విజ్ఞానధనులుగా తీర్చిదిద్దలేకపోతున్నదనేది వాస్తవం. విద్యాబోధనను వ్యాపారంగా మార్చేసి విద్యాసంస్థల యాజమాన్యాల ధోరణే దీనికి ప్రధాన కారణం. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ప్రతిభా పాటవాల గుర్తింపు, పరీక్షల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు, సర్కారీ బడుల్లో నాణ్యత పెంపు అంటూ బడి చదువులకు త్రిముఖ వ్యూహాన్ని నీతి ఆయోగ్ ప్రతిపాదించింది. ఇదంతా కొద్దిపాటి తేడాలతో ఎప్పటి నుంచో రకరకాల ప్రతిపాదనల్లో వచ్చిందే. ఉన్నత విద్యకు సంబంధించి కూడా ఉత్తమ పనితీరు కనబరిచే కళాశాలలకు,యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి కట్టబెట్టాలని కూడా ప్రతిపాదించింది. విద్యాలయాల్ని శ్రేణులుగా వర్గీకరించి, కార్యసరళినిబట్టి పరిశోధనా నిధులు కట్టబెట్టి ఆలోచనచేసింది. దీనివల్ల స్థాయిబేధాలు తీవ్రతరమవుతున్నాయన్న యథార్థాన్నినీతి ఆయోగ్ అర్థంచేసుకోలేకపోయింది. ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన నూతన విద్యావిధానంలో సమగ్ర దృష్టి కొరవడింది. దేశంలో చివరగా 1992లో విద్యావిధానం మార్పులకు గురైంది. తర్వాత గడిచిన మూడు దశాబ్దాల్లో మారిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్రసాంకేతిక రంగాల్లోని మార్పులకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికతో దీన్ని తీర్చిదిద్దారా అంటే లేదని అనేక మంది విద్యావేత్తలు, సామాజిక నిపుణులు, విద్యార్థిసంఘాల నాయకులు,మేధావుల నుండి విమర్శలు వెలువెత్తాయి. పునాది స్థాయి నుంచి విద్యావ్యవస్థను పటిష్టపరిచి, ఉన్నత చదువులకు కాయకల్ప చికిత్స చేసి అర్హులు, సుశిక్షితులైన బోధనా సిబ్బందిని కొలువు తీరిస్తేనే పాలకుల దశాబ్దాల అసమర్థ నిర్వాకుల బారి నుంచి జాతి తెరిపిన పడగలిగేది.ప్రస్తుతం దేశంలోని 19-23 సంవత్సరాల వయసుగల యువతీ యువకుల్లో 28.4 శాతం మంది మాత్రమే ఉన్నత విద్యను అందుకోగలుగుతున్నారు. ఈయేడాది మార్చి 7న విడుదల చేసిన ఉన్నత విద్యపై అఖిల భారత సర్వే 2022-23 ప్రకారం ఉన్నతవిద్యలో విద్యార్థుల భాగస్వామ్య రేటు లేదా స్థూలనమోదు నిష్పత్తి 28.4 శాతం పెరిగింది. ఇది 2020-21 నుంచి 1.1 శాతం పెరుగుదల చండీగఢ్, పుదుచ్చేరి, ఢిల్లీ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ, తెలంగాణలో అత్యధిక బిఈఆర్ నమోదైంది. భారతదేశంలో ఉన్నతవిద్య అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ఆ సర్వే తెలిపింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాలకు మధ్య గణనీయమైన అసమానత ఉంది. వారు నాణ్యమైన ఉన్నత విద్యను పొందడంలో గణనీయమైన అడ్డంకులను ఎదుర్కొంటున్నారని ఆ సర్వేపేర్కొంది. దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు అందిస్తున్న విద్య తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధనలు చాలా పరిమితంగా జరుగుతున్నాయి. బోధన సంస్థలు, పరిశోధన సంస్థలు వేర్వేరుగా ఉండడమే అందుకు కారణమని తేల్చింది. ఇతరదేశాలతో పోల్చితే భారతదేశంలో పరిశోధన, అభివృద్ధికి వెచ్చిస్తున్నఖర్చు, పరిశోధకుల సంఖ్య చాలాతక్కువని ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్ర సాంకేతికసంస్థ (యునెస్కో) 2017 నివేదిక పేర్కొన్నది. నాణ్యత లేకపోవడం, ఉద్యోగానికి ఉపయోగపడకపోవడంమన ఉన్నత విద్యలోనున్న పెద్ద బలహీనత. ఉద్యోగాల కోసం వెళ్లే గ్రాడ్యుయేట్లలో సగంమందికి ఇంటర్వ్యూలో పాల్గొనే మెలుకు వలు కూడా ఉండడం లేదని ఇండియా స్కిల్స్ రిపోర్టర్2023 వెల్లడించింది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 20 శాతంమంది మాత్రమే తగిన ఉద్యోగాలకు అర్హులవుతున్నారని ప్రైవేట్ ఏజెన్సీ రిపోర్టుపేర్కొంది.ఇలాంటి మౌలిక లోపాలు, లొసుగులు, బలహీనతలను అధిగమించే సిఫార్సులుమాత్రం ముసాయిదాలో కనిపించవు.భావిసవాళ్లను ఎదుర్కొనేలా కోర్సుల రూపకల్పన, జవాబుదారీతనం సాకారమైతేనే మన ఉన్నతవిద్య గాడినపడే అవకాశం ఉంటుంది. ●

# ప్రజావాక్కు



### ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్ ఉపాధికల్పన, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం సంతోషకరమైన విషయం. అలాగే బిజెపి నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ మనుగడ, ప్రయోజనాలకు అనుగుణంగా తమ భాగస్వామ్య పార్టీలుఅధికారంలో ఉన్న రాష్ట్రాలకు అధిక నిధులు ఇచ్చే మంచి ప్రయత్నం. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రబడ్జెట్లో రూ.15వేలకోట్ల ఆర్థిక సహాయం ఉపకరిస్తుంది. భవిష్యత్తులో రాజధానికి మరిన్ని నిధులు అందించే ప్రయత్నం సాగుతుందని కూడా ఆర్థిక మంత్రి హామీ ఇవ్వడం ముదావహం. తెలుగుజాతి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని ప్రకటించడం, కొన్ని రాష్ట్రాల సర్వతోముఖా భివృద్ధి కోసం పూర్వోదయ ప్రణాళిక రూపొందించే ప్రయత్నం హర్షణీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉద్యోగుల నియామకాలు ఎక్కడ?

నేడు యువత ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మా, సైన్స్ విద్య అభ్యసించిన వారంతా ఐటిరంగం వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకు కారణం వారికి ఇతర రంగాల కన్నా ఎక్కువ జీతాలు చెల్లించడం, కాలేజీ విద్య పూర్తి కాకముందే చివరి సంవత్సరంలో కంపెనీలు సెలెక్ట్ చేసుకొని ఆఫర్ లెటర్ ఇవ్వడం జరుగుతుంది. కానీ ప్రపంచ మార్కెట్‌లో సంభవించే ఒడిదుడుకుల మధ్యనెలలు గడిచినను నియామకాలు చేయడం లేదు. యువతను దోపిడీ చేయడంలో ఐటి కంపెనీలకు భయంకరమైన రికార్డు ఉంది.ఏసంస్థ అయినా కార్మికులను తొలగించే ముందు ప్రభుత్వం నుంచి అనుమతిని పొందవలసి ఉంటుంది. ఐటి కంపెనీలకు స్టాండింగ్ ఆర్డర్ల నుండి మినహాయింపు ఇవ్వబడింది.

-ఆళవాందర్ వేణు మాధవ్, హైదరాబాద్

### పతకాలు సాధించాలి

అట్టహాసం అంగరంగ వైభవంగా పారిస్‌లోని ఒలింపిక్స్ క్రీడలు షురూ అయ్యాయి. భారత్ నుండి నూట ఇరవై మంది వరకు ఆటగాళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసారి మాత్రం మనవాళ్లు మంచి ప్రతిభతో రాణించాలి. దేశానికి ఎన్నో బంగారు పతకాలు తేవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఆదాయం పన్నుశాఖ కళ్లు తెరవాలి!

రాష్ట్రంలో గత పాలకులు వివిధ రూపాల్లో రాజకీయ అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి.ఆధారాలు దొరక్కుండా ఫైళ్లను తగలబెడుతున్నారంటే అవినీతి ఏస్థాయిలో జరిగిందో ఊహించుకోవచ్చు. పాలక పక్ష నేతలు తమ ఎన్నికల ధృవపత్రంలో తమ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాల్లో కూడా తప్పుడు సమాచారం ఇచ్చినట్లు పత్రికల్లో కథనాలు రావడం చూస్తున్నాం. ప్రతి జి.ఓ ప్రతి నిర్ణయం వెనుక అవినీతి చోటు చేసుకుంది. అయినా ఆదాయం పన్ను శాఖ ఆయా నేతల ఆదాయం, అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన వైనాలపైవిచారణ జరపడం లేదు. మరి ఇక్కడ కూడా లాలూచి జరిగిందేమోనన్న సందేహం కలుగుతుంది. ఇప్పటికైనా ఆదాయం పన్నుశాఖ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని, నేతల అధికారుల అక్రమ సంపాదనను వెలుగులోకి తీసుకురావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సిలబస్ భారం తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టులు భారంగా ఉన్నాయని విద్యార్థులువాపోతున్నారు. సోషల్‌కునాలుగు పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్‌కు మూడు పుస్తకాలున్నాయి.గతంలో ఇంగ్లీష్‌కు ఒకే పాఠ్య పుస్తకం ఉండేది. ఇప్పుడు టెక్స్ట్ బుక్‌కు అదనంగా ఉపవాచకం, వర్క్‌బుక్ కూడా వచ్చి చేరాయి. అప్పట్లో సిలబస్ కొంత తక్కువగా ఉండటం వల్ల ఉపాధ్యాయ సిబ్బంది త్వరగా సిలబస్ పూర్తి చేసేవారు. రివిజన్ చేయించేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇదిసాధ్యం కాకపోవచ్చు. కాబట్టి విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను తగ్గించాలి.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### సామాజిక శాస్త్రాలను ప్రోత్సహించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల్లోనూ, గురుకులకళాశాలలోనూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, సివిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులు కనుమరుగయ్యే అవకాశం ఉంది. ఎక్కువగా సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. సామాజిక శాస్త్రాలను చాలా నిర్లక్ష్యంచేస్తున్నారు. వెబ్‌ఆప్షన్‌లో కొన్ని కళాశాలలను చూపించి సెలెక్ట్ అయిన తర్వాత ఆకళాశాలకు వెళితే అక్కడ ఆ కోర్సులులేకచాలా ఇబ్బందులుపడుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇసుక అక్రమ విక్రయాల్లో పాలకులే బాధ్యులు!

బొల్లిముంత సాంబశివరావు

ముప్పైఏడు రోజుల క్రితం ఎన్డీయే కూటమి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వ ఇసుక విధానాలను తిరగతోడి ఇసుకను ఉచితంగా ఇస్తున్నట్లు జీవో విడుదల చేసి, అందుకు మార్గదర్శకాలను రూపొందించింది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిల్వ చేసిన 43 లక్షల టన్నుల ఇసుక రాష్ట్రంలో ఉందని గనులశాఖ అధికారులు చెప్పారు. రాబోయే మూడు నెలల్లో 88 లక్షల టన్నుల ఇసుక అవసరం ఉంటుందని గుర్తించి, సంవత్సరానికి 3.20 కోట్ల టన్నుల ఇసుక డిమాండ్‌గా ఉందని చెప్పారు. ఉచిత ఇసుక విధాన పంపిణీ కలెక్టర్ల ఆధ్వర్యాన జరుగుతుందని, ఆయా జిల్లాల్లో ఎంత ఇసుక అందుబాటులో ఉంది, ఆ ఇసుకను ఎవరి పర్యవేక్షణలో అందచేయాలో జిల్లాకలెక్టర్లు, జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేసినిర్ణయం తీసుకుంటారు. ఇకపై ఇసుక నుంచి రూపాయి కూడా తీసుకోరాదని నిర్ణయించినట్లు చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది. ఉచిత ఇసుక విధాన ప్రకటనకు ముందే నిల్వ ఉన్న 43 లక్షల టన్నుల ఇసుకను టిడిపి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అక్రమ అమ్మకాలు జరిగిపోయాయి. ఉచిత ఇసుక అంటే, ఇసుక కావాల్సిన వారు రేవుకు వెళ్లి ఇసుకను తీసుకుని వెళ్లం. వారికి ఇష్టమైన పద్ధతుల్లో రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం, సొంత వాహనంలో కూడా తీసుకుని వెళ్లడం. చంద్రబాబు ప్రభుత్వం అందుకు భిన్నమైన విధానాలు అమలు జరుపుతున్నది. వైసీపీ ప్రభుత్వం టన్ను ఇసుకకు 475 రూపాయలు వసూలు చేస్తే, చంద్రబాబుప్రభుత్వం ఇసుక సీనరేజ్ కింద రూ.88 గుత్తేదారు తవ్విన ఖర్చుల కింద 30 రూపాయలు వసూలు చేయనున్నారు. తమ వాహనాల ద్వారా రవాణా చేస్తూ అందుకు బాడుగ వసూలు చేయనున్నది.ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ హైసైటీల ద్వారా తవ్విన టన్ను ఇసుకకు రూ.225 చొప్పున తీసుకోనున్నది. రవాణా ఖర్చు కిలో మీటర్‌కి రూ. 4.90, నిర్వహణ ఖర్చు కింద రూ.20వసూలు చేయనున్నది.వీటి అన్నిటిపైనా 18 శాతం జిఎస్టీ విధించనున్నారు. ఇవన్నీ కలిపి టన్నుకు ఎంతఅనేది నిర్ణయం జరుగుతుంది. ఇలా ఇసుకపై వసూలు చేస్తున్నప్పుడు అది ఉచిత ఇసుక ఎలా అవుతుంది. ఉచిత ఇసుక పేరుతో ప్రాంతాలను బట్టి టన్నుకు 300 నుండి 1300 రూపాయలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తే ఈ విధానం 2019 ముందున్న విధానమని టిడిపి నాయకులు మాట్లాడుతున్నారు.2014 నుంచి 2024వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక కుంభకోణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇసుక మాఫియా పెద్దఎత్తున అక్రమ రవాణ ద్వారా వందల కోట్లు సంపాదించారు. సంపాదిస్తున్నారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వ మంత్రుల అండదండలుఅక్రమ



తవ్వకదారులకు లభిస్తూనే ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం మారినప్పుడల్లా ఇసుక కుంభకోణాలు బయటకు వస్తున్నాయి. పరస్పర ఆరోపణలు, ఎక్కరీలతో ప్రత్యర్థి పార్టీల నాయకులపై కేసులు బనాయించబడుతున్నాయి. 2014లో జరిగిన ఎన్నికల్లోగెలిచిన ఎన్డీయేకూటమి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆయన పాలనలో ఇసుక అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరిగాయి. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఉచిత ఇసుక విధానాన్ని చంద్రబాబు ప్రకటించాడు. ఇది కూడా తీవ్ర విమర్శలకు గురైంది. టిడిపి కార్యకర్తల, నాయకుల, జన్మభూమి కమిటీల చేతుల్లోకి ఇసుక రిచ్‌లువెళ్లి ఉచిత ఇసుక, ఖరీదైన ఇసుగామారింది. ట్రాక్టర్,లారీకి రేటు నిర్ణయించి కోట్లాది రూపాయలు వసూలు చేశారు.పెద్దఎత్తున అక్రమ తవ్వకాలు జరిగాయి. ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణ జరిపిన ఎన్జీటి వంద కోట్లు జరిమానా విధించిందంటేనే అక్రమ తవ్వకాలు ఏ విధంగా జరిగింది వెల్లడవుతుంది. కాలుష్యనివారణ, నియంత్రణ మండలి నివేదిక ప్రకారం కృష్ణానదిలో పూడిక తీయడం కంటే ఇసుకను తీయడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నది. ఆంధ్రప్రదేశ్ అక్రమ మైనింగ్ తవ్వకాలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ఎపి హైకోర్టు పేర్కొంది.ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు కల్లుమూసుకున్నారని వ్యాఖ్యానించింది.2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైసీపీ పూర్తివిజయాన్ని సాధించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చంద్రబాబు పాలనలో 13 వందల కోట్ల ఇసుక కుంభకోణం జరిగిందని చెప్పి సమగ్ర ఇసుక విధానం ప్రకటించడానికి ఇసుక విక్రయాలనుమూడు నెలలు నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఈకాలంలో ఎమ్మెల్యేల పర్యవేక్షణలో పెద్దఎత్తున ఇసుక అక్రమ అమ్మకాలు జరిగాయి. కోట్లాది రూపాయలు సంపాదించారు. దీనిపై తీవ్ర విమర్శలు రావటంతో కొత్త ఇసుక పాలసీ ప్రకటిస్తూ జీవో 70 విడుదల చేసింది. దీని ప్రకారం టన్ను ఇసుకకు 475 వసూలు చేసింది.గనుల, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం1957 లోని సెక్షన్ 3(సి) కింద నిర్వహించిన ప్రకారం ఇసుక అనేది చిన్న ఖనిజం. ఎంఎండిఆర్ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం మైనర్ ఖనిజాల మైనింగ్ లీజుల మంజూరుకు సంబంధించి నియమాల ఏర్పాటుకు సంబంధించి, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఇస్తుంది. చట్టంలోని సెక్షన్ 23సి దానితో అనుసంధానించబడిన ప్రయోజనాల కోసం ఖనిజ అక్రమ మైనింగ్, రవాణాను, నిల్వను నిరోధించడానికి,నియమాలు రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంటుంది. అందువల్ల అక్రమ మైనింగ్ నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాల శాసన,పరిపాలన అధికార పరిధిలో ఉంటుంది. టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు చట్టంలో పేర్కొన్న విధానాలను అమలు జరపటంలో పూర్తిగా విఫలమవటమే కాకుండా తామే చట్టాలను అతిక్రమించి ఇసుక కుంభకోణాలకు పాల్పడ్డాయి. పాల్పడుతున్నాయి. సామాన్య మధ్యతరగతి ప్రజల ఇసుక వినియోగం నామమాత్రంగానే ఉంటుంది. పెద్దపెద్ద బిల్డర్లు, సంపన్న వర్గాలకే ఎక్కువగా ఇసుక అవసరం ఉంది. గతంలో చంద్రబాబు అమలు జరిపిన ఉచిత ఇసుక విధానం అవినీతి, అక్రమ తవ్వకాలకు నిలయమైంది. ఇప్పుడు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి ఆ ప్రమాదం లేదనుకోలేం. ●

# సైన్యం బలోపేతానికే 'అగ్నిపథ్'

## విపక్షాల విమర్శలను ఖండించిన ప్రధాని మోడీ



**లడఖ్, జులై 26:** అగ్నిపథ్ పథకం దేశ సైన్యాన్ని బలోపేతం చేయడానికి తీసుకొచ్చిన సంస్కరణ అని మోడీ తెలిపారు. అగ్నిపథ్ పథకం పై విపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని మోడీ తీవ్రంగా ఖండించారు. భారత బలగాలకు సంబంధించి పెన్షన్ నిధులు ఆదా చేయాలనే ఈ పథకం తీసుకువచ్చారంటూ చేస్తోన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాన్ని సమర్థిస్తూ మాట్లాడిన ఆయన దేశ సైన్యాన్ని ఆధునీకరించడానికి, బలోపేతం చేయడానికి, బలోపేతం చేయడానికి అవసరమైన సంస్కరణ అని తెలిపారు.'ఆర్మీ సంస్కరణకు అగ్నిపథం ఒక ఉదాహరణ. ఆర్మీ అంటే రాజకీయనాయకులకు సెల్యూట్ చేయడానికి,పరేడ్లు చేయడానికి అని కొందరు అనుకుంటారు. కానీ సైన్యం అంటే 140 కోట్లమంది భారతీయుల విశ్వాసం' అని మోడీ వెల్లడించారు. రాజకీయ వివాదాలలో పాల్గొనడం కంటే సాయుధదళాల నిర్ణయాలను గౌరవించడం పై మోడీ వెల్లడించారు. రాజకీయ వివాదాలలో పాల్గొనడం కంటే సాయుధ నిర్ణయాలను గౌరవించడంపై ఎన్డీయే ప్రభుత్వం దృష్టి సారించిందని నొక్కి చెప్పారు. పెన్షన్కు సంబంధించిన తాము ఏ నిర్ణయాలు తీసుకున్నా, ఆ ప్రభావం భవిష్యత్తు ప్రభుత్వాలపైనే పడుతుందని వ్యాఖ్యానించారు. అగ్నిపథకంపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేవారు సైనికుల రక్షణను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. వారు గతంలో వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విషయంలో తప్పుడు వాగ్దానాలు చేశారని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం ఓఆర్ఓపీ విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. సైన్యంలో యువవర్గం ఉండేలా చూసుకోవడం, ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా ఉండేలా చూసటమే ఈ పథకం లక్ష్యం. దేశ భద్రతకు సంబంధించిన దీనిపై కొందరు మాత్రం రాజకీయాలు చేయడం దురదృష్టకరం. ఆర్మీలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు చేసింది వీరే' అని తీవ్రంగా విమర్శించారు. కార్గిల్ 25వ విజయ దివస్ను పురస్కరించుకొని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరజవాన్లకు నివాళి అర్పించారు. వీర జవాన్ల కుటుంబాలతో ముచ్చటించారు. ఈసందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్గా తొలి బ్లాస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు సైనిక బ్లాస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు సైనిక సామాగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడుతుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనున్నది.



లద్దాఖ్లోని యుద్ధ స్మారక స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తున్న ప్రధాని మోడీ

## కార్గిల్ అమరులకు రాష్ట్రపతి ముర్ము నివాళి

**న్యూఢిల్లీ, జులై 26 :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. 'మన సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్లకు నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం,శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్ జై భారత్' అని రాష్ట్రపతి రాసుకొచ్చారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘన నివాళులర్పించారు. లద్దాఖ్లోని యుద్ధస్మారకాన్ని ఆయన సందర్శించారు. భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమి కొట్టిన భారత సైన్యంవీర పరాక్రమానికి ప్రతీక. కార్గిల్ యుద్ధం ఆ విజయగాథకు నేటితో సరిగ్గా పాతికేళ్లు. ఈ నేపథ్యంలో నాటి యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నివాళులర్పించారు. కార్గిల్ 25వ విజయ్దివస్ను పురస్కరించుకుని లద్దాఖ్లోని ద్రాస్లో గల యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోడీ సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర సైనికులకు నివాళి ఘటించారు. ఈ సందర్భంగా అమర జవాన్ల సతీమణులు, కుటుంబ సభ్యులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించారు. ఇక,ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్సింగ్ అమర జవాన్లకు నివాళులర్పించారు. ద్రాస్లోని కార్గిల్ యుద్ధస్మారకంవద్ద చీఫ్ ఆఫ్డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్చౌహాన్ అంజలి ఘటించారు. వారి త్యాగాలను వృధా కానివ్వబోమని అన్నారు.



## భారత్లో యేటా 2.5 శాతం పెరుగుతున్న కేన్సర్ కేసులు

### లోక్సభలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్లో కేన్సన్ కేసులు పెరుగుతున్నాయని కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో కేన్సర్ రోగులకు అందుబాటు ధరల్లో చికిత్స, మందులు అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా లోక్సభకు తెలిపారు. శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన జెపి నడ్డా భారత్లో యేటా కేన్సర్ కేసులు 2.5 శాతం పెరుగుతున్నట్లు వెల్లడించారు. పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల కేన్సర్లు, మహిళల్లో రొమ్ము కేన్సర్ కేసులు పెరుగుతున్నట్లు చెప్పారు. దేశంలో యేటా 15.5 లక్షల కేన్సర్ కేసులు నమోదవుతున్నట్లు సభకు వివరించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేన్సర్ చికిత్స కోసం వినియోగించే మందుల ధరలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు నియంత్రిస్తోందని తెలిపారు. ప్రభుత్వం విధించిన ధరల పరిమితి కారణంగా రోగులకు యేటా రూ. 294 కోట్లు ఆదా అవుతోందన్నారు. ఇక హెల్త్కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్పై సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు నడ్డా స్పందిస్తూ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని చెప్పారు. ఎక్కువ మంది వైద్యులు ఉండేలా మెడికల్ కాలేజీల విస్తరణ జరుగుతోందని వివరించారు. వైద్య విద్య నాణ్యత, పరిమాణంలో సమతుల్యత ఉండాలన్నారు. 2014లో మెడికల్ కాలేజీల సంఖ్య 387 ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 731కి పెరిగినట్లు చెప్పారు. ఇక అదే సమయంలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య 51,348 నుంచి 1,12,112 (1.12 లక్షలు)కు పెరిగిందని నడ్డా సభకు తెలిపారు. వైద్య విద్యార్థులకు పోస్ట్గ్రాడ్యుయేట్ సీట్లు 2014లో 31,185 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 72,627కు పెరిగినట్లు వివరించారు.

# కమలా హ్యారిస్కు ఒబామా దంపతుల మద్దతు



**వాషింగ్టన్, జులై 26:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్కు డెమొక్రాట్లనుంచి మద్దతు భారీగాపెరుగుతోంది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆతని భార్య మిషెల్లీ ఒబామాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతుపలికారు. ఈ దంపతులతో కమలా హ్యారిస్ ముచ్చటిస్తున్నట్లుగా ఉన్న ఒక విడియోకాల్ నెట్లో వైరల్ అయింది. నేనూనీ మిషెల్లీకాని మీరు ఓవల్ ఆఫీసులోనికి వచ్చేందుకు అవసరమైన అన్నిరకాలుగా మద్దతు ఇస్తామని ఈ ఎన్నికల్లో మా మద్దతు మీకే ఉంటుందని ఒబామా అన్నట్లు వైరల్ అయింది. మీరంటే మాకు ఎంతో గర్వంగా ఉంది. ఇదొక చరిత్రాత్మకం అవుతుందని మాజీ ప్రథమ మహిళ కమలా హ్యారిస్తో అన్నారు. ఒబామా దంపతులు ఇచ్చిన ఎండార్స్మెంట్కు కమలా హ్యారిస్ కృతజ్ఞతలు చెప్పారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ట్రంప్పై పోటీకి కమలా హ్యారిస్ అనూహ్యంగా పోటీలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ పోటీనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన వెంటనే ట్రంప్కు మద్దతు భారీగాపెరిగింది. ఆ దేశమంతటా విరాళాలు కూడా భారీ ఎత్తున అందాయి. అయితే హఠాత్తుగా రేసులోకి కమలా హ్యారిస్ రావడంతో ట్రంప్కు గట్టి పోటీ ఏర్పడుతుందని పరిశీలకులు చెపుతున్నారు. అమెరికా మొటమొదటి నల్లజాతి అధ్యక్షుడుగా ఒబామా రెండుపర్యాయాలుపనిచేసిన సంగతి తెలిసిందే. డెమొక్రాట్పార్టీ తరఫున ఆయన పనిచేసే దశాబ్దం కావస్తున్నందున మూడోసారి ఆయనకు అవకాశం లేదు. ఒబామా గత ఎన్నికల్లో బైడెన్ కు మద్దతునిచ్చారు. బిగ్ ఫండ్ రైజర్లలో బైడెన్కు తోడుగా నిలిచారు. ఇపుడు కమలా హ్యారిస్పేరు అధికారికంగా ప్రకటించిన వెంటనే ఆమెకు కూడా విరాళాలు వెల్లువలా వచ్చిపడ తాయని చెపుతున్నారు. తొలుత ఒబామా కమలా హ్యారిస్పట్ల ఎటూ తేల్చలేకుండా మౌనం వహించారు. బైడెన్ తన వైస్ప్రెసిడెంట్ కమలా హ్యారిస్కు మద్దతుప్రకటించడంతో ఆమెపేరు రేసులోకి వచ్చింది. అయితే పార్టీ అధికారికంగా ప్రకటించేంతవరకూ ఒబామా చెప్పకుండున్న మాటవాస్తవమే. ఇపుడు ఒబామా దంపతులు కమలాహ్యారిస్కు మద్దతు పలకడంతో ఆమెకు విరాళాలు కూడా వెల్లువలా వస్తుండటం విశేషం.

# వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

## బిజెపి పాలకులపై యుపి మాజీ సిఎం అఖిలేష్ ధ్వజం



**న్యూఢిల్లీ, జులై 26:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కాషాయ పాలకులు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. బిజెపి నేతలు ప్రతి వ్యవస్థనూ నిర్వీర్యం చేశారని, ప్రతి విభాగాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఢిల్లీ వైఫైకి యుపి డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్య పాస్వర్డ్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని ఇలాగేనా నడిపేదని ఆయన ప్రశ్నించారు. యుపిని ఇలా పాలించరాదని పేర్కొన్నారు. కాషాయ పాలకులు యుపి ప్రజలను మోసగిస్తున్నారని మండిపడ్డారు. ఎస్పీ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, తమ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని అఖిలేష్యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు కేంద్ర బడ్జెట్పై టిఎంసి ఎంపి శత్రుఘ్నుసిన్హా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలను సంతృప్తి పరిచేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారని, తెలంగాణ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ వంటి పలు రాష్ట్రాలను విస్మరించారని మండిపడ్డారు. బెంగాల్కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇది కేవలం కుర్చీని కాపాడుకునే బడ్జెట్ మాత్రమేనని దుయ్యబట్టారు. అగ్నివీర్ పథకంపై ప్రధాని మోడీ ప్రకటనను ప్రస్తావిస్తూ ఇది యువతకు వారి కుటుంబాలకు ఎలాంటి మేలు చేసే పథకం కాదని విమర్శించారు. ఇక దేశంలో అత్యంత ప్రముఖ నేతల్లో మమతా బెనర్జీ ఒకరని అనడంలో ఎలాంటి సందేహం లేదని శత్రుఘ్న సిన్హా పేర్కొన్నారు.

# ఫ్రాన్స్లో స్పీడ్రైల్వే నెట్వర్క్పై విద్రోహుల దాడి



**పారిస్, జులై 26:** ప్యారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి ముందు ఫ్రాన్స్లో అత్యంత వేగంగా నడిచే రైల్ నెట్వర్క్కు విఘాతం కలిగింది. దుండగుల దాడులు, నెట్వర్క్ వైఫల్యాలు కొంత తోడవడంతో శుక్రవారం సుదీర్ఘ సమయం పాటు రైల్నెట్వర్క్ దెబ్బతిన్నది. ఎక్కువగా విద్రోహ చర్యలకు పాల్పడ్డాని ఈ దాడులతో చాలావరకూ రైళ్లను రద్దుచేసినట్లు ఎస్ఎన్సిఎఫ్ ప్రకటించింది. ఇది కచ్చితంగా విద్రోహచర్యలేనని అధికారగణం వెల్లడించింది. ఇదొక కుట్రపూరితమైన భారీ దాడి అని టిజివినెట్వర్క్ను నిలిపివేసే దురుద్దేశ్యంతో జరిగిన దాడి అని ప్రకటించింది. ఎస్ఎన్సిఎఫ్ ఇలాగే గతంలో కూడా అనేక సార్లు ఏకకాలంలో అనేక దాడులకు గురయిందని ట్రైన్ ఆపరేటర్ వెల్లడించారు. అట్లాంటిక్, ఉత్తర, తూర్పులైన్లకు భారీ విఘాతం కలిగిందని వెల్లడించింది. ఆరాచక దాడులు తమ సౌకర్యాలను దెబ్బతీసేందుకు పెద్ద ఎత్తున అమలుచేస్తున్నారని అన్నారు. ఫ్రాన్స్ రవాణా మంత్రి పాట్రిస్ విర్గ్రెట్టీ మాట్లాడుతూ ఇదొక కుట్రపూరితమైన చర్య అని అన్నారు. టిజివి రైల్ నెట్వర్క్పై టార్గెట్గా దాడులు చేసారన్నారు. ఫ్రాన్స్లోని ఉత్తర, తూర్పు, వాయవ్య ఫ్రాన్స్లో ఈ వారంతంలోనే మరోసారి ఈకుట్రలు ఉంటాయన్న హెచ్చరికలు అందాయి. వీటన్నింటినీ కూడా తమ ప్రభుత్వం విఫలం చేస్తుందన్నారు.

ఎస్ఎన్షిఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జీన్ పియరీ ఫరాండో మాట్లాడుతూ ఎనిమిది లక్షల మందిప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. నెట్వర్క్ దాడి ఫలితంగా రైళ్లను ఇతర ట్రాక్లపైకి మళ్లించారు. అందులోనే చాలావరకూ రైళ్లను రద్దుచేయాల్సి వచ్చిందని నెట్వర్క్ చీఫ్ చెప్పారు. ఆగ్నేయ ఫ్రాన్స్లైన్ మాత్రమే దాడులకు గురి అయినా వెంటనే అణిచివేసారని తేలింది. ఈసందర్భంగా ప్రయాణీకులు తమ ట్రిప్లను వాయిదా వేసుకోవాలని, రైలు స్టేషన్లకు దూరంగా ఉండాలని అప్రమత్తం చేస్తూ సూచనలు జారీచేసారు.

# ఉత్తరాఖండ్లో భారీ వర్షాలు..

## చిక్కుకుపోయిన 50 మంది యాత్రికులు

**డెహ్రాడూన్, జులై26 :** భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తరాఖండ్లోని మద్మహేశ్వర దేవాలయం వద్ద 50 మంది యాత్రికులు చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడుతున్నాయి. మరోవైపు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు హిల్స్టేట్కు వెళ్లిన యాత్రికులు ఈ వర్షాలకు చిక్కుకుపోతున్నారు. తాజాగా రుద్ర ప్రయాగ్ జిల్లాలోని మద్యహేశ్వర ఆలయం సమీపంలో సుమారు 50 మంది యాత్రికులు ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయినట్లు పేర్కొన్నారు. దీంతో ఆలయానికి వెళ్లిన భక్తులు అక్కడ చిక్కుకు పోయినట్లు వెల్లడించారు. సమాచారం అందు కున్న రెస్క్యూటీమ్ యాత్రికులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.కాగా గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# పపువా న్యూగినియాలో దాడులు: 26 మంది మృతి



**పోర్ట్మోర్స్బీ(పపువాన్యూగినియా),జులై 26:** పపువాన్యూగినియాలోని మారుమూల ప్రాంతంపై ఒక యువకుల గ్యాంగ్ విచ్చలవిడిగా దాడులుచేయడంతో సుమారు 26 మంది చనిపోయారు. వారిలో 16మంది చిన్నారులు కూడా ఉన్నట్లు తేలింది. మృతుల సంఖ్య 50కిసైతం పెరిగే అవకాశం ఉంది. పపువాన్యూగునియాలోని మారుమూల గ్రామీణప్రాంతంలో ఈ దాడులు జరిగాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ చీఫ్ వోల్కర్ టర్క్మాట్లాడుతూ ఒక భూమి వివాదంలోనే ఈ హత్యాకాండ కొనసాగిందని భావిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులైనవారిని వెంటనే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్నర్ అల్లాన్ బర్డ్ మాట్లాడుతూ ప్రతి లక్షమందికి 20 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని, బాధితులంతా తూర్పు సెపిక్ప్రావిన్స్కు చెందినవారని అక్కడే ఈ దాడులు జరిగాయన్నారు. స్థానిక పోలీసులు దాడులకు పాల్పడినవారిలో 30 మందిని గుర్తించారని, ఈ దాడులన్నీ కూడా ఈనెల 16, 18 తేదీల్లో మాత్రమే జరిగినట్లు తేల్చారు. అంగోరామ్ పోలీస్ ఇన్స్పెక్టర్ పీటర్మండి మాట్లాడుతూ ఈగ్యాంగ్ తుపాకులు, కత్తులు, గొడ్డళ్లతో దాడులకు పాల్పడ్డారన్నారు. ఈ గ్యాంగ్ బాధితులపై అత్యాచారాలు దాడులుచేసి చంపేసినట్లు తేలింది. మహిళలు బాధతో అల్లాడారని, చిన్నపిల్లలు అరుపులు కేకలుతో విలవిల్లాడారని అదృష్టం కొద్దీ వారి దృష్టిలో తాను పడలేదని ఆ పరిసరాల్లోనే నక్కి రక్షణపొందిన ఒక మహిళ చెప్పింది. ఇది ఆకస్మికదాడి అని మేం సాయం చేయలేకపోయామన్నారు. సెపిక్ నదీతీరంలోనే ఈ గ్రామం ఉండటంతో మృతుల్లో కొందరిని అలాగే వదిలివేసినా మరికొందరిని నదిలోకి పారవేయడంతో ఈ మృతదేహాలను మొసళ్లు లాక్కెళ్లాయి. గడచిన ఆరునెలలుగా ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు క్షీణించాయని గవర్నర్ బర్డ్ చెప్పారు. ఏడాది క్రితం భూయాజమాన్యంపై గిరిజన తెగల మధ్య వివాదం నడుస్తోంది. ఈ వివాదంతోనే ఎంగా ప్రావిన్స్లో మూడునెలలపాటు లాక్డౌన్ నడిచింది. దానితో పోలీసులు కర్ఫ్యూ విధించి ప్రయాణ ఆంక్షలు విధించారు. ఈప్రావిన్స్లోనే సుమారు 4.30 లక్షలమందివరకూ నివసిస్తున్నారు. అంతకుముందు ఇదే ప్రాంతంలో తీవ్రస్థాయి భూకంపం వచ్చింది. సుమారు 1000కి పైగా ఇళ్లు ధ్వంసం కాగా ఐదుగురుచనిపోయారు. కాగా దాడుల్లో 33 మంది అందరూయువకులే పాల్పడ్డారని ప్రావిన్స్ కమాండర్ జేమ్స్ బౌగేన్ తెలిపారు. పపువా న్యూగినియా యునిసెఫ్ప్రతినిధి ఎంజెల్లా కియార్నీ మాట్లాడుతూ గిరిజన హింస పేట్రేగుతోందని, మహిళలు చిన్నారులపైనే ఎక్కువ జరగడం విచారకరమని అన్నారు.

## ఒకే ఫ్యామిలీలో తొమ్మిది మంది సహా 14 మందికి జీవిత ఖైదు


**లక్నో, జులై 26:** 17ఏళ్లనాటి హత్య కేసులో బదౌనీలో ప్రత్యేక కోర్టు జడ్జి సంచలన తీర్పు ఇచ్చారు. 14 మందికి జీవిత ఖైదు, జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్లోని బదౌన్ జిల్లా ఖర్కోల్ గ్రామంలో పాన్ సింగ్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో వీరంతా దోషులుగా తేలడంతో ప్రత్యేక జడ్జి రేఖా శర్మ వారందరికి శిక్షలుఖరారు చేశారు. వీరిలో ఆరుగురికి రూ.50 వేలు, ఎనిమిది మంది దోషులకు రూ.30 వేలు చొప్పున జరిమానా విధించారని ప్రభుత్వం తరఫు న్యాయవాది వెల్లడించారు. 2007 ఫిబ్ర వరిలో కరీబ్నగర్ పోలీస్స్టేషన్ పరిధిలోని ఖార్కోల్ గ్రామంలో రాధేశ్యామ్ అనే వ్యక్తి హత్య కు గురయ్యాడు. ఈ ఘటన జరిగిన ఎనిమిది రోజుల తర్వాత అతడి కుటుంబసభ్యులు, బంధువులు పాన్సింగ్ ఇంటిపై దాడిచేశారు. పోలీసులకు బాధిత కుటుంబం చేసిన ఫిర్యాదు మేరకు పాన్సింగ్ ఇంటి వద్ద బహిరంగ కాల్పులు జరపడంతో పాటు కర్రలతో దాడి చేసి దోపి డీకి పాల్పడ్డాడు.ఆ తర్వాత అతడిని గొడ్డలితో నరికి చంపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు 12 మందిపై దోపిడీ, హత్య కేసులు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మరో నలుగురిపైన ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో ఉండగానే వీరిలో ఇద్దరు మరణించారు. తాజాగా ఈ కేసు తుది విచారణలో రాధేశ్యామ్ సోదరుడు ఉర్మాన్తో పాటు14మందిని దోషులుగా నిర్ధారించి జీవితఖైదు విధిస్తూ జడ్జి రేఖాశర్మ తీర్పు ఇచ్చారు. దోషులంతా రాధేశ్యామ్ కుటుంబసభ్యులు లేదా బంధువులే కావడం గమనార్హం.



## రాజస్థాన్,బీహార్లకు కొత్త బిజెపి చీఫ్లు

న్యూఢిల్లీ,జులై 26: భారతీయ జనతాపార్టీ రెండు రాష్ట్రాలకు పార్టీ కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బీహార్, రాజస్థాన్లలో ఉన్న ప్రస్తుత అధ్యక్షులను మారినచంది. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్సింగ్ ఈమేరకు ప్రకటన విడుదలచేసారు. పార్టీ చీఫ్ జెపినడ్డా బీహార్కు దిలీప్ జైస్వాల్ను నియమించారని తెలిపారు., శాసనమండలి సభ్యులుగా ఉన్న జైస్వాల్ ప్రస్తుతం కొనసాగుతున్న సామ్రాట్చౌదరి స్థానంలో పనిచేస్తారు. చౌదరి ప్రస్తుతం బీహార్ డిప్యూటి సిఎంగా ఉన్నారు. అలాగే రాజ్యసభ సభ్యుడు మదన్రాథోర్ను రాజస్థాన్ కొత్త బిజెపి అధ్యక్షుడుగా నియమించారు. ప్రస్తుతం అక్కడ కొనసాగుతున్న సిపిజోషి స్థానంలో రాథోర్ను నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకటించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని అరుణ్సింగ్ తెలిపారు.

## 37కు పెరిగిన గుజరాత్ చాందిపుర వైరస్కేసులు



**గాంధీనగర్, జులై 26:** రాష్ట్రంలో చాందిపుర వైరస్ కేసులు పెరుగుతున్నట్లు గుజరాత్ ఆరోగ్యశాఖప్రకటించింది. ఇప్పటివరకూ రాష్ట్రంలో 37 కేసులు వెలుగులోకి వచ్చినట్లు రాష్ట్ర ఆరోగ్యమంత్రి రుషికేష్ పటేల్ వెల్లడించారు. ఈవైరస్ను కట్టడిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకూ 133 చాందిపుర వైరస్ కేసులు నమోదయినట్లు ఆయన తెలిపారు. వీటిలో37 కేసులు మాత్రమే వైరస్తో ఉన్నాయని మిగిలిన కేసులు పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ఈ చాందిపురవ ఐరస్ను అక్యూట్ వైరల్ సింగ్రోమ్ అని గుర్తించలేమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్కూడా రాష్ట్రంలో చాందిపురవైరస్ పరిస్థితిని సమీక్షించారు. అంతేకాకుండా ఈ మహమ్మారి వ్యాప్తిని అరికట్టేందుకు ఎప్పటికప్పుడు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని పశ్చిమ, మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఈ వైరస్ జాడ ఎక్కువగా ఉన్నట్లు కేంద్రారోగ్యశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. పరిశుభ్ర వాతావరణం ఏర్పాటుచేసుకోవాలని, పరిశుభ్రతమే కీలకమని ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీచేసింది. ఎక్కువగా 15 ఏళ్లలోపున్న వారికే ఈ వైరస్ వెంటనే సోకుతున్నదని జ్వరంతోకూడిన అస్వస్థత నిరంతరం ఉంటుందని, కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీస్తున్నట్లు ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇప్పటివరకూ ఈ వైరస్ కట్టడికి స్పష్టమైనచికిత్స విధానం అంటూ ఏదీలేదు. 2024 జూన్నుంచి కూడా ఎక్యూట్ ఎన్సెఫలిటిస్ సిండ్రోమ్ వ్యాప్తిలో ఉంది. 15ఏళ్లలోపున్న చిన్నారులకే గుజరాత్లో ఎక్కువగా ఈ ఎఇఎస్ వైరస్సోకుతున్నట్లు ఆరోగ్యశాఖ గుర్తించింది.

# కెనడాలో కార్చిచ్చు .. సగం భస్మీపటలమైన జాస్పర్ నగరం



**వొట్టావా, జులై 26 :** కెనడాలో కార్చిచ్చు తాజాగా సగం జాస్పర్ నగరాన్ని బూడిదగా మార్చేసాయి. దీంతో వేలమంది ఆప్రాంతాన్ని వదిలి వెళ్లిపోయారు. కెనడాలో రేగిన కార్చిచ్చు శరవేగంగా పట్టణాలకు వ్యాపిస్తున్నాయి. తాజాగా జాస్పర్ నగరాన్ని అవి తాకాయి. ముఖ్యంగా జాస్పర్లో అగ్నికీలలు చేరుకున్నాయి. దాదాపు 100 మీటర్ల ఎత్తున ఎగిసిపడుతున్న నిప్పు ఇక్కడి ఇళ్లు, వ్యాపార సంస్థలను కాల్చిబూడిద చేస్తోంది. ఈ మంటలు ఐదు కిలోమీటర్ల దూరంలో చేరుకోవడానికి కేవలం 30 నిమిషాల సమయం పట్టిందంటే.. అవి ఎంత వేగంగా వ్యాపిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. చాలా మంది ఫస్ట్ రెస్పాండర్లు కూడా ఈ పట్టణాన్ని వదిలి వెళ్లి పోయారు. అలార్టా ప్రీమియర్ డెనీయల్లీ స్మిత్ విలేకర్ల సమావేశంలో ఈ విషయం చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజలకు ఇది అత్యంత కష్టకాలమన్నారు. దాదాపు 50శాతం పట్టణం కాలిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. భారీ సానతయిలో పునర్నిర్మాణ కార్యక్రమాలు జరగాల్సి ఉందని పేర్కొన్నారు.



## కేరళ, బెంగాల్ గవర్నర్ కార్యాలయాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జులై 26 :** పెండింగ్ బిల్లుల విషయంలో కేరళ, బెంగాల్ గవర్నర్లకు సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కార్యాలకు సుప్రీం నోటీసులు జారీ చేసింది.గవర్నర్ వద్ద పలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. పిటిషన్పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పరిద్వాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం కేంద్ర హోంశాఖకు,గవర్నర్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రపతికి పంపించాల్సిన బిల్లులపై ఆమోదం తెలపకుండా ఆలస్యం చేస్తున్న గవర్నర్లు చర్యను సవాలు చేస్తూ కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఏడాదికి పైగా ఏనిమిది బిల్లులపై గవర్నర్లు ఆమోదం తెలపకుండా ఆపుతున్నారని, ఆలస్యానికి గల కారణం తెలియజేయట్లేదని రెండు రాష్ట్రాలు తమ పిటిషన్లలో పేర్కొన్నారు. దీంతో సుప్రీం కోర్టు గవర్నర్లకు నోటీసులు జారీ చేసింది.

# మంగళసూత్రం ధరించవద్దన్న టీచర్ సస్పెన్షన్



**జైపూర్, జులై 26:** గిరిజన కుటుంబాలు సింధూరం ధరించవద్దని, అలాగే మంగళసూత్రాలను కూడా ధరించవద్దని, మహిళలు, బాలికలు ముందు విద్యపై మక్కువ పెంచుకోవాలని రాజస్థాన్ టీచర్ మనేకా దామోర్ చేసిన ప్రసంగంపై ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది. ఆమెను సస్పెండ్చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.రాజస్థాన్ విద్యాశాఖ ప్రతిష్టను ఆమె దిగజార్చారని, రాజస్థాన్ ప్రతిష్టకు కూడా మచ్చతెచ్చారని విద్యాశాఖపరిధిలో రాజస్థాన్ కండక్ట్ రూల్స్ పరిధిలో ఆమెను సస్పెండ్చేసినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈనెల 19వ తేదీ బన్స్వారాలోని మంగర్లో జరిగిన మెగా ర్యాలీలో దామోర్ మాట్లాడుతూ గిరిజన మహిళలు పండితులు చెప్పేది అనుసరించనవసరం లేదని అన్నారు. గిరిజన కుటుంబాలు సింధూరం వాడాల్సిన పని లేదని, మంగళసూత్రం కూడా ధరించనవసరం లేదన్నారు. అయితే గిరిజన సొసైటీకి చెందిన మహిళలే దమోర్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. దామోర్ప్రసంగంపై విద్యాశాఖ కు ఫిర్యాదులు వెళ్లడంతో అధికారులు స్పందించి మనేకాను సస్పెండ్చేస్తూ ఉత్తర్వులు జారీచేసారు.

## 'గ్యాంగ్స్టర్' కొంప ముంచిన ఫ్యాన్స్ ర్యాలీ, మళ్లీ జైలుకు

**న్యూఢిల్లీ, జులై 26:** కాలం మారింది. దానికి అనుగుణంగా ప్రజలు కూడా మారారు. దీంతో వీధి రౌడీల నుంచి గ్యాంగ్స్టర్ల వరకు.. అందరికీ అభిమానులు, ఫ్యాన్స్ అసోసియేషన్లు భారీగా పెరిగిపోయాయి. అలాగే జైలు నుంచి బయటకు వచ్చిన వారికి పూలదండలు వేసి.. కార్లు, బైకులతో భారీ ఊరేగింపుతో.. పెద్ద ర్యాలీగా తీసుకువెళ్తారు. అయితే ఈ నెల 23న జైలు నుంచి విడుదలైన ఓ గ్యాంగ్స్టర్కు ఆయన అభిమానులు భారీగా కారు, బైక్ ర్యాలీ నిర్వహించారు. అందుకు సంబంధించిన విడియోను సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో తాజాగా చోటుచేసుకుంది. నాసిక్లో గ్యాంగ్స్టర్ హర్షాద్ పట్నాకర్. అతడు మహారాష్ట్ర ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ ఆఫ్ స్లమ్లార్డ్, బూట్లెగ్గర్స్, డ్రగ్స్ అఫెండర్ అండ్ డేంజర్ పర్సన్ యాక్ట్ (ఎంపిడిఎ) కింద పోలీసులు అరెస్ట్చేసి మళ్లీ జైలుకు పంపారు.



# గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవాలు

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి:

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి సమీక్ష



**హైదరాబాద్,నజులై 26, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వేడుకలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశం చారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిపి జితేందర్, జిఏడి కార్యదర్శి రఘునందన్‌రావు, పోలీసు, విద్యుత్, మున్సిపల్, పరిపాలన, ఆర్ అండ్ బి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ పలు సూచనలు చేశారు. గొల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు సిఎస్ తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి పరేడ్‌గ్రౌండ్‌లో సైనిక అమరు వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి తరువాత గొల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగువేస్తారన్నారు. వేడుకల సందర్భంగా అసెంబ్లీ, కౌన్సిల్, హైకోర్టు, రాజ్‌భవన్, సెక్రటేరియట్ భవనాలను విద్యుత్ దీపాలతో అలకరించాలని సంబంధిత అధికారులను సిఎస్ ఆదేశించారు. జాతీయ పతాకం ఎగురవేసే ప్రధాన డయాస్ వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి శాఖను సిఎస్ కోరారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఆయనను అతిథులు అందరూ చూసేందుకు వీలుగా ప్రధాన డయాస్ ఏర్పాట్లు ఉండాలన్నారు. వేడుకలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచచడం వంటి పారిశుధ్య పనులలో ఎలాంటి లోపాలు ఉండరాదని పురపాలకశాఖను ఆదేశించారు. అంబులెన్స్, నర్సింగ్ అసిస్టెంట్లను అందుబాటులో ఉండాలని ఆరోగ్యశాఖ అధికారులను సూచించారు.

ప్రముఖులకు, అధికారులకు, వేడుకకు హాజరయ్యేవారికి ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించడంతో పాటు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని ఫైర్‌శాఖను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

వెయ్యిమంది కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామని కల్చరల్ శాఖ అధికారులు సిఎస్‌కు తెలిపారు. సాంప్రదాయ వస్త్రదారణతో కళాకారుల ప్రదర్శనలు వేదికకు వన్నెతెచ్చేలా ఉంటాయన్నారు. వచ్చేనెల 13న ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్ జరగనుండగా 10వ తేది నుంచి రిహార్సల్స్ ఉంటాయని అధికారులు వివరించారు.



## మంత్రి కొండా సురేఖతో రేణూదేశాయ్ భేటీ

### పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ, ఆధ్యాత్మిక అంశాలపై చర్చ

**హైదరాబాద్,నజులై 26, ప్రభాతవార్త:** ప్రముఖ నటి, భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ చీఫ్ అడ్వైజర్ రేణు దేశాయ్ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో భేటీ అయ్యారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసంలో భేటీ అయిన సందర్భంగా ఇరువురు పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ, ఆధ్యాత్మిక అంశాలపై చర్చించారు. భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే తొలిసారిగా నెలకొల్పనున్న గీత యూనివర్సిటీకి సంబంధించిన రేణు దేశాయ్ ఈ సందర్భంగా మంత్రి కొండాకు వివరించారు. ఈ సందర్భంగా తమ ఇంటికి అతిధిగా వచ్చిన రేణు దేశాయ్‌ని మంత్రి సురేఖ నూతన వస్త్రాలు, పసుపు కుంకుమతో సత్కరించారు.

## నేడు ఎప్‌సెట్ రెండోవిడత కౌన్సెలింగ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 28 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండోవిడత కౌన్సెలింగ్‌లో నేడు(శనివారం) సర్టిఫికెట్ వెరిఫి కేషన్‌ను చేపట్టనున్నారు. శని, ఆదివారాల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవ కాశం కల్పించారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 31న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తి కాగా.. అందుకు సంబంధించి సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గడువు కూడా ముగిసింది. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 78,694 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. అయితే మొదటి విడతలో కేటాయించిన సీట్లలో 22,753 మంది వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయలేదు. ఆ సీట్లతోపాటు మొదటి విడతలో కేటాయించగా మిగిలిన ఉన్న సీట్లకుకలిపి రెండోవిడతలో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. సుమారు 25వేల సీట్లతో పాటు అదనంగా మరో 7024 వరకు ప్రభుత్వం కన్వర్షన్ ఇవ్వగా కొత్తగా అనుమతి వచ్చిన సీట్లను కలిపి.. మొత్తం 29,777 సీట్లకి రెండో విడత కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు.

# ముగింపు దశకు చేరిన బోనాల వేడుకలు

### ఆదివారంనాటి పాతబస్తీ బోనాల ఉత్సవాలకు భారీ బందోబస్తు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** జంట నగరాలలో నాలుగు వారాలుగా జరుగుతున్న అమ్మవారి ఆషాడమాస బోనాల జాతర ముగింపు దశకు చేరుకుంది. గో ల్కొండ అమ్మవారి దేవాలయంలో మొదలైన బోనాల జాతర ఆదివారం నాడు పాతబస్తీలోని లాల్ దర్వాజలో జరిగే అమ్మవారి జాతరతో ముగియనుంది. మొదటి రెండు వారాలు గోల్కొండ అమ్మవారి దేవాలయంతో పాటు ఇంకొన్నిచోట్ల బోనాల ఉత్సవాలు జరగగా గత ఆదివారం నాడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు జరిగాయి.

ఇక ఈ వేడుకల్లో చివరి ఘట్టంగా ఆదివారం నాడు పాతబస్తీలోని లాల్‌దర్వాజ అమ్మవారి దేవాలయంలో బోనాల వేడుకలు జరగనున్నాయి.

ఇదే సమయంలో దక్షిణ మండల పరిధి, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ఇంకొన్నిచోట్ల కూడా ఆదివారం నాడే బోనాల వేడుకలు జరగనుండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బోనాలు చివరి అంకానికి చేరుకోవడంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు పోలీసు అధికారులు ముందుగానే సమావేశాలు నిర్వహించి బందోబస్తును పక్కాగా ఏర్పాటు చేశారు.

ఈ వేడుకలు ఆదివారం సాయంత్రం వరకు కొనసాగనుండడం, కొన్నిచోట్ల రాత్రి బాగా పొద్దుపోయే వరకు కూడా జరిగే అవకాశాలుండడంతో అందుకు తగినట్లుగా బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షిస్తుండగా ఆయా ప్రాంతాలలోని సిసి కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్‌లోని భద్రతా విభాగం అధికారులు ఏర్పాట్లను చూడనున్నారు. ఆదివారం నాటి బోనాల జాతరతో పాటు సోమవారం జరిగే అమ్మవారి ఘటాల ఊరేగింపు, రంగం కూడా ముఖ్యమైన ది కావడంతో ముందస్తుగా పోలీసులు కీలక ప్రాంతాలలో సాయుధ బలగాలను మొహరించారు.

పాతబస్తీలో లాల్ దర్వాజ అమ్మవారి బోనాల వేడుకలకు ఘనమైన చరిత్ర వుండడంతో దేశ విదేశాల నుంచి వేలాది మంది రావడం ఆనవాయితీగా వస్తుంది. విదేశాలకు చెందిన ప్రముఖులతో పాటు విదేశీయులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించడం ఎప్పటి నుంచో జరుగుతోంది.

## మత్స్యకారుల ఉపాధి గ్యారంటీకి భరోసా ఇవ్వాలి

### సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహ, బాలకృష్ణ

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకారులకు జీవిత భద్రతకు ఉపాధి గ్యారెంటీకి వృత్తి రక్షణకు భరోసా ఇవ్వాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స ్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోరెంకల నర్సింహ, లెల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వంలో 2024-25 సంవత్సర బడ్జెట్‌లో మత్స్యపరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి ఎలాంటి భరోసా ఇవ్వలేదని అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ, మత్స్యకారుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫిష్ ఫుడ్ కోర్టులలో శిక్షణల కోసం ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించి మత్స్యకారులకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు.



ప్రసంగిస్తున్న కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

## కల్లు గీత కార్మికుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతోపాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ కోరారు. కల్లుగీత రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ అధ్యక్షతన శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు గ్రామపంచాయతీ తీర్మాణం ఆధారంగా ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలు 30 రోజుల్లో ఇస్తామని, జనగాం జిల్లాకు పాపన్నజిల్లాగా మారుస్తామని, పెన్షన్ ప్రస్తుతమిస్తున్న గీత కార్మికులతో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి రూ.4వేలు చేయూత పెన్షన్, బెల్ట్‌షాపుల రద్దు చేస్తామని చెప్పడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయాలని అన్నారు. బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకటనర్సయ్య, గౌని వెంకన్న పామనగుండ్ల అచ్చాలు, బాల్నే వెంకటమల్లయ్య,బోలగాని జయరాములు, ఎల్లూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### నీతి ఆయోగ్ భేటీని రేవంత్ బహిష్కరిస్తున్నప్పుడు

## కాంగ్రెస్ హైకమాండ్ సమాధానం ఏమిటి? కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ఈనెల 27న జరగనున్న నీతి అయోగ్ సమావేశాలకు దూరంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన న్యాయమైన సమస్యల కోసం గతంలో సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ ప్రధానితో సమావేశాలను బహిష్కరిస్తే కాంగ్రెస్ తప్పు బట్టిందని గుర్తు చేశారు. గతంలో భేటీకి వెళ్లకున్నా బిఆర్ఎస్,బిజెపితో కలిశామని ఆరోపించారని ధ్వజమెత్తారు. సమావేశాలకు కెసిఆర్ దూరంగా ఉండటానికి ఆ రెండు పార్టీలు కుమ్మక్కు కావటమే కారణమంటూ విమర్శించారని పేర్కొన్నారు. మరి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తే కాంగ్రెస్ ఏం సమాధానం చెబుతుందని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. చోటా బాయ్ రేవంత్‌రెడ్డి,ప్రధానమంత్రిని కలవాలని,రాష్ట్రానికి సంబంధించిన బడ్జెట్ సమస్యల గురించి మాట్లాడాలని ఎందుకు అనుకోవడం లేదని పేర్కొన్నారు.

## వీధికుక్కల సంరక్షణ, నియంత్రణకు చర్యలు

### అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

### బ్లూక్రాస్ సెంటర్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, జులై 26, ప్రభాతవార్త:** వీధికుక్కల సంరక్షణ, నియంత్రణపై బ్లూక్రాస్ అధ్యక్షురాలు, సినీ నటి అమల నిర్వహిస్తున్న కుక్కల సంరక్షణ కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి పరిశీలించారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో వీధికుక్కల సంరక్షణ, నియంత్రణకు బ్లూక్రాస్ హైదరాబాద్ సంస్థ సహకారంతో ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుక్కల సంరక్షణ కేంద్రాన్ని మున్సపల్ కమిషనర్ జ్యోతిరెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జంతు ప్రేమికురాలు, సినీనటి అమలతో వివిధ అంశాలపై చర్చించారు. వీధి కుక్కల కట్టడికి ఇప్పటికే చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

# ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభించడంతో కొత్త సమస్యలు

### 7 నెలల వడ్డీ చెల్లించాకే రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధింపు

### నా దృష్టికి వచ్చిన రైతుల విజ్ఞప్తులను మీకు పంపిస్తున్నా

### సిఎం రేవంత్ కార్యాలయానికి హరీశ్‌రావు ట్యాగ్ చేస్తూ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వడ్డీ చెల్లించాకే రుణ మాఫీ చేస్తామని రైతులకు వేధింపులు వస్తున్నాయని, తన దృష్టికి వచ్చిన విజ్ఞప్తులను మీకు పంపిస్తున్నాంటూ రేవంత్‌రెడ్డి కార్యాలయానికి ట్యాగ్ చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విట్టర్) వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతు లకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయన్నారు.

మందుగా 7 నెలల వడ్డీ చెల్లించాకే, రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ... వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని రైతులు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని ప్రభుత్వమే భరించాలని, రైతుల నుంచి వసూలు చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలానికి చెందిన ఒక రైతు క్రాఫ్ లోన్‌ను... రూ.9000 వడ్డీని కట్టించుకు న్నాకే బ్యాంకు అధికారులు క్లోజ్ చేశారని ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందన్నారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నాను. పరిష్కరించాలని కోరుతున్నానని తెలంగాణ సిఎంవోకు ట్యాగ్ చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు తీవ్ర అన్యాయం

### 80 కోట్ల బిసిలకు 2,300 కోట్లు సరిపోవు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, భరత్‌కుమార్, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం తదితరులు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 48లక్షల కోట్ల బడ్జెట్‌లో దేశంలోని 80కోట్లమంది బిసిలకు చిచ్చుమేసినట్లు 2300 కోట్లు ఇవ్వడం అన్యాయమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. 76 యేళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఇప్పటికీ పేద బిసి కులాల అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడం దు ర్మార్గ మన్నారు. ఈ మేరకు శుక్రవారం బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్‌కుమార్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ మండల్ కమిషన్ సిషార్సుల ప్రకారం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రియింబర్స్‌మెంట్ స్కీమ్, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని అలాగే పేద బిసికులాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. అలాగే కులవృత్తులకు దెబ్బతింటున్న ఈసంధికాలంలో ఈ కులాలలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడానికి స్వయం ఉపాధి పథకాలు పారిశ్రామిక రంగంలో ప్రవేశపెట్టాలన్నారు.

కేంద్రం ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలు, ఐఐటి, ఐఐఎంలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజుల స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదని పైగా రిజర్వేషన్లకు క్రిమిలేయర్ నిబంధన విధించారన్నారు. కావున కేంద్రం తక్షణమే బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ చేసి బిసి అభివృద్ధికి ప్రత్యేక స్కీమ్‌లను రూపొందించాలన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మాదిరిగానే బిసిలకు కూడా సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బిసియాక్ట్ ను తీసుకురావాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎర్ర సత్యనారాయణ, గుజ్జసత్యం, గొరిగె మల్లేష్, నందగోపాల్, సతీష్, రఘుపతి, జోషి, రమేష్,కుమార్, కరుణశ్రీ,జయంతి తదితరులు పాల్గొన్నారు.



మహిళలను అరెస్టు చేస్తున్న పోలీసులు

### ఆరు గ్యారంటీలను అమలు చేయాలని

## బిజెపి మహిళా మోర్చా ధర్నా

### ఉద్రిక్తత, అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, బడ్జెట్ మహిళలకు కేటాయించింది గాడిద గుడ్డు తప్ప ఏమిలేదని ఆరోపిస్తూ బిజెపి తెలంగాణ మహిళా మోర్చాకు చెందిన అనేక మంది మహిళలు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ధర్నా అనంతరం మహిళలు రాస్తారోకో నిర్వహించడానికి ప్రయ త్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పోలీసులు మహి ళలను అరెస్టు చేశారు.

ధర్నాలో పాల్గొన్న బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షు రాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత బస్ పథకం తప్ప మరేది అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతి మహిళకు 2,500 రూపా యలు, ప్రతి నెల 4 వేలు పెన్షన్, అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లి కూతురుకు తులం బంగారం అని మోసపూరిత మాటలుచెప్పి ఓట్లను లూటి చేసిందని ఆరోపించారు. బడ్జెట్‌లో కూడా మహిళల అభివృద్ధికి ఏమి కేటా యించలేదని చెప్పారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేంత వరకు తాము ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఇప్పటి కైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి నాయకు రాళ్లు అనురాధ, గీతారెడ్డి, సుధా, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్ర

### ఆగస్టు 5 వరకు కొనసాగింపు

### పోస్టర్‌ను రిలీజ్ చేసిన సిపిఎం నేతలు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ .. ఈ నెల 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నట్లు సీపీఎం నేతలు తెలిపారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఈ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన యాత్ర పోస్టర్‌ను నాయకులు శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంబీభవన్‌లో విడుదల చేశారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేనికే కేటాయించాలని, వేలంపాటను ఆపాలని డిమాండ్ చేస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో సభ్యులు భూపాల్, ఆశయ్యతో కలిసి ఆగస్టు 5 వరకు 8 రోజులపాటు యాత్రను కొనసాగించనున్నట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జి నాగయ్య, టి జ్యోతి తెలిపారు. ఈ నెల 29న ఉదయం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం యాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. ఆగస్టు 5 వరకు 8 రోజులపాటు కొనసాగనున్న యాత్రలో భాగంగా.. కొత్తగూడెంలో ముగింపు సభను ఏర్పాటు చేస్తు న్నట్టు తెలిపారు. మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం వేలంపాట నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దానిని ప్రారంభించారని అన్నారు. బొగ్గు గనుల తవ్వకాల కోసమే సింగరేణి సంస్థ ఏర్పడిందని వీరయ్య గుర్తు చేశారు. చౌకగా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గును ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనరులను సమకూరుస్తున్నదన్నారు. సింగరేణి సంస్థను నీరుగార్చి.. దాన్ని దెబ్బతీసేలా బొగ్గుబ్లాకులను వేలంపాటను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను కేటాయిస్తే సింగరేణి నిర్వీర్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాకును నేరుగా సింగరేణికి కేటాయించాలని ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గు బ్లాకులను ప్రైవేటు వారికి అప్పగించారని చెప్పారు. కార్మికులు, ప్రజలను చైతన్యవంతం చేయడానికే సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజల ఆశలను అడియాసలు చేశారని వీరయ్య విమర్శించారు. 8 మంది ఎంపీలు ప్రధాని మోడీని మోయడానికే ఉన్నారు తప్ప.. ఓట్లేసి గెలిపించిన ప్రజల ప్రయోజనాలను కాపాడ్డం లేదన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించబోమంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.



ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్.

## 'ప్రజావాణి'కి 681 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) జులై 26, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతీబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 681 దరఖాస్తులు అందాయి.వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 132 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 87 దరఖాస్తులు, హౌసింగ్‌కు సంబంధించి 232 దరఖాస్తులు, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 31 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 130 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## చెడు వ్యసనాలతో బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దు

### ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త :** రూ.లక్షల్లో జీతం లభించే ఉద్యోగాలు, కళాశాలల్లో ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు రేవ్ పార్టీల్లో మద్యం, డ్రగ్స్ ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే సభ్య సమాజం ఎటువెళుతుందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మాదాపూర్ క్లౌడ్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన రేవ్ పార్టీలో పట్టుబడ్డ 20 మంది యువతీ,యువకులకు కమలాసన్‌రెడ్డి శుక్రవారం ఆబ్కారీ భవన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. రేవ్ పార్టీలో పట్టుబడ్డ యువతీ యువకులకు వారి తల్లిదండ్రులు, అన్నదమ్ముల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన కమలాసన్ రెడ్డి తమ పిల్లలు ఏమి చేస్తున్నారు ? ఎక్కడికి వెళుతున్నారు ? ఎవరితో తిరుగుతున్నారనే విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యంగా తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువతీయువకులు ఒక్క పూట సంతోషం కోసం జీవితాలను బలి చేసుకుంటూ ఆడ మగ అనే తేడా లేకుండా డ్రగ్స్, గంజాయి, మద్యం సేవించడం గోవా పబ్బులు, రేవ్ పార్టీలకు వెళ్లడం వంటి వాటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పటడం ద్వారా ఏం సాధించాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో మారతారనే ఒక అవకాశం ఇవ్వాలని భావించి జైలుకు పంపకుండా కౌన్సిలింగ్ నిర్వహించామనీ, ఇకపై బుద్ధిగా ఉండాలని సూచించారు.

## దివ్యాంగ సమాజాన్ని గాయపరిచిన స్మితాసబర్వాల్ వ్యాఖ్యలు

### విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి



కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 26, ప్రభాతవార్త :** ఇటీవల దివ్యాంగులపట్ల ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు యావత్ దివ్యాంగ సమాజాన్ని గాయపరిచినట్లు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అన్నారు. ఒక ఉన్నతస్థాయి అధికారిణిగా ఉన్న ఆమె ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని, దివ్యాంగులకు ఎంతో బాధ కలిగించే రీతిలో ఉన్నాయన్నమాట వాస్తవమన్నారు. దివ్యాంగులపట్ల ఆర్థత, సానుభూతి ఉండాల్సిందిపోయి తనకు తోచినట్లు వ్యాఖ్యానించడం అనవసరం, సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది దివ్యాంగులు అత్యున్నతస్థాయికి ఎదిగి సవ్యాంగులకు తాము ఏవిధంగా తీసిపోమని అనేకరంగాల్లో తమ సత్తా చాటుకుంటున్న విషయం జగత్ విదితమేనన్నారు. ఏదియేమైనా దివ్యాంగ సమాజానికి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరైనవి కావని, అలా ట్వీట్ చేయడం సబబుకాదని డా. కె.వి.రమణాచారి హితవుపలికారు.

**స్మితాసభర్వాల్ వ్యాఖ్యలు సరికాదు: ప్రొ.కోదండరాం**

సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ దివ్యాంగులపై చేసిన వ్యాఖ్యలు సరికావని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అభిప్రాయపడ్డారు. దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వైకల్యం పేరుతో వారి హక్కులను సరైంది కాదన్నారు. దివ్యాంగులు కొన్ని ఉద్యోగాలకు పనికి రారని స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమనీ, వారు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని పేర్కొన్నారు. చట్టాలను అమలు చేయాల్సిన ఐఎఎస్ అధికారిణి వైకల్యాన్ని కించపర్చడం సరికాదనీ, స్మితా సభర్వాల్ తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోగా సమర్థించడం శోచనీయమన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మాజీ ఐఎఎస్ చిరంజీవులు, దేవుల్ల సమ్మయ్య, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

## కులగణన చేసి బిసి రిజర్వేషన్లు పెంచాల్సిందే

### అగ్రవర్ణాల అణచివేత వల్లే బిసిల వెనకబాటు

### రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా బిసికులగణన చేసి రిజర్వేషన్లు పెంచాల్సిందేనని మాజీ ఐఎఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. దేశంలో అగ్రవర్ణాలు వెనకబడిన తరగతుల వారిని అనిచివేయడం వల్లే వారు సామాజికంగా ,ఆర్థికంగా విద్యాపరంగా వెనకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాతెలంగాణ అధ్యక్షులు దేవుల్ల సమ్మయ్య అధ్యక్షత " కులగణన -స్థానిక సంస్థల్లో 42శాతం బిసి రిజర్వేషన్లు "అనే అంశంపై సమావేశం నిర్వహించారు. దీనికి చిరంజీవులుతోపాటు రిటైర్ట్ జడ్జ్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ తిరుమలి, సీనియర్ జర్నలిస్ట్ దుర్గం రవీందర్, తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షులు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేకపోవడం వల్లే విద్యా,ఉద్యోగాల్లో బిసిలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పార్లమెంట్ పరిధిలో 90మంది ఐఎఎస్ అధికారులుంటే కేవలం ముగ్గురంటే ముగ్గురే ఓబిసిలు ఉన్నారన్నారు.

## ఎగువన వెలవెల.. దిగువ గోదారిలో జలకళ

### శ్రీరాంసాగర్‌లోకి 29 టిఎంసిల నీరు రాక

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** గోదావరి ఎగువన మందగమనంతో ప్రవహిస్తున్నది. శ్రీరాంసాగర్ జలాశయంకు 25వేల క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చి చేరుతోన్నది, ప్రస్తుతం ఉత్తర తెలంగాన వరప్రదాయిన ఎస్సారెస్పీలో 28.69 టిఎంసిలు నీరు వచ్చిచేరింది. శ్రీపాద ఎల్లంపల్లిలో 20టిఎంసిల గరిష్ఠనీటి సామర్థ్యంకు కేవలం16టిఎంసిల నీరు వచ్చిచేరింది. కడెంలో 5..83టిఎంసిలు నీరు వచ్చి చేరింది. సమ్మక్క బ్యారేజిలోకి 10,74200 క్యూసెక్కులనీరు వస్తున్నది,అయితే బయటకు 1100742 క్యూసెక్కులు విడిచిపెడుతున్నారు.

# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ

### అఖిలపక్ష భేటీ తర్వాతే నూతన చట్టం

### సమస్యల అధ్యయనానికి పైలట్ ప్రాజెక్టుగా ఓ మండలం ఎంపిక

### ధరణి సమస్యలపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** ధరణితో తలెత్తుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. భూ సమస్యలు నానాటికీ ఎక్కువవుతుండటంతో సమగ్ర చట్టం రూపొందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతనే శుక్రవారం సాయంత్రం ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు గ్రామ స్థాయిలోనే అందుబాటులో ఉండే రికార్డులు చట్టాల మార్పుతో క్రమంగా మండల కేంద్రానికి,తర్వాత జిల్లా కేంద్రానికి,రాష్ట్ర స్థాయికి వెళ్లిపోయాయన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు చేసుకునే అవకాశం ఉండేదని గుర్తు చేశారు. ధరణితో గ్రామ,మండల స్థాయిలో ఏ సమస్యకు పరిష్కారం లేకుండా పోయిందని, సమస్త అధికారాలు జిల్లా కలెక్టర్‌కు అప్పజెప్పారన్నారు.

అక్కడ కూడా సమస్య పరిష్కారం కావడం లేదని, కలెక్టర్లు తీసుకునే ఏ నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా ధరణిని రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయి సంప్రదింపులు చేపట్టాలని,ప్రజల నుంచి సలహాలు,సూచనలు స్వీకరించాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో సమగ్ర చట్టం తీసుకురావాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భూదాన్, పోరంబోకు, బంచరాయి, ఇనాం, కాందిశీకుల భూముల సమస్యలు ఉన్న ఓ మండలాన్ని ఎంపిక చేసుకొని,అక్కడ ఎదురువుతున్న సమస్యలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందిస్తే ఆ సమస్యలపైనా పూర్తి స్పష్టత ఏర్పడుతుందన్నారు. అవసరమైతే వీటన్నింటిపై శాసనసభలో చర్చ చేసి తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్‌కుమార్, రేమండ్ పీటర్, మధుసూదన్, సిసిఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సిఎం కార్యదర్శులు వేములు శ్రీనివాసులు, సంగీత సత్యనారాయణ, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీతో సిఎం సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** హ్యాండ్లూమ్స్,పవర్ లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్‌పై సచివాలయంలో ముఖ్యమంత్రి శుక్రవారంనాడు సమీక్ష చేశారు.ఆగస్టు 15 తర్వాత అన్ని విభాగాల్లో యూనిఫామ్ ప్రొక్యూర్ చేసే వారితో సమావేశం నిర్వహించే ఏర్పాట్లు చేయాని సిఎం ఆదేశించారు. ఆర్టీసి,పోలీస్,హెల్త్ విభాగాల్లోనూ ప్రభుత్వ సంస్థల నుంచే క్లాత్ ప్రొక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. తద్వారా కార్మికులకు మరింత ఉపాధి కలుగుతుందన్న సిఎం తెలిపారు. మహిళా శక్తి గ్రూప్ సభ్యులకు బెస్ట్ క్వాలిటీతో డ్రెస్ కోడ్ కోసం ప్రత్యేక డిజైన్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. నిజమైన కార్మికుడికి లబ్ధి చేకూరేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టిజిసిఓ ఎండి శైలజా రామయ్యర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

**జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు షూ పంపిణీ ప్రారంభించిన సిఎం**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారంనాడు ప్రారంభించారు. జడ్చర్ల నియోజకవర్గంలో 27వేల మంది ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు ఉచితంగా షూలను ఎమ్మెల్యే అనురుధిరెడ్డి అందిస్తున్నారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన శివసేనారెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి శుక్రవారంనాడు కలిశారు. రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి రూ.325 కోట్లు మంజూరు చేయడంపై ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిఒ 317తో నష్టపోయిన ఉద్యోగుల వివరాలివ్వండి

### అన్ని శాఖల అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ ఆదేశం

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త :** జీవో 317 వల్ల నష్టపోయిన ఉద్యోగులను గుర్తించి వీలైనంత త్వరగా వారి వివరాలను అందజేయాలని అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. జీవో 317పై మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన శుక్రవారం తెలంగాణ సచివాలయంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు పొన్నం, శ్రీదర్‌బాబు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. గతంలో జరిగిన సమావేశం నాటికి కొన్ని శాఖల అధికారులే వివరాలు సమర్పించగా, మరికొన్ని విభా గాల నుంచి పూర్తి వివరాలు అందలేదని క్యాబి నెట్ సబ్‌కమిటీ తెలిపింది. అయితే, వెబ్‌సైట్ ద్వారా అందిన దరఖాస్తుల్లో సుమారు 30 నుంచి 40 శాతం దరఖాస్తులు పునరావృతం అయి నట్లు అధికారులు కమిటీ దృష్టికి తీసుకొచ్చారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### ప్రభుత్వానికి టిటిజెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలతోపాటు ఇతర మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ టీచర్స్ జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో ఉపాధ్యాయ సంఘాలు శుక్రవారం సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా టీటీజేఏసీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మోడల్ స్కూల్స్‌లోని టీచర్ల బదిలీలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని కోరారు.

## కాంగ్రెస్ విజయానికి పనిచేశాం..

### నామినేటెడ్ పదవులు ఇవ్వండి

### 29 ఢిల్లీలో ధర్నా : సునీతారావు

**హైదరాబాద్, జులై 26,ప్రభాతవార్త:** కాంగ్రెస్ విజయం కోసం అహర్నిశలు కృషిచేశాం నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ కూడా మహిళలకు అవకాశం కల్పించాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునితారావు డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలను కలిసి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని తమకు పదవులు ఇస్తారని ఆశిస్తున్నామని ఆమె తెలిపారు. పార్టీ కోసం పనిచేశాం మేము ఎందుకు పదవులు అడగొద్దు అని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళా రిజర్వేషన్ కోసం ఢిల్లీ ధర్నా చేయాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు సునితారావు తెలిపారు. ఆల్ ఇండి యా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబా ఆదేశాలతో ఈనెల 29న జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేపట్ట నున్నట్లు వెల్లడించారు. మహిళలకు 33శాతం రిజర్వే షన్ గురించి ధర్నా చేస్తున్నామని వెల్లడించారు.

## రేవంత్, కెటిఆర్‌లకు ధర్నా చేసే దమ్ముందా?

### బిజెపి ఎంపి రఘునందన్‌రావు



**హైదరాబాద్,నజులై 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బడ్జెట్ కేటాయింపులపై అసత్య ప్రచారంచేస్తున్నాయని బిజెపి ఎంపి రఘునందన్ రావు మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కెటిఆర్‌లు ఇద్దరు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. నిధులు వచ్చాయని తెలితే ముక్కు నేలకు రాయలంటూ మండిపడ్డారు. ఎవరు అధికారంలో ఉన్న ఆలోచన విధానం ఒక్కటేనని మండిపడ్డారు. గత పది సంవత్సరాలుగా ఎన్‌డిఏ నేతృత్వంలో రాష్ట్రాలను సమదృష్టితోనే చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలో ఉన్నా, రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నా ఆలోచన విధానం ఒక్కటేనన్నారు. కానీ జెండాలు మాత్రం వేరు అన్నారు. జెండాలు మారాయి తప్ప విధానాలు మారలేదన్నారు. మార్పు ఏదైనా ఉంది అంటే దానం నాగేందర్ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారారు అన్నారు. మార్పు ఇంకా ఏదైనా ఉందంటే కుర్చీలు మాత్రం మారాయి అంటూ ఎద్దేవా చేశారు.

మైనార్టీల పండుగలకు రూ.33కోట్లు కేటాయించారని, మరి తెలంగాణలో హిందువులు, హిందూ పండగలు లేవా అంటూ ప్రశ్నించారు. ఇదేనా సెక్యులరిజం అన్నారు. మూసి ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదని అంటున్నారని, మరి డిపిఆర్ కేంద్రానికి ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ఫసల్ భీమా యోజనలో చేరతామని మంత్రి భట్టి విక్రమార్క చెప్పారని, ఈ స్కీమ్ కేంద్రానిది కాదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ సిఎంగా ఉంటే గజ్వెల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వస్తుందని, రేవంత్‌రెడ్డి సిఎం అయితే కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడిందన్నారు. మరి రాష్ట్రంలోని మిగితా 118 నియోజకవర్గాలు మీకు కనిపించడం లేదా ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

పార్లమెంటు ఎన్నికల్లో గుడ్డు పెట్టిన కెటిఆర్, గాడిద గుడ్డు అంటున్నారని సెటైర్లు వేశారు. మరి 33 జిల్లా పేర్లను బడ్జెట్‌లో చదవని మీరు కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ పెట్టినట్లు మిగితా పట్టణాలకు పెట్టని మీరు మాట్లాడే హక్కు లేదన్నారు. మీరంతా నై తెలంగాణ బ్యాచ్ అని, మేమంతా జై తెలంగాణ బ్యాచ్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోడి కట్టుబడి ఉన్నారన్నారు.

# విజన్‌లేని కెసిఆర్.. రాజకీయ విమర్శలు మానుకో

### హైదరాబాద్‌కు రూ. 10వేల కోట్లు ఎప్పుడైనా కేటాయించావా?

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** హుస్సేన్‌సాగర్ నీళ్ల కొబ్బరి నీళ్ళలెక్క చేస్తా అంటూ పిట్టకథలు చెబుతూ విజన్ లేని కెసిఆర్ వాస్తవికతకు దర్పం పట్టే విధంగా డిప్యూటీ సిఎం భట్టి ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి హితవుచెప్పారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేఖరుతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుతో హైదరాబాద్ అభివృద్ధికి 10వేల కోట్ల నిధులు కేటాయించారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ భాష్యం చెప్పారు. కెసిఆర్,కెటిఆర్‌లు ఇలాంటి బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్కను రేవంత్‌రెడ్డిని అభినందించాలని చెబుతూ హైదరాబాద్‌కు ఎప్పుడైనా బిఆర్ఎస్ ఇంత పెద్ద బడ్జెట్ పెట్టారా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్షనాయకుడు అధికారపార్టీ బడ్జెట్‌ను శభాష్ అంటే పార్టీ ఎమ్మెల్యేలు ఉండరనే భయంతో కెసిఆర్ విమర్శలు చేస్తున్నారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. మంచి చేస్తే తాము అభినందిస్తామని కెసిఆర్‌కు అంత పెద్ద మనసు ఉండదు అంటూ ఆయన విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాబడ్జెట్ పెట్టిందని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం ఇందులో కనపడుతుందని అన్నారు. హైదరాబాద్ ఇమేజ్ పెంచడానికి మునిసిపల్‌శాఖను ముఖ్యమంత్రి తన వద్ద ఉంచుకున్నాడని ఔటర్ రింగ్‌రోడ్ వైఎస్ హయాంలో వచ్చింది దీనితో జంటనగరాలు అభివృద్ధిచెందాయి ట్రాఫిక్ నియంత్రణ చేయడంసాధ్యమైంది .ఇప్పుడు రేవంత్ బడ్జెట్ మూలంగా డ్రైనేజి మురికివాడలలో మౌళిక వసుతు లకల్పించడానికి వీలవుతుందని ఆయన అన్నారు. పిట్టకథలుచెప్పడంలో కెసిఆర్ దిట్ట కాని పదేళ్ళలో హైదరాబాద్ ఏ మాత్రం అభివృద్ధి చేయకపోగా సెక్రటేరియట్ ముందురోడ్డు చిన్న వర్షంకు మునిగేలా చేశాడని దుయ్యబట్టారు.జిహెచ్ఎంసికి 3,065 కోట్ల రూపాయలు హెచ్ఎండిఏకు 500 కోట్లరూపాయలు మెట్రో పాత బస్తీకి రూ.500 కోట్లు కేటాయించారు సోనియా రాహుల్ నాయకత్వంలో 2024-25లో హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధిచెందేలా ప్రణాళికలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేస్తాడని ఆయన తెలిపారు.




శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## రాహుల్ గాంధీకి కొత్త నివాసం

**న్యూఢిల్లీ,జులై 26:** లోక్‌సభలో ఇండియా కూటమినేత రాహుల్‌గాంధీకి కేంద్ర ప్రభుత్వం కొత్తభవనంకేటాయించింది. సునేహ్రి బాగ్‌రోడ్‌లో బంగ్లా నంబర్-5ను ఆయనకు హౌస్‌కమిటీ ఆఫర్‌చేసింది అంతకుముందు బిజెపి చిత్రదుర్గ ఎంపి ఎ నారాయణస్వామి ఈ బంగ్లాలో ఉండేవారు. 2019లో సహాయ మంత్రిగా పనిచేసిన ఆయనకు 2024 ఎన్నికల్లోటికెట్ లభించలేదు. రాహుల్‌గాధీ గత ఏడాది పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్షపడి లోక్‌సభలో అనర్హత వేటు పడటంతో 12 తుగ్లక్‌రోడ్డులోని నివాసాన్ని ఖాళీచేసారు. అప్పటినుంచి తన తల్లి సోనియాగాంధీ ఉంటున్న 10 జన్‌పథ్‌లోనే ఆమెతో ఉంటున్నారు. కాగా ఇటీవలజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ యుపిలోని రాయ్‌బరేలి, కేరళలోని వాయనాడ్ రెండు నియోజకవర్గాల్లోను గెలిచారు. ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో వాయనాడ్ నియోజకవర్గానికి రాజీనామాచేసారు. అనంతరం లోక్‌సభ ప్రతిపక్షనేతగా ఎంపిక కావడంతో కేబినెట్‌ర్యాంకు హోదా లభించింది. దీనితో సునేహ్రిబాగ్‌రోడ్డులోని బంగ్లా నంబర్-5ను ఆయనకు హౌస్‌కమిటీ ఆఫర్‌చేసింది. అయితే రాహుల్ ఇంకా నిర్ణయం చెప్పాల్సి ఉంది. రాహుల్ సోదరి ప్రియాంకగాంధీ శుక్రవారం ఈ కొత్త బంగ్లాను పరిశీలించి వెళ్లినట్లు సమాచారం.

## నిరుపేద విద్యార్థికి సిద్దిపేట జిల్లా కలెక్టర్ చేయూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** సిద్దిపేట జిల్లాలోని కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బి.ఆర్యన్ రోషన్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల-కోహెడలో చదివి 10వ తరగతిలో 10/10 జిపిని సాధించారు. అలాగే ఎంతో కష్టపడి చదివి ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థ ఐఐటి తిరుపతిలో కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో సీటు సంపాదించిన అతనికి ఐఐటిలో చేరేందుకు పేదరికం అడ్డు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి... చదువుకునేందుకు తోడ్పాటు నందించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ రూ.45,500 విలువ చేసే హెచ్‌పి లాప్‌టాప్‌తో పాటు ఐఐటి ఫస్ట్ సెమిస్టర్ ఫీజు రూ.36,750ల చెక్కును రూపేనా జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగవాల్‌తో కలిసి ఆర్యన్ రోషన్‌కి అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోషన్ తండ్రి తన చిన్నతనంలోనే మరణించినా తల్లి రాజమణి రోజు కూలి చేసి తనను చదివించగా పట్టుదలతో చదివి ఐఐటిలో సీటు పొందినందుకు అభినందించారు. ఇలాగే ఐఐటి పూర్తి చేసుకుని అత్యున్నత శిఖరాలు అధిరోహించి చదువుకోవాలనే ఆసక్తిగల నిరుపేదలకు స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వని కెసిఆర్

### సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కార్ వ్యవసాయరంగానికి ఎన్నడు లేని విధంగా బడ్జెట్‌లో 25శాతం నిధులు కేటాయించిందని గతంలో కెసిఆర్ సర్కార్ రైతులను వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తారని తెలిపారు.త్వరలో రైతు కూలీల గుర్తింపు చేపడుతామని తెలిపారు. కెసిఆర్ గతంలో రైతుబంధు పేరు చెప్పి రైతుభీమా, సబ్సిడీయంత్రాలు సబ్సిడీ విత్తనాలు ఇవ్వకుండా రైతులను వంచించినదని ఆయన అన్నారు. రేవంత్ సర్కార్ వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆయన కొనియాడారు. దేశంలో ఇలాంటి బడ్జెట్ ఎక్కడకూడా ఉండకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఆగస్టు 15 తర్వాత డిఎ వెల్లడి!

### ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన వేం నరేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్. ఆగస్టు 15 తర్వాత ఉద్యోగులకు డిఏ ప్రకటిస్తామని,ఉపాధ్యాయ సమస్యలపై సంఘాలతో చర్చించిన అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి వెల్లడించారు. సిఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి శుక్రవారం ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపారు. రైతురుణమాఫీ పూర్తయిన వెంటనే ఆగస్టు 15 తర్వాత ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న డిఏ ప్రకటిస్తామని వెల్లడించారు. ఒకటా,రెండా అనేది ముఖ్యమంత్రి నిర్ణయిస్తారని పేర్కొన్నారు. యుయస్పీసీ,జాక్టో ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరగా... ముందుగా వేం నరేందర్‌రెడ్డితో చర్చించమని సూచించారు. ఆ మేరకు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో నేందర్‌రెడ్డి చర్చలు జరిపారు. బదిలీలు,పదోన్నతులు సజావుగా నిర్వహించినందుకు ప్రభుత్వాన్ని సంఘాల నాయకులు ముందుగా అభినందించారు. బదిలీలు,పదోన్నతుల్లో ఏర్పడిన సమస్యలపై అప్పీల్స్‌ను పరిష్కరించాలని కోరగా, పరిష్కరించమని అధికారులను ఆదేశిస్తామన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరగా, అప్పటికపుపడు డిజిపికి విషయం చెప్పి ఉపసంహరించమని కోరారు. అన్ని సంఘాలు చర్చించి ప్రాధాన్యతా క్రమంలో సమస్యల జాబితాను ఉమ్మడిగా రూపొందించి ఇస్తే మూడు జేఏసీల పక్షాన పరిమిత సంఖ్యలో ప్రతినిధులు,అధికారులతో సమావేశం నిర్వహించి సాధ్యాసాధ్యాలపై చర్చించిన తదుపరి ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు.

## దుర్గంచెరువులో దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

### ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానం



ఎం.బాలాజీ(ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 26, ప్రభాతవార్త:** రోజు మాదిరిగానే ఉత్సాహంగా కార్యాలయానికి వెళ్లిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తాను పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ సంస్థ నుంచి బయటకు వచ్చి దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేయగా, సాయంత్రానికి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియడం విషాదాన్ని నింపింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ముషిరాబాద్ గంగపుత్ర కాలనీలో నివాసం ఉండే ఎం.బాలాజీ(25) రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో గల సాఫ్ట్‌వేర్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే ఈనెల 24వ తేదీన ఉదయం 9.30కు ఇంట్లో నుంచి బయలుదేరి ఆఫీసుకు వచ్చిన బాలాజీ రోజంతా కార్యాలయంలోనే ఉన్నాడు. రోజు రాత్రి 9.30కు ఇంటికి చేరుకోవాల్సి ఉండగా, అర్ధరాత్రి వరకు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బాలాజీ స్నేహితులు, తెలిసిన వారిని విచారించగా ఫలితం లేకపోవడంతో 25వ తేదీన తెల్లవారుజామున రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు బాలాజీ పనిచేస్తున్న సంస్థకు వెళ్లి విచారించగా, 24వ తేదీన రాత్రి 8.30 గంటలకు తన ఫోన్‌ను టేబుల్ మీదనే పెట్టి కార్యాలయం నుంచి బయటకు వెళ్లినట్లు గుర్తించారు. సిసి కెమెరాలను పరిశీలించగా, ఐటిసి కోహినూర్ ఎదురుగా ఉన్న స్ట్రీట్ ఫుడ్ వీధిలో తిరిగిన బాలాజీ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జీ మీదుగా బ్రిడ్జీ కింద వైపు వెళ్లినట్లు గుర్తించారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు దుర్గం చెరువులో గాలింపు చేపట్టగా, శుక్రవారం సాయంత్రం దుర్గం చెరువు నీటిలో ఓ మృతదేహం కనిపించింది. మెడలో ఉన్న ఐడి కార్డు ఆధారంగా మృతుడు బాలాజీగా గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా బాలాజీ ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# 'పురుషోత్తముడు'లో అమ్ములుగా ఆకట్టుకుంటా



హీరోయిన్ హాసినీ సుధీర్

రాజ్‌తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్తసినిమా 'పురుషోత్తముడు'. ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్‌తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. 'ఆకతాయి, 'హమ్‌తుమ్' చిత్రాలలో ప్రతిభావంతమైన దర్శకుడిపేరు తెచ్చుకున్న రామ్ భీమన'పురుషోత్తముడు' సినిమాను రూపొందిస్తున్నారు.ప్రకాష్‌రాజ్, మురళిశర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్‌తో రూపొందిన ఈ సినిమా ఈ నెల 26న తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ప్రెస్ మీట్‌లో 'పురుషోత్తముడు' చిత్ర విశేషాలు తెలిపారు హీరోయిన్ హాసినీ సుధీర్. నేను మహా రాష్ట్ర అమ్మాయిని. హీరోయిన్ కావాలనేది. నా చిన్నప్పటి కల. ముంబైలో మోడలింగ్ చేశాను. తెలుగు సినిమాలు బాగాచూస్తూ పెరిగాను. అలా తెలుగు నేర్చుకున్నాను. నాని నా ఫేవరేట్ యాక్టర్. డైరెక్టర్ రామ్ భీమన పురుషోత్తముడు సినిమా అడిషన్‌కు పిలిచారు. అడిషన్ తర్వాత నన్ను సెలక్ట్ చేశారు. ఈ సినిమాలో సెలెక్ట్ అయ్యాక ఏడాది పాటు వర్క్ షాప్‌లో పాల్గొన్నాను. పురుషోత్తముడు చిత్రంలో నేను అమ్ములు అనే క్యారెక్టర్ చేశాను. అంతా అమ్ము అని పిలిస్తారు. తనొక బబ్లీ గర్ల్. పని చేయిస్తుంటుంది. హీరోతో కూడా పని చేయిస్తుంది. ఈ క్యారెక్టర్‌లో నటించడాన్ని ఎంజాయ్ చేశాను. నాకు తెలుగు మాట్లాడటం వచ్చినా చదవడం రాదు. రాజమండ్రి షెడ్యూల్ కోసం వెళ్లి ఫస్ట్ షూట్‌లో పాల్గొన్నప్పుడు ఇబ్బంది పడ్డాను. సీనియర్స్ కాబట్టి సపోర్ట్ చేశారు. రాజ్‌తరుణ్‌తో కలిసి నటించడం హ్యాపీగా వుంది. సెట్స్‌తన సపోర్ట్ అందించేవారు. మా డైరెక్టర్ భీమనకు థ్యాంక్స్ చెబుతున్నా. మా ప్రొడ్యూసర్స్ మమ్మల్ని అందరినీ ఒక ఫ్యామిలీ మెంబర్స్‌లా చూసుకున్నారు. నా మొదటి చిత్రంలోను చాలా మంది పెద్ద ఆర్టిస్టులతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నా. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ లాంటి స్టార్స్ కళ్లతోనే నటిస్తారు. నేనూ అలా నటించాలని అను కునేదాన్ని. పురుషోత్తముడు సినిమా కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్. మీరంతా కుటుంబంతో వెళ్లి చూడండి. ఈ సినిమాను ఒక ఆడియెన్‌గా చూసినప్పుడు హోల్‌సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే ఫీల్ కలిగింది. తెలుగు సినిమాల్లో తెలుగు హీరోయన్స్ తక్కువ మంది ఉన్నారు. తెలుగమ్మాయిని కాకున్నా తెలుగు మాట్లాడుతున్నందు వల్ల నన్ను ఇక్కడి అమ్మాయిలాగే చూస్తున్నారు. తెలుగు సినిమాల్లో హీరోయిన్స్‌ను అందంగా చూపిస్తారు. అందుకే నాకు తెలుగు సినిమా లంటే ఇష్టం. లవ్‌స్టోరీస్‌తో పాటు యాక్షన్ మూవీస్ కూడా చేయాలని ఉంది. ప్రస్తుతం కొన్ని సినిమాల ఆఫర్స్ వస్తున్నాయి. మీ అందరి సపోర్ట్ నాకూ, మా పురుషోత్తము సినిమాకు అందిస్తారని కోరుకుంటున్నా.

# 'ఆపరేషన్ రావణ్' ప్రీ రిలీజ్ ఈవెంట్

పలాస, నరకాసుర వంటి చిత్రాలకు హీరోగా మంచి పేరు తెచ్చుకున్న రక్షిత్ అట్లూరి నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ సినిమాలో రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్' ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషలో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆపరేషన్ రావణ్' సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ రిలీజ్ ఈవెంట్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి అతిథిగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైలాగ్ రైటర్ డార్లింగ్ స్వామి మాట్లాడుతూ, మనకు మంచి విషయాలు నేర్పించిన పుస్తకాలు, స్నేహితులే. వెంకట సత్య నాకు మంచి మిత్రులు. ఆయన సమాజంలో జరిగే విషయాలను కథగా మలచి సినిమా చేయాలనుకున్నారు. అలా 'ఆపరేషన్ రావణ్' తెరకెక్కించారు. ఈ సినిమా చూడలనే క్యూరియాటిసిటీని ప్రేక్షకుల్లో కలిగించారు. అట్లూరి మంచి నటుడు. ఈ సినిమాతో ఆయన నటుడిగా మరో మెట్టు ఎదిగాడని భావిస్తున్నాను. ఈ సినిమా విజయాన్ని అందుకోవాలని ఆశిస్తున్నానని అన్నారు. దర్శకుడు అనిల్ మాట్లాడుతూ, తండ్రి దర్శకత్వంలో కొడుకు హీరోగా నటించడం అనేది బాలీవుడ్ లో చూశాం. మన దగ్గర పూరి మాత్రమే అలా చేశారు. మా వెంటక్ సత్యగారికి ఇదొక కొత్త అనుభవం అని చెప్పొచ్చు. 'ఆపరేషన్ రావణ్' లో రక్షిత్ బాగా నటించాడు. ఎంటర్ టీమ్‌కు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. వెంకటసత్య వాళ్ల అబ్బాయిని హీరోగా పెట్టి తీయడం మామూలు విషయం కాదు. బాలీవుడ్‌లో ఇలా కొందరు ఫాదర్స్ సక్సెస్ అయ్యారు. రక్షిత్‌లో పట్టుదల అంకితభావం ఉన్నాయి. 'ఆపరేషన్ రావణ్' సినిమాతో మంచి పేరు తెచ్చుకోవాలి. టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. నటి శ్వేత మాట్లాడుతూ, 'ఆపరేషన్ రావణ్' సినిమాలో నేను లక్ష్మీ అనే క్యారెక్టర్‌ను చేశాను. ఇంత మంచి రోల్ ఇచ్చిన డైరెక్టర్ వెంకట సత్యకి థ్యాంక్స్. హీరో రక్షిత్‌తో నాకు కాంబినేషన్‌లుంటాయి. సినిమా చాలా బాగుంటుంది. మీరంతా మూవీని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. నటి శ్వేతాంజలి మాట్లాడుతూ, 'ఆపరేషన్ రావణ్' సినిమాలో ఇక మంచి ఎమోషనల్ రోల్ ఇచ్చారు దర్శకులు వెంకట సత్య. మా మూవీ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. డైలాగ్ రైటర్ లక్ష్మి లోహిత్ పూజిరి మాట్లాడుతూ 'ఆపరేషన్ రావణ్' సినిమా పని చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సత్యంకి థ్యాంక్స్. మన



దర్శకుడు వెంకట సత్య మాట్లాడుతూ, మా 'ఆపరేషన్ రావణ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా దర్శకులు మారుతి రావడం సంతోషంగా ఉంది. నేను, మా రక్షిత్ మూవీ కెరీర్‌లోకి రావడానికి మారుతే కారణం. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ సినిమాలో నాకు తోడుగా ఉన్న మా టీమ్ అందరికీ థ్యాంక్స్. హీరో తిరువీర్ మాట్లాడుతూ, పలాస సినిమాలో నేను రక్షిత్ కలిసి నటించాం. అప్పటి నుంచి మంచి ఫ్రెండ్స్‌గానే కొనసాగుతున్నాం. మారుతి పలాస టైమ్‌లో మాకు సపోర్ట్ చేశారు. ఆయకు థ్యాంక్స్.'ఆపరేషన్ రావణ్' సినిమాలు నేను రక్షిత్ కలిసి నటించాల్సింది. ఈ కథ విన్న తర్వాత నాకు గూస్ బంప్స్‌వచ్చాయి. మీ అందరికీ నచ్చే మూవీ 'ఆపరేషన్ రావణ్' అవుతుంది.తప్పకుండా చూడండి. హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ, నేను ఇండస్ట్రీలోకి రావడానికి డైరెక్టర్ మారుతే కారణం. ఆయన ఎప్పుడూ సపోర్ట్‌గా ఉంటాయి. ఆయనకు థ్యాంక్స్. చెబుతున్నా. 'ఆపరేషన్ రావణ్' సినిమాను మా నాన్నగారు ఎంతో బాగా డైరెక్టర్ట్ చేశారు. మా సినిమాకు పనిచేసిన ప్రతి టెక్నీషియన్ ఎంతోడెడికేట్‌గా వర్క్ చేశారు. రాధిక పర్ఫార్మెన్స్ చూస్తే మీరు ఎంతో ఎమోషనల్ అవుతారు. మాస్క్ మ్యాన్ ఎవరో కనిపెట్టి మాకు చెబితే సిల్వర్‌కాయిన్ ఇస్తామని చెప్పాం. సినిమాకి మంచి హైప్ ఏర్పడింది. తప్పకుండా 'ఆపరేషన్ రావణ్' చూడండి. థ్రిల్ ఫీలవుతారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, నేను ఆరు నెలల క్రితమే 'ఆపరేషన్ రావణ్' సినిమా చూశాను చాలా బాగుంది. ఆలోచనలే మన శత్రువులు నే కాన్సెప్ట్‌తో వస్తున్న మా మూవీచూడండి మీరంతా ఎంజాయ్ చేస్తారని అన్నారు.

# 'తిరగబడర సామీ' టైటిల్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వీ మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చితాన్ని నిర్మిస్తున్నారు.యూత్‌ని ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆకర్షించే సెంట్‌మెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. తాజాగా 'తిరగడబడరాసామీ' టైటిల్ సాంగ్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. కంపోజర్ జెబి ఈ సాంగ్‌ని పవర్‌ఫుల్‌గా ట్యూన్ చేశారు. సాయిచరణ్, లోకేశ్వర్ ఈదర, చైతు సత్సంగి వోకల్స్ ఎనర్జిటిక్‌గా వున్నాయి. సుద్ధాల అశోక్ ఏతజ చాలా పవర్‌ఫుల్ లిరిక్స్ అందించారు. ఈ సాంగ్‌లో తరుణ్ తరుణ్ మాస్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్ రఘుబాబు, అంకితఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. బస్వాపైడి రెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రం ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తారాగణం: రాజ్‌తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్ విజయ్, అంకితఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి. సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత: మల్కాపురం శివ కుమార్,బ్యానర్: సురక్ష్ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా, సంగీతం: జెబిఅండ్ భోలే షావలి, డీవోపీ: జవహర్ రెడ్డి యం.ఎన్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, ఆర్ట్: రవి కుమార్ గర్రం, ఫైట్స్: పృధ్వీ, కార్తీక్, లిరిక్స్: సుద్దాల అశోక్‌తేజ, శ్రీమణి, పీఆర్వో: వంశీ శేఖర్.





నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల

# ఆకట్టుకునే మూవీ 'విరాజి'

మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం 'విరాజి'. ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలెట్స్ తెలిపారు నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల. మా సంస్థలో నిర్మించిన రెండో చిత్రం విరాజి. వరలక్ష్మి శరత్‌కుమార్‌తో శబరి సినిమా చేశాం. ఇది పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ చేశాం. ఇప్పుడు వరుణ్ సందేశ్ హీరోగా విరాజి నిర్మించాం. సినిమా మహా మూవీస్, ఎమ్3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్‌హర్ష దర్శకత్వంలో టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచి విరాజికి మంచి రెస్పాన్స్ వస్తోంది. వరుణ్ సందేశ్‌లుక్‌తో పాటు ట్రైలర్‌కు ప్రేక్షకుల ఆదరణదక్కుతోంది. మా స్నేహితుడు సుకుమార్ ద్వారా దర్శకుడు ఆద్యంత్ హర్ష పరిచయం అయ్యారు. ఆయన కథ చెప్పిన విధానం ఆకట్టుకుంది. సెట్‌లో కూడా అంతే బాగా తెరకెక్కించాడు. వరుణ్ సందేశ్ గత సినిమా నింద మంచి రెస్పాన్స్ వచ్చింది. మా విరాజి సినిమాకు అడ్వాంటేజ్ అవుతుందని భావిస్తున్నాం. నేను కొత్త నిర్మాతను. నాకు అలా సపోర్ట్ చేసే హీరో ఉంటే బాగుంటుందని అనిపించింది. వరుణ్ సందేశ్ యూఎస్ నేపథ్యం ఉన్ పర్సన్ అతని డైలాగ్ డెలివరీ విధానం విరాజికి కలిసొచ్చిందని చెప్పొచ్చు. మన సొసైటీలో ఉన్న ఒక అంశాన్ని తీసుకుని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో విరాజి సినిమా నిర్మించాం. ఇందులో రఘు కారు మంచి, ప్రమోదినీ వంటి ఇతర ఆర్టిస్టులు ఉన్నారు. అయితే హీరో మెయిన్ క్రౌడ్ పుల్లర్ కాబట్టి అతని ఫొటోతోనే ప్రమోషన్స్ చేస్తున్నాం. వరుణ్ గెటప్ కూడా కొత్తగా వుంటుంది. ఈ నెల 2వ తేదీన మేమ ఆగస్టు 2రిలీజ్ అని అనౌన్స్ చేశాం. నెల రోజులుముందు ప్రమోషన్స్ పెట్టుకున్నాం. కొన్ని సినిమాలు ఆగస్టు 2న రిలీజ్ అని ప్రకటించాయి. మా సినిమాలో కంటెంట్ ఉంటే తప్పకుండా ఆదరణ పొందుతుంది అని మేము బిలీవ్ చేస్తున్నాం. విరాజిలో మంచి కంటెంట్ ఉంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ బాగుంటుందని అంటూనే నమ్మకం ఉంది ఏ రేంజ్ సక్సెస్ అనేది ఇప్పుడే చెప్పలేం. 100 మినిట్స్ మూవీ. యూవీ సర్టిఫికెట్ ఇచ్చారు. 100 థియేటర్స్ పైనే మా విరాజి సినిమా రిలీజ్‌కు వస్తోంది. మా సంస్థలో ప్రస్తుతం బిగ్‌బాస్ అమర్ దీప్, నటి సురేఖవాణి కూతురు సుప్రిత జంటగా ఓ మంచి లవ్, యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ చేస్తున్నాం. అది 50 పర్సెంట్ షూట్ కంప్లీట్ అయ్యింది. యేడాది చివరలో రిలీజ్ అనుకుంటున్నాం అని అన్నారు.

# 'క' మూవీ తెలుగు స్టేట్స్ రైట్స్ సొంతం

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'తెలుగు స్టేట్స్ రైట్స్ సొంతం చేసుకున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి. ఆయన ఈ సినిమాను 12 కోట్ల రూపాయలకు ఎన్ఆర్ఐ బేసిస్‌లో హక్కులు తీసుకున్నారు. ఈ సినిమా ఇతర భాషల థియేట్రికల్ నాన్ థియేట్రికల్ రైట్స్ డీల్ దాదాపు 18 కోట్ల రూపాయల దగ్గర క్లోజ్ అయ్యేలా ఉంది. దీంతో 30 కోట్ల రూపాయలపైనే 'క' సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ జరగడం విశేషం. 'క' సినిమా పట్ల ట్రేడ్ సర్కిల్స్‌లో ఏర్పడిన క్రేజ్‌కు ఈ డీల్ నంబర్స్ నిదర్శనంగా నిలుస్తున్నాయి. కంటెంట్ ఈజ్ కింగ్ అనే విషయాన్ని ఈసినిమా మరోసారి ప్రూవ్ చేస్తోంది. 'క' సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: శ్రీ వరప్రసాద్, డివోపి: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్: సామ్ సిఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రితికేష్ గోరక్, లైన్ ప్రొడ్యూసర్: కెఎల్ మదన్, సిఇఒ: రహస్య గోరక్, కాస్ట్యూమ్స్: అనూష పుంజ్ల, మేకప్: కొవ్వాడ రామ కృష్ణ, ఫైట్స్: రియల్ సతీష్,రామ్‌కృష్ణన్, ఉయ్యాల శంకర్, కొరియోగ్రఫీ: పొలాకి విజయ్, విఎఫ్ఎక్స్ ప్రొడ్యూసర్: ఎంఎస్ కుమార్, విఎఫ్ఎక్స్ సూపర్ వైజర్: ఫణిరాజా కస్తూరి, కో ప్రొడ్యూసర్: చింతా వినీషా రెడ్డి, చింతా రాజశేఖర్ రెడ్డి, ప్రొడ్యూసర్: చింతా గోపాలకృష్ణ రెడ్డి, పిఆర్ఓ:జీఎస్‌కెమీడియా, రచన దర్శకత్వం: సజీత్, సందీప్.



# పేరు మార్చుకున్న యంగ్ హీరో

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడిగా పలు సూపర్ హిట్ సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించారు ఆకాష్ పూరి. హీరోగా మారి ఆంధ్రా పోరి, మెహబూబా, రొమాంటిక్, చోర్ బజార్ వంటి విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ యంగ్ హీరో తన పేరు మార్చుకుంటున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఇకపై తన పేరును ఆకాష్ జగన్నాథ్‌గా పెట్టుకుంటున్నట్లు ఆయన పోస్ట్ చేశారు. కంటెంట్ ఉన్న మంచి కథలతో ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు ఆకాష్ జగన్నాథ్. త్వరలోనే ఆ సినిమాల వివరాలను ఆయన వెల్లడించనున్నారు. ఈ మధ్య ఆర్ సి ట్రెండ్ సెట్టర్స్ అనే క్లోత్ బ్రాండింగ్‌కు అంబాసిడర్‌గా వ్యవహరించారు ఆకాష్ జగన్నాథ్.



# 'మిస్టర్‌బచ్చన్' 'రెప్పల్ డప్పుల్' సాంగ్ రిలీజ్


మాస్ మహా రాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' మ్యూజిక్ ప్రమోషన్లు ఫస్ట్ సింగిల్ సితార్‌కు అద్భుతమైన రెస్పాన్స్‌తో చార్ట్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. మేకర్స్ సెకండ్ సింగిల్ రెప్పల్ డప్పుల్‌ను విడుదల చేశారు. ఇది ఫస్ట్ సింగిల్‌కి చాలా డిఫరెంట్‌గా వుంది. రెప్పల్ డప్పుల్ హైలీ ఎనర్జిటిక్ బీట్‌లతో కూడిన కంప్లీప్ మాస్ నంబర్. మ్యూజిక్ కంపోజిషన్, ట్యూన్‌లో ఈ మాస్ నంబర్‌ను మ్యాసీ బ్లాక్ బస్టర్‌గా మార్చేలా కంపోజ్ చేశారు మిక్కీజేమేయర్. ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా వుంది. సింగర్స్ అనురాగ్ కులకర్ణి, మంగ్లీ తమ స్పెషల్ వోలక్స్‌తో ఎక్స్‌ట్రార్డినరీగా పాడారు. కాసర్లశ్యామ్ లిరక్స్ ఈ ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ నంబర్ బీట్‌లను పెర్ఫెక్ట్ గా మ్యాచ్ చేశాయి. ఇది ప్రతి మాస్‌పార్టీ ప్లేలిస్ట్‌లో ఉండబోతుంది. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే డ్యాన్స్ ఫ్లోర్‌ని అదరగొట్టారు. ఇన్ఫెక్షియస్ ఎనర్జీతో, వైబ్రెంట్ స్పెస్‌లో సెట్ చేయడబిన డ్యాన్స్ నంబర్ డైనమిక్ బీట్‌లతో అదిరిపోయింది. రవితేజ స్మార్ట్‌గా కనిపించగా, భాగ్యశ్రీ బోర్సు తన మాస్ స్టెప్పులు, గ్లామర్‌తో ఆకట్టుకుంటుంది. ఈ మాస్ బ్లాక్‌బస్టర్‌కు భానుమాస్టర్ అమెజింగా కొరియోగ్రఫీ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాత. ఆయంక బోస్ సినిమా టోగ్రాఫర్ కాగా, ప్రొడక్షన్ డిజైన్ బహ్మకడలి. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న విడుదల కానుంది. తారాగణం: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతిబాబు, సచిన్ ఖేడేకర్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్‌శంకర్, నిర్మాత : టీజీ విశ్వప్రసాద్, సహ నిర్మాత: వివేక్‌కూచి భొట్ల, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సమర్పణ: పనోరమా స్టూడియోస్ అండ్ టి – సిరీస్ సంగీతం: మిక్కీమేయర్, డీవోపీ: అయనంక బోస్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మకడలి, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్‌షో, మేకప్ చీఫ్: ఐ శ్రీనివాస్ తదితరులు.





మిర్నాళిని రవి న్యూ లుక్

# బాడీలోషన్ రాస్తున్నారా?



ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలామంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అప్పుడే ఫలితం ఉంటుందంటున్నారు.

**కాస్త తడిగా ఉన్నప్పుడే...** ముఖానికి చర్మానికి క్రీమ్‌లు, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముదు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటుంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు.

**స్నానం చేసిన వెంటనే..** క్రీమ్ లేదా బాడీ లోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మ కణాలు తెరుచుకొని ఉంటాయి. కాబట్టి ఆ సమయంలో క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అది చర్మ గ్రంథుల్లోకి చేరి సులభంగా ఇంకుతుంది. అలాగే స్విమ్మింగ్ పూల్ ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీ లోషన్ రాసుకోవాలి. లేదంటే నీటలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది.

చర్మం ఉష్ణోగ్రతను బట్టి.. అలాగే చర్మం కాస్త ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు..**

+ పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంతరించుకోవడంతోపాటు పునరుతేనతజతం



అవుతుంది.

+. బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

+ అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి.

+గరుకుగా ఉండే చర్మ ఏ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయి. □

# ఒలింపిక్స్‌లో తొలిసారి అమ్మయిలు 50:50



త్వరలో జరగబోతున్న పారిస్-2024 ఒలింపిక్స్‌లో మహిళలు విజయం సాధించారు! అరె.. ఇంకా ఆ క్రీడలు మొదలే కాలేదు. అప్పుడే గెలుపు ఏంటనేగా మీ సందేహం? మీరు విన్నది నిజమే! ఈ ఒలింపిక్స్‌లో తొలిసారి 50:50 నిష్పత్తిలో అమ్మాయిలు, అబ్బాయిలు పాల్గొంటున్నారు. వందేళ్లగా మహిళలు చేస్తున్న పోరాట ఫలితమే ఈ జెండర్ న్యూట్రల్ ఒలింపిక్స్ విజయం. ప్రాచీన ఒలింపిక్స్‌లో ఆడవాళ్లకు ప్రవేశం లేదు. అది మగవాళ్ల శారీరక దారుఢ్యం ప్రదర్శించడానికే అనే భావన ఉండేది. 2016లో జరిగిన రియో ఒలింపిక్స్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఈ క్రీడల్లో 44శాతం మెడల్స్‌ని ఆడవాళ్లు గెలుచుకున్నారు. ఇవి విమెన్ గేమ్స్ అంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయి. 2012 లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో మాత్రమే మహిళలకు అన్ని ఆటల్లోనూ అవకాశం కల్పించారు. బాక్సింగ్‌లో మహిళలకు అవకాశం కల్పించడానికి 108 సంవత్సరాలు పట్టింది. ఒలింపిక్స్‌లో మహిళల ప్రాధాన్యం పెంచేందుకు 2016లో ఆలిస్ మిలియట్ ఫౌండేషన్‌ని స్థాపించారు.

అసాధ్యం అసలు వాళ్లు ఆడితే ఎవరు చూస్తారు? ఎవరికీ ఆసక్తి ఉండదు! వద్దే.. వద్దు..

నేను బతికున్నంతవరకూ ఆడవాళ్లని అడ్డుకుంటా.. సరిగ్గా ఇప్పటికి వందేళ్ల క్రితం ఇదే పారిస్ వేదికగా ఆధునిక ఒలింపిక్స్ పితామహుడు, ఫ్రెంచ్ విద్యావేత్త పియరీడి కూబెర్టిన్ ఆడవాళ్లు ఒలింపిక్స్‌లోకి రావాలను కున్నప్పుడు తన అభిప్రాయాన్ని ఇలా కచ్చితంగా చెప్పాడు. అనడమే కాదు, తను చని పోయేంత వరకూ శాయశక్తులా అడ్డుకున్నాడు కూడా. కానీ మరో ఫ్రెంచ్ క్రీడాకారిణి ఆలిస్ మిలియట్ సంకల్పం ముందు మాత్రం చిత్తుగా ఓడిపోయాడు.



అందుకే ఒలింపిక్స్‌లో అడుగుపెట్టాలనుకొనే ప్రతి అమ్మాయి ఆలిస్ మిలియట్ సంకల్పం ముందు మాత్రం చిత్తుగా ఓడిపోయాడు. అందుకే ఒలింపిక్స్‌లో అడుగుపెట్టాలనుకొనే ప్రతి అమ్మాయి ఆలిస్ మిలియట్‌కి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎందుకంటే ఆమె తన జీవితమంతా ఒలింపిక్స్‌లో మహిళల ప్రాధాన్యం పెరగాలని పోరాడింది.

**.అవమానం.. వివక్ష !.......** ఏథెన్స్‌లో తొలి ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి. అందులో మహిళా 'సున్నా'. ఆ తర్వాత 1900లో పారిస్‌లో జరిగాయి. ఇందులో కూడా కూబెర్టిన్ లాంటి వారు మహిళలని వద్దనే అన్నారు. వాళ్ల శరీరాలు ప్రదర్శించే వస్తువులు కాదని గగ్గోలు పెట్టారు. కానీ ఎంతోమంది ఆడవాళ్లు పోరాడితే అవకాశం ఇవ్వక తప్పలేదు. అలా తొలిసారి 22 మంది ఈ ఆటల్లో పాల్గొన్నారు. 997మంది మగవాళ్లు ఉంటే అందులో 2 శాతం మాత్రమే ఆడవాళ్లు ఉన్నారు. అది కూడా అన్ని ఆటల్లో ప్రవేశం లేదు. గోల్ఫ్, టెన్నిస్‌వంటి వాటికి మాత్రమే అవకాశం ఇచ్చారు. ఆ తరవాత ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగాయి. ఇందులో 300 మంది మహిళలకు అవకాశం వచ్చింది. అంటే 10 శాతం మందికి, ఒక్కసారిగా ఈ సంఖ్య పెరగడానికి ఆలిస్ మిలియట్ కూడా ఒక కారణం ఆమె పారిస్‌లోనే పుట్టినా పెళ్లయ్యాక, లండన్ వెళ్లిపోయింది. భర్త చనిపోవడం, లండన్‌లో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో తిరిగి పారిస్ వచ్చేసిది. అంతవరకూ స్టెనోగ్రాఫర్‌గా పనిచేసింది. అప్పుడప్పుడే ఆడవాళ్లు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ఆటలు అవసరం అని దృష్టిపెడుతున్న రోజులవి. అలా మాకూ ఆటల్లో అవకాశం కల్పించాలంటూ మిలియట్ ఉద్యమించింది. విమన్ ఒలింపియాడ్ పేరుతో అంతర్జాతీయ ఈవెంట్‌ని నిర్వహించింది. దీనిలో ఏడుదేశాలకు చెందిన మహిళా అథ్లెట్లు పాల్గొన్నారు. అలా మిలియట్ నుంచి ఒత్తిడి పెరగడంతో ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగిన ఒలింపిక్ క్రీడల్లో ఆడవాళ్లకు అవకాశం ఇవ్వాల్సి వచ్చింది. వాళ్లకోసం ప్రత్యేకించి రన్నింగ్ ట్రాక్‌ని తొలిసారి ఏర్పాటు చేశారు. కానీ ఏం లాభం? అది మగవాళ్ల సామర్థ్యానికి తగ్గట్టుగా ఉండటంతో చాలామంది ఆడవాళ్లు నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోలేక ట్రాక్‌లోనే కుప్పకూలారు. పైగా జడ్జీలంతా మగవాళ్లు. ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధం మొదలై మళ్లీ పరిస్థితి మొదలుకొచ్చినా క్రమంగా ఆర్చరీ, జావలిన్‌త్రో ఇలా ఒక్కో క్రీడకూ అవకాశం ఇచ్చుకుంటూ వచ్చారు. అలా ఫ్రెంచ్ నేలపై మిలియట్ కథని నేటికీ థియేటర్ గ్రూపుల్లో ప్రదర్శిస్తున్నారు. అకనకడి పిల్లలకు ఇదో స్ఫూర్తి పాఠం అయ్యింది. ఐఓసి(ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ) వచ్చిన తర్వాత క్రమగా మహిళల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ సంస్థ ఐరాస మహిళా విభాగంతో కలిసి వివిధ దేశాల నుంచి మహిళలు క్రీడల్లోకి రావడానికి కృషిచేసింది. అలా ఈ సారి మొత్తం 10,500 మంది క్రీడాకారులు ఉంటే అందులో 5250 మంది మహిళలు పాల్గొంటున్నారు. అలా మొదటిసారి జెండర్ న్యూట్రల్ గేమ్స్‌గా చరిత్ర సృష్టించబోతు న్నాయి.



ఒలింపిక్స్‌లో మహిళా ప్రాధాన్యం పెరగాలనుకున్న వారిలో నవాల్ ఎల్‌మౌతావాల్ ఒకరు. 'లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో మొరాకో నుంచి పాల్గొన్న ఒకే ఒక్క క్రీడాకారిణిని. నలభై ఏళ్లుగా ఆ విషయం నన్ను బాధిస్తూనే ఉంది' అనే నవాల్ ఐఓసి ప్రెసిడెంట్‌గా ప్రపంచ దేశాల నుంచి మహిళలను సంఖ్య పెంచడానికి ఎన్నో విధాలుగా కృషి చేశారు. □

# చినుకుల్లో ఫ్యాబ్రిక్ డ్రెస్



ఎండల నుంచి ఉపశమనంగా లేత రంగులూ, కాటన్ దుస్తులూ వేసుకుంటాం. చలిని తట్టుకునేందుకు ముదురు వర్ణాలు, లేయర్‌న డ్రెస్‌లు, ఉన్ని కోట్లు వంటివాటికి ప్రాధాన్యం ఇస్తాం. వానాకాలం వచ్చే సరికి మాత్రం చినుకులకు భయపడి పక్కన పెట్టేస్తాం. ఫ్యాషన్లనీ రంగుల్నీ పట్టించుకోం. గొడుగో, రెయిన్‌కోటో వేసుకుని కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లాల్సిందే. అలాంటివారికి స్టైల్‌తో పాటు సౌకర్యాన్నీ అందించే చిట్కాలివి.

ఈ కాలంలో వర్షంలో తడిసినా త్వరగా ఆరిపోయే ఫ్యాబ్రిక్ డ్రెస్‌లను ఎంచుకోవాలి. ఖాదీ, క్రేప్ సిల్క్, షిఫాన్, సింథటిక్ వస్త్రంతో తయారుచేసిన దుస్తులను వాడటం మంచిది. అలానే, లేయర్డ్ ప్యాటర్న్‌వి కాకుండా కాస్త తేలిగ్గా ఉండేవాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాకాలంలో సౌకర్యంగా ఉండటమే కాదు. సింపుల్‌గా, స్టైలిష్‌గా కనిపించేలా వాటిల్లో ట్రెంచ్ కోట్ ఒకటి. దీనిన జీన్స్ మీదకు జత చేసుకుంటే మీ లుక్కే మారిపోతుంది. అలానే ఫుల్ లెంత్ జీన్స్, లాంగ్ గౌన్‌లు వంటివాటిని వేసుకోకపోవడమే మంచిది. బదులుగా కాఫ్‌లెంత్, నీలెంత్ స్కర్టులు, ప్యాంటులు ఎంచుకుంటే మేలు. ఎంత గొడుగు పట్టుకెళ్లినా చినుకులకు ఎంతో కొంత తడవాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఒంటికి అతుక్కుపోయే దుస్తులను ధరిస్తే.. ఆ తేమ కారణంగా బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఇబ్బంది పెట్టొచ్చు. అలానే, కాటన్ వస్త్రాలు తడిస్తే ఓపట్టాన ఆరవు. దుస్తులూ వాసన వస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. ప్యాంటుల్లో చుడీ, పటియాలా వంటివి అసౌకర్యంగా ఉంటాయి. బదులుగా కాఫ్‌లెంత్ పలాజో, లెగ్గింగ్స్ వంటివి చక్కటి ఎంపిక. ట్రెంచ్ కోట్లు, వైడ్ లెడ్ ట్రౌజర్లు, మిడీస్, మ్యాక్సీ, కోఆర్డ్ సెట్స్ వంటివీ వేసుకోవచ్చు. అయితే, ఏవి ఎంచుకున్నా పారదర్శకంగా ఉండేవి మాత్రం వాడొద్దు.

**.. కంటికింపుగా...**

వర్షాకాలంలో మబ్బులూ, చిరుజల్లులతో వాతావరణం కాస్త డల్‌గా ఉంటుంది. అందుకు తగ్గట్లే మనలోనూ కాస్త చురుకుదనం తగ్గుతుంది. ఆ ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వేసుకునే దుస్తులు కాస్త కలర్‌ఫుల్‌గా ఉండేలా చూసుకోండి. ఇవి మనసును ఉల్లాసంగా ఉంచుతాయి. వేసవిలో లేత రంగులు వాడేశాం కాబట్టి మరీ ముదురు ఛాయల జోలికి పోకుండా కాస్త కాంతిమంతంగా ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వండి. మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి.మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి. ఆకుపచ్చ విషయానికి వస్తే మింటీ పేస్టల్స్ నుంచి ముదురు ఆకుపచ్చ వరకూ అన్ని టోన్‌లూ ఈ కాలానికి చక్కటి ఎంపిక. □



# గుమ్మడికాయ పుడ్డింగ్



**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు-4 కప్పులు, నెయ్యి-4 టేబుల్ స్పూన్లు, చిక్కటి పాలు, పంచదార-ముపానవు కప్పు చొప్పున, యాలకుల పొడి-పావు చెంచా, కుంకుమ పువ్వు-కొద్దగా, బాదం, పిస్తా, కిస్‌మిస్, జీడిపప్పులు-అనీనన కలిపి అర కప్పు.

**తయారీ :** బాదం, పిస్తా కిస్‌మిస్, జీడిపప్పులను నేతిలో వేయించి పక్కన ఉంచాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి, గుమ్మడికాయ ముక్కలను మూడు నిమిషాలు వేయించాలి. పచ్చి వాసన పోయాక.. పాలు పోసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత ముక్కలను పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. అందులో పంచదార వేసి, రెండు నిమిషాల పాటు కలియ తిప్పుతూనే ఉండాలి. దగ్గరగా అయ్యాక మిగిలిన నెయ్యి, యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్, కుంకుమ పువ్వు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అంతే..రుచికరమైన గుమ్మడికాయ పుడ్డింగ్ రెడీ. దీన్ని గిల్ఫ్ ఫిర్‌దౌస్ అని కూడా అంటారు. అంటే స్వర్గంలో చిన్న తునక అని అర్థం. □

# ఆకలి లేకపోవడం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఆహారం పట్ల ఆసక్తి లేకపోవడం, తినడానికి వికారంగా ఉండడం, తినాల నిపించకపోవడాన్ని 'ఆకలి మాంద్యం' లేదా 'అనోరెక్సియా' అంటారు. ఇది తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు.

**కారణాలు :** వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, హార్మోన్ల అసమానత, సరైన మానవ సంబంధాలు లేకపోవడం, బలహీన పరిచే అనారోగ్యాలు చెడుగా తినే రుగ్మతలు, మందులు, జింక్, మెగ్నీషియం విటమిన్ల లోపం, చిలగడ దుంపలు, బాదం ఎక్కువ తిన్నా, కాఫీ, టీ, అలవాట్లు, కేన్సర్స్, థైరాయిడ్, షుగర్, గుండె, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, కిడ్నీ, కాలేయ వ్యాధులు, క్షయ, హెపటైటిస్, మెనింజైటిస్, గ్యాస్ ట్రబుల్ ఆంటిబయాటిక్స్ ఎక్కువగా వాడడం, ఆల్కహాల్, ధూమపానం, మార్ఫిన్, డ్రగ్స్, గంజాయి, గుట్కా, పాన్‌పరాగ్ వంటి చెడు అలవాట్లు, కోమ్ థరపీ మందులు, విష ఆహారం, ఎలర్జీలు, శస్త్ర చికిత్సచేయించుకున్న తర్వాత, న్యూరాల్జియా నొప్పులు, పిఎమ్ఎస్, సిఓపిడి. బహిష్టు లోపాలు. జలుబు, వృద్ధ్యాపం, కడుపులో కొంకి, నులి పరుగులుండడం, రక్తహీనత, నాగరికత, బద్ధకంతో ఏ పని చేయకపోవడం, పోషకాహార లోపం, నిరుత్సాహం, ఆత్రుత, విసుగు, స్ట్రెస్, భయం, నిరాశ, కోపం, పగ, ద్వేషం, అసూయ, డిప్రెషన్, నర్వస్‌నెస్ వంటి ఆనసిక సమస్యలు, లెప్టిన్ హార్మోన్ ఎక్కువ ఆకలి తగ్గుతుంది.

**లక్షణాలు:** అలసట, ఏ పని చేయాలనిపించకపోవడం, బరువు తగ్గడం, గుండె రేటు ఎక్కువగా ఉండడం, జ్వరం, చిరాకు, విటమిన్ల పోషక లోపం ఉండడం, కడుపునొప్పి, దగ్గు, శ్వాస సరిగా ఆడకపోవడం, నీరసం, వికారం, తరుచు అనారోగ్యం, ఆకలి లేనట్లు భావించడం, ఆహారం పట్ల విరక్తిగా ఉండడం, కళ్ళు తిరగడం, గందరగోళంగా ఉండడం, చలికి వేడికి తట్టుకోలేకపోవడం, కొంచెం తినగానే కడుపు నిండినట్లుండడం పొట్ట ఉబ్బరం, మల బద్ధకం, శరీరంలో నీరు చేరడం, మూడ్ ఛేంజ్స్ వంటి లక్షణాలుంటాయి. **నిర్ధారణ పరీక్షలు :** రక్త, మల, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రే, కిడ్నీ, లివర్, థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్స్, ఇసిజి, సిటి, ఎమ్‌ఆర్ఐ స్కానిష్ ద్వారా అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయవచ్చు. **కాంప్లికేషన్స్ :** పోషకాహారలోపం, అలసట, రోగనిరోధక వ్యవస్థ తగ్గడం, ఎముకల నొప్పులు, మలబద్ధకం, డీ హైడ్రేషన్, బరువు తగ్గడం, నిద్రలో మార్పులు, రక్తహీనత, కండరాల నిస్సత్తువ, గాయాలు త్వరగా మానకపోవడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **జాగ్రత్తలు -హోమియో చికిత్స :** సహజంగా ఆకలిని పెంచే విధంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. తరుచుగా కొద్ది కొద్దిగా 6-8 సార్లు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని టైమ్ ప్రకారం తీసుకోవాలి. సోంపు మెంతుల టీ, అల్లంటీ, తులసి టీ, పిప్పరమెంట్ టీ తీసుకోవచ్చు. దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ధనియాలు, పుదీనా వాడడం వల్ల పొట్ట ఉంబ్బరం తగ్గి ఆకలి పెరుగుతుంది. కొత్తిమీర రసం గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌ని ప్రేరేపించి ఆకలిని పెంచుతుంది. వాము, జీలకర్ర, ఆవాలు, నల్లఉప్పు, నెయ్యి, కొబ్బరి నీళ్ళు వల్ల లాలాజలం, జీర్ణరసాలు ఎక్కువై ఆకలిని కల్గిస్తుంది. ఫిష్ ఆయిల్, సప్లిమెంట్స్, మజ్జిగ, ఇంగువ, బి కాంప్లెక్స్ విటమిన్లు, తాజాపండ్లు, నానబెట్టిన గింజలు, కొబ్బరి, నువ్వులు, చిక్కీలు తీసుకోవచ్చు. భోజనానికి అరగంట ముందు నీళ్లు త్రాగడం, 4-5 కర్జురాలు, 2-3 యాలకులు నమిలి మ్రింగాలి. పెరుగులో తురిమిన పచ్చి ముల్లంగిని తినాలి. ద్రాక్ష, ఆపిల్, బ్లాక్ బెర్రీ, బొప్పాయి, దానిమ్మ, గూస్బెర్రీ వంటి ఆకలిని పెంచే పండ్లని తీసుకోవచ్చు. ఆకలి లేదనపుడు తినమని బలవంతం చేయకూడదు. కలిసి భోజనం చేయాలి. డీహైడ్రేషన్ లేకుండా గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం, తేనె వేసుకొని త్రాగడం మంచది. ఎక్కువగా స్వీట్స్, ఉప్పు ఉన్న జింక్ ఫుడ్ తినరాదు. రిలాక్స్‌గా నమిలి ఆహారాన్ని తీసుకోవాలి.

**హోమియో చికిత్స: ఆల్ఫాల్ఫా:** ఆకలి ఉండదు. బరువు తగ్గుతారు. కృశించిపోతారు. నీరసం, అలసట ఉన్నప్పుడు దీని వాడితే మానసింగా శారీరకంగా మేలు కల్గుతుంది.

**చైనా:** గ్యాస్ ట్రబుల్ వల్ల పొట్ట ఉబ్బరించి ఆకలి ఉండదు. దీర్ఘకాలిక వ్యాధులతో (మలేరియా, హెపటైటిస్, గాల్‌స్టోన్స్) ఆకలి తగ్గిన వారికిది మంచి మందు.

**సోరినం :** తరుణ వ్యాధుల అనంతరం ఆకలి తగ్గి, నీళ్ళు దప్పిక, నీరసం ఉన్న వారికిది మంచి మందు.

**ఇగ్నేషియా:** డిప్రెషన్, విచారం, దిగులు, వత్తిడితో ఆకలి తగ్గి ఎవ్వరితో కలవక, శారీరక, మానసిక నిస్సత్తువతో బాధపడేవారికిది మంచి మందు. **సెపియా:** హార్మోన్ల, ఇంబాలెన్స్, బహిష్టులోపాల వల్ల ఆకలిలేక బాధపడే వారికిది మంచి మందు. □

# మహిళలకు జింక్ అవసరం

మహిళల ఆరోగ్యానికి అవసరమయ్యే కీలక పోషకాల్లో జింక్ ఒకటి.. మరి దీని వల్ల ప్రయోజనాలేంటి? ఇది ఎందులో దొరుకుతుంది? తెలుసుకుందామా..

+ జింక్ గాయాల్నీ, వాపుల్నీ తగ్గిస్తుంది. ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. చర్మ కణాల పునరుద్ధరణకు సాయపడుతుంది. వ్యాధినిరోధక వ్యవస్థ బలంగా పనిచేసేలా చేస్తుంది. తెల్ల రక్తకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ప్రధాన పాత్ర పోషిస్తుంది.

+ జింక్ ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్‌ల ఉత్పత్తిలో



ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రోస్థా గ్రంథిని అద్దుకుని గర్భాశయానికి రక్తసరఫరా సరిగ్గా జరిగేలా సాయపడుతుంది. ఫలితంగా నెలసరి సమయంలో వచ్చే నొప్పులు తగ్గుతాయి.


+ జింక్ అండాల పనితీరుని మెరుగుపరిచి పునరుత్పత్తి సామర్థ్యాన్నీ పెంచుతుంది. గర్భం దాల్చిన మహిళలో పాటు కడుపులోని పిండం ఆరోగ్యానికి రక్షణగా ఉంటుంది. మెదడు ఆరోగ్యాన్నీ, ఎముక బలాన్నీ పెంచుతుంది. రక్తంలో చక్కెర నిల్వల్ని సమన్వయపరుస్తుంది.

**ఎందులో దొరుకుతుంది.....** చిక్కుళ్లు, వేరుశనగ, శనగలు, గుమ్మడి, పుచ్చ గింజలు,కాయధాన్యాలు, బీన్స్ మొదలైన వాటి నుంచి సరిపడా జింక్ లభిస్తుంది. రోజూ కొన్ని బాదం, జీడిపప్పుల్ని నానబెట్టుకుని తినడం వల్ల శరీరానికి ఈ పోషకం తగినంతగా అందుతుంది. అలానే పొద్దుతిరుగుడు విత్తనాలు, చికెన్, సోయా, పుట్టగొడుగులు, గుడ్డు, బంగాళాదుంప, క్యారెట్, బీట్‌రూట్, చిలగడదుంపలు..వంటి వాటిల్లోనూ పుష్కలంగా ఉంటుంది. □

# వాల్మీకి మదిలో..

ఆధ్యాత్మికం

వాల్మీకి మహర్షికి తన ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడిపై ఎంత పూజ్యభావమో ఆ అవతారపురుషుడు ఆవిర్భవించిన అయోధ్య అంటే కూడా అంతే ఆరాధనా భావం. అందుకే తన రామాయణ బాలకాండలో ఆ నగరాన్ని అమోఘంగా కీర్తించాడు. ప్రజారంజకరమైన పాలనకే కాదు పారమార్థిక చింతనకు కూడా నెలవైన ఆ నగరం సనాతన భారతీయ సాంస్కృతిక సందపకు పెట్టని కోటలాంటిది.



ఆ భావనతోనే వాల్మీకి మహర్షి 'యోద్ధుం అశక్యా ఇతి అయోధ్య.. జయించటానికి వీలు కానిది అయోధ్య' అని శ్లాఘించాడు. అంతేకాదు తన అంతరంగాన్నే అయోధ్యగా చేసుకుని ఆ ఆజాను బాహుణ్ణి అందులో ప్రాణప్రతిష్ఠ చేసుకున్నాడు. రామాయణ కాలం ప్రకారం అయోధ్య పొడవు 12, వెడల్పు 3 యోజనాలు. అప్పట్లో దాదాపు 7 వేల కిలోమీటర్లు. వాల్మీకి అయోధ్యను రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఇలా అన్ని రంగాల్లోనూ ఆదర్శప్రాయం అంటూ అభివర్ణించాడు. కేవలం శ్రీరాముణ్ణి, ఆయన అవతరించిన అయోధ్యను ఆరాధించటమే కాదు.. ఆ గుణగణాలను అనుసరించటం ప్రధానమని చెప్పకనే చెప్పాడు. భౌగోళికంగా కాదు భక్తిభావంతో అయోధ్యను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. అప్పుడే దర్శనభాగ్యం లభిస్తుందంటారు తాత్వికులు. □

# ఇంటి కాలుష్య నివారణ కోసం..

కాలుష్యం ఇప్పుడు బయట కాదు. ఇంట్లోనే తిష్ట వేస్తుందంటున్నారు శాస్త్రవేత్తలు. గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, కార్పెట్, ఎయిర్ కండిషనర్, ఫ్రిజ్, పెయింట్లు.. ఇవన్నీ కాలుష్యాన్ని వెద జల్లుతున్నాయని చెబుతున్నాయి. కొన్ని నగరాల్లోనైతే బయటికన్నా ఇంట్లో ఐదురెట్లు ఎక్కువగా కలుష్యం ఉంటోందట. జలుబూ దగ్గుల నుంచీ ఉబ్బసం దాకా పలు సమస్యలకి ఇది దారితీస్తోందట. వీటికి విరుగుడుగా కొందరు ఇళ్లలోనే ఎయిర్ ప్యూరిఫయర్‌లుకొంటున్నారుకానీ. ఓ చిన్న మొక్కనే అలా ఎయిర్ ప్యూరిఫయర్‌గా మారిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ ప్యారిస్‌కి చెందిన పరిశోధకులకి. ఇందుకోసం ఓ మనీప్లాంట్‌ని ఎంచుకుని దానికి జన్యుమార్పు చేశారు. మనకి మంచి చేసే బ్యాక్టీరియాకి ఆశ్రయమిచ్చేలా ఆ మొక్కని మార్చారు. ఆ బ్యాక్టీరియా గాలిని కాలుష్య కారకాల్ని తింటూనే బతుకు తాయట. అలా మామూలు మొక్కకన్నా వెయ్యిరెట్లు ఎక్కువగా కాలుష్యాన్ని పీల్చి గాలిని శుభ్రం చేస్తాయన్నమాట.



ప్యారిస్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ మొక్కని ఆవిష్కరించడంతోనే ఊరుకోలేదు. దానితో నియోప్లాంట్స్ అనే స్టార్టప్‌ని పెట్టి అలాంటి మొక్కల్ని విక్రయిస్తున్నారు కూడా ! □

# విశ్వ క్రీడల్లో తెలుగు తేజాలు



## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి 8 మంది

**న్యూఢిల్లీ:** పారిస్‌లోని సెన్ నదిపై అట్టహాసంగా ప్రారంభమైన ఒలింపిక్స్-2024లో తెలుగు తేజాలు వెలుగులు వెదజల్ల నున్నాయి. ఒలింపిక్స్ చరిత్రలో స్టేడియంలో కాకుండా ఆరుబయట నదిలో ఓపెనింగ్ సెర్మనీని నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుండి 16 క్రీడాంశాల్లో 69 పతక ఈవెంట్లలో 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరిలో 70 మంది పురుషులు, 47 మంది మహిళ అథ్లెట్లు ఉన్నారు. ప్రపంచ వేదికపై భారత్ ఖ్యాతిని మరింత చాటాలని వీరంతా పట్టులతో ఉన్నారు. కాగా భారత్ నుండి పాల్గొన్న అథ్లెట్లలో 8 మంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావడం విశేషం. వీరు బరిలోకి దిగి ఒత్తిడి అధిగమిస్తే చాలు పతకం సాధించడం ఖాయమే. తెలుగు తేజాల్లో భారత్ స్టార్ షట్లర్ పివీ సింధు హ్యాట్రిక్ ఒలింపిక్ పతకంపై కన్నేసింది. హైదరాబాద్‌లో పుట్టిన సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన ఈమె ఈ సారి కూడా పోడియంపై చోటే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. అయితే ఇటీవల జరిగిన కామెన్వెల్త్ గేమ్స్‌లో గాయపడిన సింధు పునరాగమనంలో గొప్పగా రాణించ లేకపోతోంది. కానీ పారిస్‌లో తన సత్తా చాటి పతకాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. ఇక బ్యాడ్మింటన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పు గోదావరికి చెందిన సాత్విక్‌పై ఎన్నో ఆశలు ఉన్నాయి. చిరాగ్ శెట్టితో కలిసి ఈ సీజన్‌లో ఎన్నో సంచలనాలను సృష్టించాడు. కామెన్వెల్త్‌లో డబుల్స్ విభాగంలో సాత్విక్-చిరాగ్ జోడీ స్వర్ణం, వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, ఫ్రెంచ్ ఓపెన్‌లో తొలి సూపర్-750 సిరీస్ టైటిల్‌తో పాటు, ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 సిరీస్‌ను ఈ జోడీ నెగ్గింది. ఈ క్రమంలో పారిస్‌లో పతకమే లక్ష్యంగా ఈ జోడీ బరిలోకి దిగుతోంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ పారిస్ ఒలింపిక్స్‌లో పతకమే ధ్యేయంగా బరిలోకి దిగుతోంది.

బాకింగ్స్‌లో రెండు సార్లు వర్ద్ ఛాంపియన్‌గా నిలిచింది. కామెన్వెల్త్‌లో స్వర్ణంతో పాటు, ఆసియా క్రీడల్లో బ్రాంజ్ మెడల్‌ను సాధించింది. అలాగే టేబుల్ టెన్నిస్‌లో హైదరాబాద్‌కు చెందిన ఆకుల శ్రీజ పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచింది. డబ్ల్యూటీటీ కంటెండర్ సింగ్స్ టైటిల్ సాధించిన తొలి భారత్ టీటీ ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్, డబుల్స్ ఈవెంట్స్‌లలో పోటీ పడుతోంది.

మరో హైదరాబాదీ అమ్మాయి ఈషా సింగ్ షూటింగ్ విభాగంలో పోటీపడుతోంది. ఇక 100 మీటర్ల హర్డిల్స్‌లో ఎపిలోని విశాఖపట్నంకు చెందిన యర్రాజి జ్యోతి బరిలోకి దిగుతోంది. ఒలింపిక్స్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో పోటపడుతున్న తొలి భారత అథ్లెట్‌గా ఆమె రికార్డులకు ఎక్కింది. ఆసియా, అంతర్జాతీయ పోటీల్లో 10 పతకాలు, రెండు కామన్వెల్త్ పతకాలు, జాతీయ పోటీల్లో 10 పతకాలను సాధించింది. 4+400 రిలే ఈ వెంట్‌లో ఎపిలోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన దండి జ్యోతిక శ్రీ భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. రెండు అంతర్జాతీయ పతకాలు, ఆరు జాతీయ పతకాలు సాధించింది.

కాగా ఎపి లోని విజయవాడకు చెందిన ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ గత ఏడాది ఆసియా క్వాలిఫయర్స్‌లో సత్తాచాటి ఒలింపిక్స్ బెర్తు పట్టేశాడు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్నాడు. ఆర్చరీలో దేశానికి తొలి పతకం లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాడు.



## మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌కు టీమిండియా

### 10 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా టి20 కప్-2024లో టీమిండియా హవా కొనసాగుతోంది. గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలతో అజేయంగా నిలిచిన భారత్ మహిళల జట్టు సెమీ ఫైనల్లోనూ అదే జోరును కొనసాగించింది. డంబ్లా వేదికగా శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను భారత్ చిత్తుగా ఓడించింది. 10 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్‌కు దూసుకెళ్లింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని హర్మన్ ప్రీత్ కౌర్ సేన 11 ఓవర్లలోనే ఒక్క వికెట్ కోల్పోకుండా 83 పరుగులతో ఛేదించింది. ఓపెనర్లు స్మృతి మంధాన 39 బంతుల్లో 55 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో చెలరేగింది. ఇక షఫాలీ వర్మ 28 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు చేసి మ్యాచ్‌ను ముగించింది. ఇక బంగ్లా పతనాన్ని శాంచిన బౌలర్ రేణుకా సింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. కెప్టెన్ నిగర్ సుల్తానా 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్లు దిలారా అక్తర్ 4 బంతుల్లో 6 పరుగులు, ముర్షిదా ఖతున్ 9 బంతుల్లో 4 పరుగులు, ఇషామ్ తంజిమ్ 10 బంతుల్లో 8 పరుగులు, రుమనా అహ్మద్, రబియా ఖతున్ చెరో ఒక్కొక్క పరుగు, రితు మోని 5 పరుగులు, షోర్మా అక్తర్ 19 పరుగులు చేయగా, నహిదా అక్తర్, మర్ఫా అక్తర్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటయ్యారు.

టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులకే బంగ్లాదేశ్ జట్టు కుప్పకూలింది. రేణుకా సింగ్, రాధా యాదవ్ చెరో 3 వికెట్లు, పూజా వస్త్రకార్, దీప్తి శర్మ తలో 1 వికెట్ పడగొట్టారు. కాగా ఈ టోర్నీలో ఓటమి లేకుండా దూసుకెళుతున్న టీమిండియా తాజా విజయంతో ఫైనల్‌లో అడుగు పెట్టింది. ఇక రెండో సెమీఫైనల్ విజేతతో టీమిండియా ఆదివారం ఫైనల్‌లో తలపడనుంది.

# ఆటగాళ్ల కొనుగోలు బడ్జెట్ రూ.130 కోట్లు!




### రిటైన్ చేసుకునందుకు 6 గురికి మాత్రమే ఛాన్స్

### 31న ఫ్రాంచైజీలతో బిసిసిఐ భేటీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 మెగా వేలం మరి కొద్ది నెలల్లో జరగనుంది. ప్రతీ మూడేళ్లకు జరిగే ఈ మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలుకు ఫ్రాంచైజీల బడ్జెట్‌ను 120 నుండి 130 కోట్ల రూపాయల వరకూ పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. దీంతో పాటు ఆటగాళ్ల రిటైన్ల సంఖ్య, వేలం కాల పరిమితి తదితర అంశాలపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక మార్పులు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ మేరకు వీటికి సంబంధించిన డిమాండ్లను ఇప్పటికే ఫ్రాంచైజీలు బిసిసిఐ ముందుంచాయి. ఈ నేపథ్యంలో వీటిపై చర్చించేందుకు ఈ నెల 31వ తేదీన ఫ్రాంచైజీలతో బిసిసిఐ సమావేశాన్ని నిర్వహించనుంది. ఇందులో మొత్తం 10 ఫ్రాంచైజీ యజమానులు పాల్గొనున్నారు. ఈ సమావేశ ఎజెండాను ఇప్పటికే ఫ్రాంచైజీల నిర్వాహకులకు పంపించింది. ఈ సమావేశం జరిపే వేదిక ఇంకా ఖరారు కానప్పటికీ ముంబయిలోని వాంఖడే స్టేడియం కాంప్లెక్స్‌లోని బిసిసిఐ ప్రధాన కార్యాలయం క్రికెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసే వీలుంది. కాగా 2022లో మారిన నిబంధన ప్రకారం ఐపీఎల్ 2018 మెగా వేలం సమయంలో ఫ్రాంచైజీలు 5 గురు ఆటగాళ్ల వరకూ రిటైన్ చేసుకో వచ్చు. ఇందులో వేలం నుండి నేరుగా 3 గురు ఆటగాళ్లను, మిగిలిన ఇద్దరిని రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డ్‌ను ఉపయోగించి తీసుకోవచ్చు. అయితే 2022లో గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలు కొత్తగా ప్రవేశించాయి. దీంతో నిబంధనల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఆర్‌టీఎం కార్డ్ ఆప్షన్ తొలగించారు. కేవలం 4 గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. అయితే ఇప్పుడు ఈ సంఖ్యను 8 మందికి పెంచాలని తాజాగా ఫ్రాంచైజీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ రిటైన్ చేసుకునే ఆటగాళ్ల సంఖ్యను 5 లేక 6 గురికి పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఫ్రాంచైజీలు డిమాండ్ చేస్తున్నట్లు ప్రతీ జట్టుకు 8 మంది ప్లేయర్లను ఉంచుకునే అవకాశం ఇస్తే ఇతర దేశాలు, భారత్‌కు చెందిన 80 మంది బెస్ట్ ప్లేయర్లు వేలం భాగం అయ్యే అవకాశాలు ఉండవు. దీంతో మెగా వేలంపై ఆసక్తి పోయే వీలుందని బిసిసిఐ భావిస్తోంది. అలాగే ఈ సమావేశంలో ఫ్రాంచైజీల బడ్జెట్‌ను పెంచే వీలుంది. గత వేలంలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్ వరుసగా 24.75 కోట్ల రూపాయలు, 20.50 కోట్ల రూపాయలకు అమ్ముడు పోయారు. టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాళ్లుగా నిలిచారు.

## రంజీ ట్రోఫీ టీమ్ కెప్టెన్‌గా రుతురాజ్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ-2024-25 సీజనుకు గాను మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) 28 సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జట్టుకు కెప్టెన్‌గా స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌ను నియమించింది. గత సీజన్‌లో మహారాష్ట్ర జట్టుకు సారథ్యం వహించిన కేదార్ జాదవ్ ఈ ఏడాది జూన్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్లకు గుడ్ బై చెప్పేశాడు. ఈ క్రమంలోనే మహారాష్ట్ర జట్టు కెప్టెన్‌గా రుతురాజ్ ఎంపికయ్యాడు. గత రంజీ సీజనులో మహారాష్ట్ర జట్టు దారుణ ప్రదర్శన కనపరచింది. దీంతో ఈ ఏడాది సీజనులో కొత్త కెప్టెన్, కోచ్‌తో మహారాష్ట్ర బరిలోకి దిగింది. మహారాష్ట్ర జట్టుకు హెడ్ కోచ్‌గా సులక్షణ కులకర్ణి వ్యవహరించనున్నాడు. గతంలో తమిళనాడు జట్టుకు సులక్షణ కోచ్‌గా పనిచేశాడు. ఇక రుతురాజ్ కెప్టెన్‌గా అనుభవం ఉంది. అతడు ఇప్పటిక మహారాష్ట్ర జట్టుకు పరిమితి ఓవర్ల క్రికెట్‌లో సారథ్యం వహిస్తున్నాడు. అదే విధంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూర్ కింగ్స్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా రుతురాజ్ ఉన్నాడు. అంతేకాకుండా అతడి సారథ్యంలోనే భారత్ జట్టు ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. రుతురాజ్ చివరగా భారత్ తరపున జింబాబ్వే సిరీస్‌లో ఆడాడు. ఈ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన కనపరచినప్పటికీ శ్రీలంక పర్యటనకు అతడికి భారత్ జట్టులో చోటు దక్క లేదు. అతడిని కాదని రియాన్ పరాగ్, శివమ్ దూబె వంటి వారికి చోటు ఇవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఐదు రోజుల వరుస నష్టాల అనంతరం దలాల్ స్ట్రీట్‌లో మళ్లీ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఐటి స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా కనిష్టాల వద్ద కొనుగోళ్ల వ్యూహం, ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి స్టాక్స్ రాణించాయి. ఈ క్రమంఓలనే సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6.92 లక్షల కోట్లు పెరిగి రూ.456.74 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 80,158.50 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల ఉత్సాహంతో ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.18 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 1,292.92 పాయింట్లు జంప్ చేసి 81,332 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 428.85 పాయింట్లు పెరిగి 24,834.85 పాయింట్ల వద్ద నిలిచింది.



డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.64గా ఉంది. నెస్లే ఇండియా మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.95 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2,372 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ రెండో త్రైమాసికంలో అంచనాలను మించి రాణించడం వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి కారణమైంది. సాధారణంగా ఐటి కంపెనీలకు మెజారిటీ ఆదాయం అమెరికా నుంచే వస్తుండడం ఇందుకు నేపథ్యం. కనిష్టాల వద్ద కొనుగోళ్లు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్ వంటి షేర్లు కలిపి సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పరుగులు తీయడానికి కారణమయింది.

## బోనస్ షేర్లను ప్రకటించిన రాధాకిషన్ దమానీ

**ముంబై, జులై 26:** రాధాకిషన్‌దమానీ ఇన్వెస్ట్ చేసిన విఎస్‌టి ఇండస్ట్రీస్ తన పెట్టుబడిదారులకు పెద్ద శుభవార్త వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీలో షేర్లు కలిగిఉన్న వ్యక్తులకు 10:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇవ్వడానికి ఆమోదించింది. కంపెనీ ప్రతి ఒక్క షేరుకు 10 బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. కంపెనీ తన ఇన్వెస్టర్లకు ఉచితంగా బోనస్ షేర్లను బహుమతిగా ఇవ్వడం ఇదే తొలిసారి. ఇందు కోసం రికార్డు తేదీని ఆగస్టు 30గా నిర్ణయించింది. ప్రముఖ ఇన్వెస్టర్ల రాధాకిషన్ దమానీ విఎస్‌టి ఇండస్ట్రీస్‌పై పెద్ద పందెం వేశారు. రాధాకిషన్ దమానీ ఇటీవలే విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో తన వాటాను తగ్గించుకున్న విషయం విదితమే. వాస్తవానికి కంపెనీ బోనస్ షేర్ల ప్రకటనకు ముందు దమానీ కంపెనీలో ఉన్న 2.26 శాతం వాటాను బ్లాక్ డీల్స్ ద్వారా విక్రయించింది. విఎస్‌ఇలో వాటాలను విక్రయించిన తర్వాత కూడా దమానీకి 35శాతంను కలిగిన అతిపెద్ద వాటాదారుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం దమానీ కంపెనీలో 5,35,185 షేర్లను కలిగి ఉన్నారు. దమానీ తనపెట్టుబడి సంస్థలైన బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్, డెరైవ్ ట్రేడింగ్ అండ్ రిసార్ట్స్, దమానీ ఎస్టేట్ అండ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో వాటాలను హోల్డ్ చేస్తున్నారు. వాస్తవానికి కంపెనీ బోనస్ షేర్లను ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లలో మంచి పెరుగుదల నమోదైంది. సిగరెట్, పొగాకు ఉత్పత్తుల పరిశ్రమకు అనుబంధంగా ఉన్న విఎస్‌టి ఇండస్ట్రీస్ షేర్లు శుక్రవారం ఏడు శాతానికి పైగా పెరిగి రూ.4,290కి చేరాయి. దీనికి తోడు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో పొగాకు ఉత్పత్తులపై పన్ను రేట్లను పెంచకపోవడంతో ఈ రంగంలోని కంపెనీల షేర్లు భారీగా లాభపడ్డ విషయం విదితమే.



## వచ్చే పదేళ్లలో ఈ ఉద్యోగాలుండవ్

### లింక్డ్ఇన్ సహ వ్యవస్థాపకుడి అంచనా

**న్యూఢిల్లీ, జులై 26:** వచ్చే పదేళ్లలో 9 టూ 5 ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రభావం ఉందని లింక్డ్ఇన్ సహ వ్యవస్థాపకులు రీడ్ హాఫ్‌మన్ అన్నారు. 2034 నాటికి ఏఐ మానవ జీవితాన్ని మరింత సులభతరం చేస్తుందని ఆయన తెలిపారు. ఆ క్రమంలో వర్క్‌ఫోర్స్ విధానంలో చాలా మార్పులు వస్తాయన్నారు. ఏఐ ఉపయోగంతో మానవులకు పని భారం తగ్గవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇలాంటి సమయంలో మరింత సృజనాత్మకతపై దృష్టి పెట్టాలన్నారు. వాటిలో ప్రధానంగా ఏఐ పద్ధతులు, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి అనేక అంశాలను నేర్చుకుని మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అలా చేయడం ద్వారా ఒకే సమయంలో అనేక చోట్ల పని చేసుకునే వెసులుబాటు వస్తుందన్నారు. ఇదే సమయంలో డేటా గోప్యత వంటి సమస్యలు కూడా ఆందోళన కలిగించే అవకాశం ఉందన్నారు.



## భారత్‌లో ఐప్యాడ్ తయారీ!

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్‌లో ఆపిల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్ తన కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం తమిళనాడు యూనిట్‌లో ఆపిల్ ఐఫోన్‌లను తయారుచేస్తున్న కంపెనీ త్వరలో ఐప్యాడ్‌లను కూడా అసెంబుల్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ మేరకు త్వరలో కంపెనీ నుంచి ప్రకటన విడుదల కావొచ్చని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు. ఆపిల్ భారత్‌లో మరిన్ని ఉత్పత్తులను తయారుచేసేందుకు ఆసక్తిగా ఉందని గతంలోనే ప్రకటించింది. ఇప్పటికే ముంబై, ఢిల్లీలో ప్రత్యేకంగా ఆపిల్ అవుట్‌లెట్లను ప్రారంభించింది. తమిళనాడులో ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లను తయారు చేస్తోంది. ఆ యూనిట్‌లోని పరికరాల్లో కొన్నింటిని అప్‌గ్రేడ్ చేసి ఐప్యాడ్‌లను తయారు చేయవచ్చని నిపుణులు సూచించినట్లు తెలిసింది. అందుకు సంస్థ కూడా ఆమోదం తెలిపిందని కొందరు అధికారులు చెప్పారు. త్వరలో దీనిపై కంపెనీ స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. ఆపిల్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పూర్తిగా చైనాపైనే ఆధారపడకుండా విభిన్న ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. అందులో భాగంగా ఐప్యాడ్ తయారీలో కొంత భాగాన్ని గత సంవత్సరంలో వియత్నాంకు మళ్లించారు. తమిళనాడులో కొత్త యూనిట్ కోసం భారత్‌కు చెందిన ఓ సంస్థ రూ.1,200 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఫాక్స్‌కాన్ ఫిబ్రవరిలో ప్రకటించింది. బడ్జెట్ 2024-25లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 20శాతం నుంచి 15శాతానికి తగ్గిస్తున్నట్లు చెప్పారు. దాంతో దేశీయ తయారీకి ప్రోత్సాహం లభించనుంది. ఆపిల్ సంస్థ ఫాక్స్‌కాన్ ద్వారా భారత్‌లో ఐప్యాడ్‌ల ఉత్పత్తి ప్రారంభిస్తే స్థానికంగా మరింత మంది ఉపాధి పొందుతారని నిపుణులు చెబుతున్నారు. దాంతోపాటు అంతర్జాతీయంగా భారత్‌లో తయారైన ఉత్పత్తులను ఎగుమతి చేసిసొమ్ము చేసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల వల్ల కూడా దేశీయ తయారీని పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెబుతున్నారు.




## ఎస్‌కెవిఎన్ లిమిటెడ్ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 26:** ఎనర్జీ రంగంలో పనిచేస్తున్న అనేక కంపెనీల షేర్లు ప్రస్తుతం స్వర్ణయుగాన్ని చూస్తున్నాయి. ఈ కంపెనీలకు బంగారు సమయం ఇంకా ముందుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కంపెనీలు భారీ ఆర్డర్లను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ఎనర్జీ కంపెనీ ఎస్‌జెవిఎన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం ఇంట్రాడేలో దాదాపు 14శాతం లాభపడ్డాయి. వాస్తవానికి ఈ భారీ పెరుగుదలకు కారణం కంపెనీ రూ.14వేల కోట్లు విలువైన కొత్త ఆర్డర్ పొందటమని తెలుస్తోంది. వాస్తవానికి ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీ ఈ మెగా ఆర్డర్ పొందింది. మిజోరం ప్రభుత్వం డార్జో లూయి పంప్డ్ స్టోరేజీని కంపెనీకి అప్పగించినట్లు స్టాక్ ఎక్ఛేంజీ ఫైలింగ్స్‌లో ఎస్‌జెవిఎన్ లిమిటెడ్ తెలిపింది. తువై నదిపై కంపెనీ 2400 ఎండబ్ల్యూ పనిని పొందింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం విలువ రూ.13,947.50 కోట్లుగా ఉంది. కంపెనీ ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని 72 నెలల్లో పూర్తి చేయాల్సి ఉందని తెలుస్తోంది. అలాగే ఐఆర్ఇడిఎతో కలిసి ఎస్‌జెవిఎన్ నేపాల్‌లో 900 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ పనిని పొందింది. 2024లో ఇప్పటివరకు కంపెనీ షేర్ల ధర 67శాతం పెరిగి ఇన్వెస్టర్లకు ఊహించని లాభాలను అందించింది. అలాగే గడచిన యేడాది కాలంలో కంపెనీ షేర్ల ధరలు 155శాతం పెరిగాయి. ప్రస్తుతం కంపెనీలో ప్రభుత్వానికి 55శాతంవాటాలను హోల్డ్ చేస్తుండగా, రిటైల్ ఇన్వెస్టర్లు 11.83శాతం వాటాలను హోల్డ్ చేస్తున్నారు. బిఎస్ఇలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట ధర రూ.170.45గా ఉంది. అయితే ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ రూ.60వేల కోట్లకుపైగా ఉంది.



## చైనాలో తగ్గిన ఐఫోన్ విక్రయాలు..

**బీజింగ్, జులై 26:** స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు చైనాలో క్రమంగా తగ్గుతున్నాయి. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) డేటా ప్రకానం, చైనీస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో తీవ్రమైన పోటీ కారణంగా నాలుగు సంవత్సరాలలో మొదటిసారిగా ఆపిల్ మొదటి ఐదు ర్యాంకుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది అక్కడి స్థానిక కంపెనీల నుంచి వస్తున్న పోటీ కారణంగా ఐఫోన్ విక్రయాలు గతంతో పోలిస్తే చాలా వరకు తగ్గాయి. జూన్ త్రైమాసికంలో మొత్తం చైనా స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు సంవత్సరానికి 8.9శాతం పెరిగి 71.6 మిలియన్ యూనిట్లకు చేరుకోగా, వీటిలో వివో, హువాయి, గ్జియామీ వంటి కంపెనీల వాటా ఎక్కువగా ఉంది. హువాయి, గ్జియామీ పుంజుకోవడంతో ఆపిల్‌కు తీవ్ర దెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ డేటా ప్రకారం, ఏప్రిల్, మేలో ఆపిల్ షిప్‌మెంట్‌లో 40శాతానికిపైగా పెరుగుదల ఉండగా, స్థానిక కంపెనీలకు ఆదరణ పెరగడంతో గతనెలలో ఐఫోన్ విక్రయాలు పడిపోయాయి. మార్కెట్ రీసెర్చ్ కంపెనీ కెనాలిస్ చైనా ఐఫోన్ షిప్‌మెంట్‌లలో 3.9శాతం తగ్గుదలని నివేదించింది. అలాగే కౌంటర్ పాయింట్ రీసెర్చ్ కూడా 5.7శాతం తగ్గుదలని పేర్కొంది. చైనా స్మార్ట్‌ఫోన్ అమ్మకాల్లో ప్రస్తుతం వివో కంపెనీ అగ్రస్థానంలో ఉంది. గత త్రైమాసికంలో ఐదవ స్థానం నుంచి ఇది గణనీయంగా పెరిగింది. మరోవైపు చైనాలో అమ్మకాలను పెంచుకోవడానికి ఆపిల్ తీవ్రంగా కృషి చేస్తుంది. ఇటీవల మార్చిలో కంపెనీ షాంఘైలో కొత్త స్టోర్‌ను ప్రారంభించింది. దీనికి సిఇఒ టిమ్‌కుక్ ప్రారంభించారు. అమెరికా వెలుపల ఆపిల్‌కు చైనా అతిపెద్ద మార్కెట్ కాగా ఇప్పుడు అక్కడ తక్కువ అమ్మకాలను నమోదు చేయడం విశేషం.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.